


www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

సోమవారం 11 నవంబర్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 225 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## రియాద్ మెట్రోను నడపబోతున్న హైదరాబాదీ

హైదరాబాద్: నవంబర్ 10: అక్షరంన్యూస్)

హైదరాబాద్ యువతి ఇందిర (33) త్వరలో రియాద్ మెట్రో రైలును నడపబోతున్నారు. ప్రపంచ స్థాయి సౌకర్యాలు గల ఈ ప్రాజెక్టు తుది దశలో ఉంది. ప్రస్తుతం ట్రయల్ రన్స్ జరుగుతున్నాయి. వచ్చే ఏడాది ప్రారంభంలో పూర్తి స్థాయిలో కార్యకలాపాలు మొదలవుతాయి. ఇందిర మాట్లాడుతూ, ప్రపంచ స్థాయి ప్రాజెక్టులో భాగస్వామినవడం తనకు గర్వకారణమన్నారు.

# ఉమ్మడి పాలమూరు జిల్లా అభివృద్ధికి కృషి

- ఉమ్మడి పాలమూరు జిల్లాలో పెండింగ్ ప్రాజెక్ట్‌లు పూర్తి చేస్తాం.
- ప్రతి గ్రామానికి, ప్రతి తండా కు బి.టి రోడ్లు వేసేందుకు నివేదికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి ఏ . రేవంత్ రెడ్డి ఆదేశాలు.
- కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలలో బాగంగా కురుమూర్తి స్వామిని దర్శించుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు దామోదర్ రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉమ్మడి జిల్లా కు చెందిన శాసన సభ్యులు



సంగారెడ్డి జిల్లా (అక్షరంన్యూస్)

వలసల జిల్లాగా పేరొందిన పాలమూరు జిల్లాలోని కురుమూర్తి స్వామి దేవాలయానికి చిన్న పిల్లలు, వృద్ధులూ, దివ్యాంగులు సైతం దైవ దర్శనం చేసుకునే విధంగా దేవాలయం వద్దకు 110 కోట్ల రూ ల వ్యయం తో దేవాలయం వద్దకు నేరుగా వెళ్లేలా 3.7 కిలోమీటర్ల ఘాట్ రోడ్డు నిర్మాణానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి శంఖుస్థాపన చేశారు.

ఆదివారం మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గంలోని కురుమూర్తి స్వామి దేవస్థానానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి,రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ , రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి, స్థానిక శాసన సభ్యులు జి. మధుసూదన్ రెడ్డి,మహబూబ్ నగర్ శాసన సభ్యులు యెన్నం శ్రీనివాస రెడ్డి,మక్తల్ శాసన సభ్యులు వాకిటి శ్రీహరి తో కలిసి స్వామి వారిని దర్శించుకొని ఆశీస్సులు తీసుకున్నారు.

ముఖ్యమంత్రికి దేవస్థానం అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికి వేద పండితులు,అర్చకులు ఆశీర్వచనం అంద చేశారు.తొలుత దేవాలయ గోపురం వద్ద శ్రీకురుమూర్తి స్వామి దేవస్థానానికి రోడ్డు మార్గం ఏర్పాటుకు 3.7 కి .మీలు ఘాట్ రోడ్డు , ఎలివెటెడ్ కారిడార్, దేవస్థాన ఇతర అభివృద్ధి పనులకు 110 కోట్లు నిధులతో మంజూరు చేసిన పనులకు శంకుస్థాపన చేశారు.

అనంతరం ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి మాట్లాడుతూ నిరుపేద ప్రజలు ఎవరైతే తిరుమల తిరుపతి వెళ్లి వేంకటేశ్వర స్వామిని దర్శించుకోలేరో ఎలాంటి వారు దేవరకద్ర నియోజకవర్గంలోని కురుమూర్తి స్వామి దేవస్థానానికి వెళ్లి వేంకటేశ్వర స్వామి దర్శనం చేసుకుంటారని అన్నారు. అలాంటి మహత్తర ప్రత్యేకత కలిగిన దేవాలయానికి సరైన రోడ్డు మార్గం లేకపోవడంతో పిల్లలు, వృద్ధులు, దివ్యా%శీ%న్గులు దర్శించుకోలేకపోతున్నారని స్థానిక శాసన సభ్యులు జి మధుసూదన్ రెడ్డి చెప్పడంతో వెంటనే 110 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు.

తొలి ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు మహబూబ్ నగర్ నుండి ప్రాతినిధ్యం వహించగా ఇన్ని సంవత్సరాల తర్వాత పాలమూరు బిడ్డ అయిన తనకు ముఖ్యమంత్రిగా పని చేసే అవకాశం వచ్చిందని అందువల్ల ఎవరు అడ్డుపడిన ఉమ్మడి పాలమూరు జిల్లాను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి తీరుతానని హామీ ఇచ్చారు.

2009 తెలంగాణ ఉద్యమ సమయంలో కే. చంద్ర శేఖర రావు పాలమూరు నుండి పార్లమెంటు స్థానానికి పోటీ చేయగా జిల్లా ప్రజలు ఆశీర్వదించి గెలిపించారని, ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాక 10 సంవత్సరాలు ముఖ్యమంత్రి గా ఉండి పాలమూరు అభివృద్ధికి ఏమి చేయలేకపోయారని గుర్తుచేశారు. అప్పుడు వారి సొంత జిల్లాను అభివృద్ధి చేసుకుంటే మేము ఎలాంటి అభ్యంతరం చెప్పలేదని, ఇప్పుడు నాకు ముఖ్యమంత్రిగా అవకాశం వచ్చి స్వంత జిల్లాను అభివృద్ధి చేసుకునే ప్రయత్నం చేస్తే లేనిపోని ఆరోపణలు చేసి అడ్డుపడుతున్నారని ప్రతిపక్ష పార్టీలపై మండిపడ్డారు. పాలమూరు జిల్లా అభివృద్ధికి అడ్డుపడితే ప్రజలే తగిన సమాధానం ఇస్తారని, తాను మాత్రం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి తీరుతానని చెప్పారు.

జిల్లాలో అన్ని పెండింగ్ ప్రాజెక్టులు శరవేగంగా పూర్తి చేస్తామని, త్వరలోనే మక్తల్, కొడంగల్, నారాయణ పేటకు కృష్ణా జలాలు

➢ మిగతా 2వ పేజిలో..



## మహా కుటుంబ పోరు!

### మహారాష్ట్ర ఎన్నికల్లో ఫ్యామిలీ ఫైట్.. పరస్పరం పోటీలో కుటుంబసభ్యులు

ముంబై, నవంబర్ 10: అక్షరంన్యూస్)

మహారాష్ట్ర ఎన్నికల్లో ఫ్యామిలీ పోరు కాకరేపుతున్నది. కుటుంబ సభ్యులు, సమీప బంధువులు ఒకరిపై ఒకరు పోటీపడుతున్నారు. పలుచోట్ల తండ్రీకూతురు, భార్యా-భర్త, బాబాయ్-అబ్బాయ్ పరస్పరం బరిలో నిలిచారు. మరికొన్ని చోట్ల వేర్వేరు పార్టీల నుంచి వేర్వేరు స్థానాల్లో పోటీచేస్తున్నారు. మొత్తంగా రాష్ట్రంలో ఫ్యామిలీ పవర్ పాలిటిక్స్ ఆసక్తి రేపుతున్నాయి.

**బారామతిలో పవార్ పాలిటిక్స్**

ఎన్సీపీ అధినేత, డిప్యూటీ చీఫ్ మినిస్టర్ అజిత్ పవార్ ఎన్సీపీ నుంచి బారామతిలో పోటీ చేస్తుండగా, ఆయనపై తన సోదరుడి కుమారుడు యుగేంద్ర పవార్ ఎన్సీపీ (శరద్ పవార్) తరఫున తొలిసారిగా బరిలో నిలిచారు. అజిత్‌పవార్ బారామతిలో ఏడుసార్లు ఎమ్మెల్యేగా, ఒక సారి ఎంపీగా విజయం సాధించారు. బారామతిలో ఒకే కుటుంబానికి చెందిన అభ్యర్థులు ఇలా ముఖాముఖీ తలపడటం ఇది రెండోసారి.

➢ మిగతా 2వ పేజిలో..

## వడ్ల బోనస్ ఎగ్గొట్టేందుకే లేట్.. మిత్తీతో సహా కేంద్రమే ఇస్తోంది

- సీఎం రేవంత్‌ను ప్రశ్నించిన కేంద్ర మంత్రి బండి సంజయ్
- ఏం సాధించారని ప్రజా విజయోత్సవాలు?
- ప్రజా వంచన ఉత్సవాలు చేసుకోండి
- శంకరపట్నంలో వడ్ల కొనుగోలు కేంద్రాల పరిశీలన





## ఫస్ట్ టైం 80 వేల డాలర్ల చేరువలో బిట్ కాయిన్..!

హైదరాబాద్, నవంబర్ 10 (అక్షరంన్యూస్)

క్రిప్టో కరెన్సీ మేజర్ బిట్ కాయిన్ తొలిసారి 80 వేల డాలర్లకు చేరువలోకి వచ్చి చేరింది. అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఎన్నికవ్వడంతో డిజిటల్ అసెట్స్‌కు మద్దతు లభిస్తుందని భావిస్తున్నారు. ఆదివారం ట్రేడింగ్‌లో బిట్ కాయిన్ అసాధారణ రీతిలో 4.3 శాతం పుంజుకుని 79,771 డాలర్లకు చేరుకున్నది. సింగపూర్ మార్కెట్లో ఆదివారం మధ్యాహ్నం 2.05 గంటల వరకూ 79 వేల డాలర్లకు సమీపాన నిలిచింది. కార్నాడో, మీమ్ క్రౌడ్ ఫేవరెట్ డోజ్ కాయిన్ కూడా పుంజుకున్నాయి. 2024లో బిట్ కాయిన్ విలువ సుమారు 90 శాతం పెరిగింది. యూఎస్ ఫెడ్ రిజర్వ్ కీలక వడ్డీరేట్లు తగ్గించడంతోపాటు డెడికేటెడ్ యూఎస్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్ డిమాండ్ పెరగడం బిట్ కాయిన్ విలువ వృద్ధి చెందడానికి కారణమైంది.


## భారత టాపర్డర్ ధమాల్

.. ఆదుకున్న హార్దిక్ పాండ్యా



సౌతాఫ్రికాతో జరుగుతున్న టీ20 సిరీస్‌లో ఇవ్వాళ (ఆదివారం) రాత్రి సెకండ్ మ్యాచ్? జరుగుతోంది. ఈ మ్యాచ్‌లో భారత్? తొలుత బ్యాటింగ్ చేసింది. కాగా, సౌతాఫ్రికా బౌలర్ల మెరుపు బంతులకు భారత టాపార్డర్ కుప్పకూలింది. ఇక.. మిడిలార్డర్‌లో వచ్చిన హార్దిక్ పాండ్యా 39 వ్యక్తిగత పరుగులతో స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. దీంతో 124 పరుగుల గౌరవప్రదమైన స్కోరు చేయగలిగింది. ఇక సౌతాఫ్రికా జట్టు టార్గెట్ 125 పరుగులుగా ఉంది..ఇక.. ఈ మ్యాచ్?లో సంజు శాంసన్ (0), అభిషేక్ శర్మ (4), సూర్యకుమార్ యాదవ్(4), తిలక్‌వర్మ (20), అక్షర్ పటేల్ (27), రింకూ సింగ్ (7) పరుగులకే అవుటవ్వగా.. అర్షదీప్ సింగ్ 7 తో కలిసి హార్దిక్ ఇన్నింగ్స్‌ని ముగించాడు. నిర్ణీత 20 ఓవర్లలో 124 పరుగుల మార్క్‌ని భారత్ చేరుకుంది.. కాగా, మార్కో జాన్‌సెన్, కోయిట్జీ, సిమిలేన్, మార్క్రమ్ పీటర్ తలా ఒక వికెట్ తీసుకున్నారు.

## హైదరాబాద్‌లో ప్రేమోన్మాది ఘాతుకం.. లవర్ తండ్రిపై కాల్పులు



హైదరాబాద్: నవంబర్ 10అక్షరంన్యూస్)

హైదరాబాద్‌లోని సరూర్‌నగర్‌లో దారుణం జరిగింది. తన ప్రేయసిని దూరం చేశారని కక్షతో యువతి తండ్రిపై కాల్పులు జరిపాడు. ఈ ఘటనలో యువతి తండ్రి కంటిలో నుంచి బుల్లెట్ దూసుకెళ్లింది. అంబర్‌పేటకు చెందిన బల్వీందర్ సింగ్ (25), సరూర్‌నగర్ పీఎస్ పరిధిలోని వెంకటేశ్వర కాలనీలోని మరో యువతి కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారు. కానీ, వాళ్ల ప్రేమ వ్యవహారం ఇష్టంలేని ఆమె తండ్రి రేవంత్ ఆనంద్(57) ఆమెను అమెరికా పంపించేవాడు. ఈ విషయం తెలిసి బల్వీందర్ సింగ్ తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు.

ప్రేయసిని తనకు దూరం చేశారని రేవంత్ ఆనంద్‌పై బల్వీందర్ సింగ్ కక్ష పెంచుకున్నాడు. కోపంతో రగిలిపోయిన బల్వీందర్ సింగ్.. ఆ యువతి ఇంటికి వెళ్లి తండ్రి రేవంత్ ఆనంద్‌తో వాగ్వాదానికి దిగాడు. ఈ గొడవ కాస్త ముదరడంతో తనతో తెచ్చుకున్న ఎయిర్‌గన్‌తో రేవంత్ ఆనంద్‌పై కాల్పులు జరిపాడు. దీంతో బుల్లెట్ రేవంత్ ఆనంద్ కంటి నుంచి దూసుకెళ్లింది. ఈ సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని బల్వీందర్ సింగ్‌ను అదుపులోకి తీసుకున్నారు. రేవంత్ ఆనంద్‌ను ఆస్పత్రికి తరలించారు.

# ఉమ్మడి పాలమూరు జిల్లా అభివృద్ధికి కృషి

➢ మొదటి పేజీ తరువాయి

పారుతాయని తెలియజేశారు. మహబూబ్ నగర్ జిల్లాలోని నిరుద్యోగులకు మాత్రమే అమర్ రాజా బ్యాటరీ సంస్థలో ఉద్యోగాలు, ఉపాధి కల్పించాలని సంస్థ తో మాట్లాడటం జరిగిందని, వేరు అందుకు ఒప్పుకున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో జిల్లాలో వచ్చే పరిశ్రమలు ఇక్కడి నిరుద్యోగులకు నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

జిల్లాలోని ప్రధాన దేవాలయాలు మన్యంకొండ, కురుమూర్తి దేవస్థానం అభివృద్ధికి అవసరమైన ప్రణాళికలు దేవాదాయ శాఖ వారితో చర్చించి నివేదికలు ఇవ్వాలని ఈ రెండు దేవాలయాలను అభివృద్ధి చేసే బాధ్యత తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లాలో ప్రతి తాండాకు బి.టి రోడ్డు వేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసి ఇవ్వాల్సిందిగా వేదిక నుండి కలెక్టర్లను ఆదేశించారు.

రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ...ఈరోజు తనకు కురుమూర్తి స్వామి దర్శన భాగ్యం కలగటం చాల సంతోషంగా ఉందని అన్నారు. ఈ దేవస్థానానికి చాలా ప్రత్యేకతలు ఉన్నాయని, పేదల తిరుపతిగా భావించే ఈ ప్రాంత భక్తులు, పక్కనే ఉన్న కర్నాటక రాష్ట్ర భక్తులు దర్శనం చేసుకొని స్వామి వారికి కుండలు, చాటలతో మొక్కులు తీర్చుకుంటారని తెలిపారు. పేద ప్రజల అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు.



రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ వెనుకబడిన పాలమూరు జిల్లాలోని కురుమూర్తి దేవస్థానానికి ఘాట్ రోడ్డు ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలని అక్టోబర్ 11న స్థానిక శాసన సభ్యులు కోరితే నవంబర్ 10 న రూ. 110 కోట్ల నిధులతో ఘాట్ రోడ్డు, ఎలివేటర్ కారిడార్, ఇతర పనులకు శంఖుస్థాపన చేసుకున్నట్లు తెలిపారు. వచ్చె బ్రహ్మోత్సవాల వరకు ఘాట్ రొడ్డును ప్రారంభోత్సవం చేసుకోవడం జరుగుతుందని తెలిపారు.

కార్యక్రమానికి అధ్యక్షత వహించిన స్థానిక శాసన సభ్యులు జి. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ అడిగిన వెంటనే దేవస్థానానికి నిధులు మంజూరు చేసి నేడు స్వయంగా శంఖుస్థాపన చేసేందుకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు.

రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లేల చిన్నా రెడ్డి, మహబూబ్ నగర్ శాసన సభ్యులు యెన్నం శ్రీనివాసరెడ్డి, దేవరకద్ర నియోజకవర్గ శాసన సభ్యులు జి. మధుసూదన్ రెడ్డి, శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి,

జిల్లా ఎస్పీ జానకి,అదనపు కలెక్టర్ లు శివేంద్ర ప్రతాప్,మోహన్ రావు,వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వడ్ల బోనస్ ఎగ్గొట్టేందుకే లేట్.. మిత్తీతో సహా కేంద్రమే ఇస్తోంది

కరీంనగర్ నవంబర్ 10: అక్షరంన్యూస్)

కాంగ్రెస్ ప్రభుత్వం బోనస్ ఎగ్గొట్టెందుకు వడ్ల కొనుగోళ్లు చేయకుండా జాప్యం చేస్తోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. బ్రోకర్ల నుండి కమీషన్లు దండుకునేందుకు రైతుల ప్రయోజనాలను బలి పెడుతున్నారని ఆయన ధ్వజమెత్తారు. శంకరపట్నం మండలం కొత్తగట్టు వద్ద బీజేపీ నాయకులతో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడ్ల పైసలన్నీ మిత్తీతోసహా కేంద్రమే చెల్లిస్తోందన్నారు. వడ్లు కొనడానికి నొప్పి ఏందని ప్రశ్నించారు. వడ్ల కొనుగోలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన యాక్షన్ ప్లాన్ కు, ఆచరణకు పొంతనే లేదన్నారు. కొనుగోలు కేంద్రాలు కూడా నేటికీ పూర్తిగా ప్రారంభించలేదని మండిపడ్డారు.

**ఏం సాధించారని ప్రజా విజయోత్సవాలు నిర్వహిస్తారు?**

ఏడాది పాలనపై కాంగ్రెస్ పార్టీ ప్రజా విజయోత్సవాలు నిర్వహించాలని నిర్ణయించడంపై కేంద్ర మంత్రి మండిపడ్డారు. ఏం సాధించారని ప్రజా విజయోత్సవాలు చేసుకుంటున్నారు? అంటూ నిలదీశారు. నమ్మించి ఓట్లేయించుకుని మోసం చేసినందుకు ప్రజా వంచన ఉత్సవాలు చేసుకోండి అంటూ తన దైనశైలిలో అన్నారు.

రైతులను అరిగోసపెట్టి దోచుకోవడమేనా కాంగ్రెస్ పాలనంటే? ఇదేనారైతు ప్రభుత్వమని బండి ప్రశ్నించారు. ఈ ఖరీఫ్ సీజన్ లో 95 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు పండిస్తే% బహిరంగ మార్కెట్ అవసరాలకు 40 లక్షల వడ్లు పోతే, మిగిలిన 55 లక్షల మెట్రిక్ టన్నుల వడ్ల కొనుగోలుకు సంబంధించి పైసలన్నీ చెల్లించేందుకు కూడా కేంద్రం సిద్ధంగా ఉందన్నారు. చివరకు వడ్ల కొనుగోలు కోసం రాష్ట్ర ప్రభుత్వం బయట నుండి అప్పు తీసుకుంటే% ఆ డబ్బులకు మిత్తీ కూడా కేంద్రమే వడ్డీ చెల్లిస్తోందని చెప్పారు.

**ఆలయాల ధ్వంసంపై..**

రాష్ట్రంలోని ఆలయాలపై వరుస దాడులు జరుగుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని బండి అన్నారు. మొన్ననే శంషాబాద్ హనుమాన్ ఆలయంలో నవగ్రహాలను ధ్వంసం చేశారన్నారు . ఆ ఘటన మరవక ముందే శంషాబాద్ లోనే మళ్లీ గుడిని సల్మాన్ అనేటోడు దాడి చేశారన్నారు. వరుస ఘటనలను చూస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఆలయాలను ధ్వంసం చేసేందుకు ప్రత్యేక దళాలు ఏమైనా వచ్చాయా? అనే అనుమానం కలుగుతోందన్నారు..

# పత్తి కొనుగోళ్లు బంద్

**పత్తి రైతులపై పిడుగు పడింది. సోమవారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా పత్తి కొనుగోళ్లు బంద్ చేస్తున్నట్లు జిన్నింగ్ మిల్లులు ప్రకటించాయి. సీసీఐ, రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఇకపై పత్తి కొనుగోలు చేయబోమని రాష్ట్ర జిన్నింగ్, స్పిన్నింగ్ మిల్లుల యాజమాన్యాల సంఘం ప్రకటించింది.**

**నేటి నుంచి రాష్ట్రమంతా నిలిపివేత.. సీసీఐ, ప్రభుత్వ తీరుతో జిన్నింగ్ మిల్లుల నిర్ణయం**

**తక్కువ పత్తి కొనుగోలు చేసేలా సీసీఐ కొర్రీలు**

**క్లస్టర్ల వారీగా ఒక మిల్లులో పూర్తయిన తర్వాతే మరో మిల్లు పత్తికి కాంటాలు**

**సీసీఐ నిర్ణయంతో రైతుకు రవాణా భారం**

**చేతులెత్తేసిన రాష్ట్ర మార్కెటింగ్ శాఖ**



హైదరాబాద్, నవంబర్ 10అక్షరంన్యూస్)

పత్తి రైతులపై పిడుగు పడింది. సోమవారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా పత్తి కొనుగోళ్లు బంద్ చేస్తున్నట్లు జిన్నింగ్ మిల్లులు ప్రకటించాయి. సీసీఐ, రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఇకపై పత్తి కొనుగోలు చేయబోమని రాష్ట్ర జిన్నింగ్, స్పిన్నింగ్ మిల్లుల యాజమాన్యాల సంఘం ప్రకటించింది. ఆదివారం సమావేశమైన సంఘం నేతలు పత్తి కొనుగోళ్ల నిలిపివేతకు సంబంధించి కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్, సీసీఐ సీఎండీకి లేఖ రాశాయి. పత్తి కొనుగోలులో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సీసీఐ) అమలు చేస్తున్న అడ్డదిడ్డ నిర్ణయాలకు వ్యతిరేకంగా ఈ నిర్ణయం తీసుకున్నట్టు లేఖలో పేర్కొన్నాయి. ఈ సీజన్‌లో తెలంగాణలో రైతుల నుంచి పత్తి కొనుగోలుపై సీసీఐ ఎన్నడూ లేని విధంగా కొర్రీలు పెడుతున్నది.

రెండు రోజుల క్రితం సీసీఐ తీసుకున్న నిర్ణయం ఇటు మిల్లులకు, అటు రైతులకు శరాఘాతంగా మారింది. మొన్నటి వరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 318 జిన్నింగ్ మిల్లుల్లో పత్తి కొనుగోలు చేసేది. కానీ శనివారం నుంచి సీసీఐ ఈ విధానాన్ని ఎత్తేసి కొత్త విధానాన్ని అమల్లోకి తీసుకొచ్చింది. దీని ప్రకారం ఒక జిల్లాలోని మిల్లులకు ఎల్1, ఎల్2, ఎల్3.. ఇలా క్రమసంఖ్యను కేటాయిస్తుంది. క్లస్టర్ల వారీగా విభజించి మొదటి మిల్లులో సామర్థ్యం మేరకు కొనుగోళ్లు పూర్తయిన తర్వాతే మరో మిల్లులో కొనుగోళ్లు ప్రారంభిస్తుంది. అప్పటి వరకు మిగిలిన మి ల్లుల్లో ఎలాంటి కొనుగోళ్లు ఉండవు.

ఈ విధం గా నల్గొండ జిల్లాలో మొత్తం 23 జిన్నింగ్ మిల్లులు ఉండగా కేవలం 7 మిల్లుల్లోనే కొనుగోళ్లు జరుగుతున్నాయి. దీంతో మిగిలిన మిల్లు ల పరిధిలోని రైతులు ఈ ఏడు మిల్లులకు రావాల్సిన పరిస్థితి ఏర్పడింది. తద్వారా రైతులపై రవాణా భారం పడుతున్నది. ఈ కొత్త విధానాన్ని ఎత్తేయాలని జిన్నింగ్ మిల్లులు, రైతులు డిమాండ్ చేస్తున్నారు. అయితే పత్తి కొనుగోలు భారం నుంచి తప్పించుకొనేందుకే సీసీఐ ఉన్నతాధికారులు ఇలాంటి కుట్రలు చేస్తున్నట్టుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. రైతులు నష్టపోయినా పర్వాలేదు.. ప్రభుత్వానికి నష్టం రావొద్దనే విధంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**చేతులెత్తేసిన మార్కెటింగ్ శాఖ**

సీసీఐ పత్తి కొనుగోలులో ఇష్టారీతిగా కొర్రీలు పెడుతూ తెలంగాణ రైతులను ఇబ్బంది పెడుతుంటే బాధ్యతగా వ్యవహరించాల్సిన మార్కెటింగ్ శాఖ చేష్టలుడిగి చూస్తుందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ సచివాలయానికి, మార్కెటింగ్ శాఖకు తిరగడానికే సరిపోతున్నారని, క్షేత్రస్థాయిలో పరిస్థితిని చక్కదిద్దడంలో పూర్తిగా విఫలమయ్యారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇక వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పత్తి కొనుగోలులో రైతుల ఇబ్బందులు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యారనే ఆరోపణలు ఉన్నాయి. సచివాలయంలో కూర్చొని సమీక్షలు చేసినంత మాత్రాన సమస్యలు పరిష్కారమవుతాయా అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ఢిల్లీ వెళ్లి సీసీఐ అధికారులను కలిసి తేమ శాతం సడలింపుపై, కొత్తగా అమలు చేస్తున్న నిబంధనల తొలగింపుపై ఎందుకు విజ్ఞప్తి చేయడం లేదని ప్రశ్నిస్తున్నారు.

**నిబంధనలు సడలించాలి**

సోమవారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా జిన్నింగ్ మిల్లుల్లో పత్తి కొనుగోళ్లు బంద్ చేయాలని నిర్ణయించాం. కొన్ని మిల్లుల్లోనే కొనుగోలు చేయాలనే సీసీఐ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నాం. తద్వారా మిగిలిన మిల్లులు మూతపడే ప్రమాదం ఏర్పడింది. అదే విధంగా రైతులు రవాణా ఖర్చులు భరించి ఇతర ప్రాంతాల మిల్లులకు పత్తిని తీసుకురావాల్సిన పరిస్థితి ఏర్పడింది. వెంటనే ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి. అదే విధంగా తేమ శాతాన్ని సైతం సడలించాలి.... రవీందర్‌రెడ్డి, రాష్ట్ర జిన్నింగ్ మిల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు

# మహా కుటుంబ పోరు!

2024 పార్లమెంట్ ఎన్నికల్లో సైతం శరద్ పవార్ కుమార్తె సుప్రియా సూలేపై అజిత్‌పవార్ భార్య సునేత్రా పవార్ పోటీ చేసి ఓటమి చెందారు. ఇక పొరుగునే ఉన్న కర్జత్-జంఖేడ్‌లో అజిత్ పవార్ మరో మేనల్లుడు రోహిత్ పవార్ ఎన్సీపీ (ఎస్పీ) నుంచి బీజేపీకి చెందిన రామ్ షిండేను ఢీకొంటున్నారు.

**తండ్రిపై కుమార్తె పోటీ**

గడ్చిరోలి జిల్లాలో అహేరి నియోజకవర్గంలో తండ్రి, కుమార్తె పోటీ హాట్ టాపిక్‌గా మారింది. నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ(అజిత్ పవార్) తరఫున తండ్రి బాబా ఆత్రమ్, నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ(శరద్ పవార్) తరఫున కుమార్తె భాగ్యశ్రీ ఎన్నికల బరిలో నిలబడ్డారు. మరోవైపు ఛత్రపతి శంభాజీనగర్‌లోని కన్నడ్ నియోజకవర్గంలో హర్షవర్ధన్ జాదవ్ తన మాజీ భార్య, మాజీ కేంద్ర మంత్రి రావ్ సాహెబ్ దాన్వే కుమార్తె, శివసేన అభ్యర్థిని సంజనా జాదవ్‌తో పోటీలో ఉన్నారు.

అలాగే సంజనా జాదవ్ సోదరుడు సంతోష్ దాన్వే జాల్నాలోని భూకర్దన్ నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. మాజీ ముఖ్యమంత్రి ధీరజ్ దేశ్‌ముఖ్ కుమారులు అమిత్ దేశ్‌ముఖ్, ధీరజ్ దేశ్‌ముఖ్‌లు కాంగ్రెస్ అభ్యర్థులుగా లాతూర్, లాతూర్ రూరల్‌లో ఉన్నారు. అలాగే మరో మాజీ సీఎం, బీజేపీ ఎంపీ నారాయణ రాణే కుమారులు నితీశ్ రాణే, నీలేశ్ రాణేలు కుడల్, కన్కవలీల నుంచి శివసేన, బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థులుగా రంగంలో నిలిచారు.

**ఠాక్రేల పోరు**

ముంబైలో ఠాక్రే కజిన్‌లు వేర్వేరు సీట్లలో పోటీ చేస్తున్నారు. శివసేన (యూబీటీ) సిట్టింగ్ ఎమ్మెల్యే ఆదిత్య ఠాక్రే వర్లీ నుంచి తిరిగి పోటీ చేస్తున్నారు. ఆయన తల్లి తరపు బంధువు వరుణ్ సర్దేశాయి బాంద్రాలో రంగంలో ఉన్నారు. అలాగే ఆదిత్య కజిన్ అమిత్ ఠాక్రే, మహారాష్ట్ర నవ నిర్మాణ్ సేన అధ్యక్షుడు రాజ్ ఠాక్రే కుమారుడు అమిత్ ఠాక్రే ముంబైలోని మహిమ్ నుంచి పోటీ చేస్తున్నారు.

**బీజేపీ తక్కువేం కాదు..**

మాజీ మంత్రి గణేశ్ నాయక్ అయిరోలిలో బీజేపీ నుంచి, ఆయన కుమారుడు సందీప్ సింగ్ బేలాపూర్‌లో ఎన్సీపీ (ఎస్పీ) నుంచి పోటీచేస్తున్నారు. మాజీ మంత్రి విజయ్ కుమార్ గేవిట్ నందూర్‌బర్‌లో బీజేపీ తరపున, ఆయన కుమార్తె, మాజీ ఎంపీ హీనా గేవిట్ స్వతంత్ర అభ్యర్థిగా అక్కల్కువలో బరిలో నిలిచారు. ఎన్సీపీ మంత్రి చగ్గన్ భుజ్‌బల్ యెవలాలో పార్టీ తరపున, అతని మేనల్లుడు, మీజీ ఎంపీ సమీర్ భుజ్‌బల్ నందగావ్‌లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేస్తున్నారు. ఎన్సీపీ స్టేట్ చీఫ్ జయంత్ పాటిల్ ఇస్లాంపూర్‌లో, ఆయన మేనల్లుడు ప్రజాక్త్ తాన్‌పురే రాహూరి నుంచి పార్టీ టికెట్లతో పోటీ పడుతున్నారు.

బీజేపీ ముంబై అధ్యక్షుడు ఆశిష్ షెలార్ బాంద్రా నుంచి , అతని సోదరుడు వినోద్ షెలార్ మలాడ్ వెస్ట్ నుంచి, నాందేడ్ లోక్‌సభ ఉప ఎన్నికలో బీజేపీ నుంచి సంతుక్‌రావు హంబార్డే పోటీలో ఉండగా, ఆయన సోదరుడు, సిట్టింగ్ ఎమ్మెల్యే మోహన్‌రావు హంబార్డే కాంగ్రెస్ నుంచి నాందేడ్ సౌత్ అసెంబ్లీ స్థానంలో రంగంలో ఉన్నారు. కాంగ్రెస్ ఎంపీ వసంత్‌రావు చవాన్ మరణంతో నాందేడ్ లోక్‌సభ ఉప ఎన్నిక ఈ నెల 20న జరుగుతుంది.

## రియాద్ మెట్రోను నడపబోతున్న హైదరాబాదీ



➢ మొదటి పేజీ తరువాయి

తాను ఆంధ్ర ప్రదేశ్‌లోని గుంటూరు జిల్లా, ధూళిపాళ గ్రామంలో జన్మించానని, 2006లో హైదరాబాద్‌లో స్థిరపడ్డానని చెప్పారు. తాను హైదరాబాద్ మెట్రోలో పని చేసేటపుడు రియాద్ మెట్రోకు దరఖాస్తు చేశానని తెలిపారు. రియాద్ మెట్రోలో ట్రైన్ పైలట్, స్టేషన్ ఆపరేషన్స్ మాస్టర్‌గా ఎంపికయ్యానని చెప్పారు.

బీసీల గొంతుకోసిన కాంగ్రెస్ కాంగ్రెస్ ప్రభుత్వం బలహీనవర్గాలకు బలమైన వెన్నుపోటు పొడిచిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు విమర్శించారు. చేతి గుర్తు పార్టీకి ఓటు వేసిన పాపానికి కాంగ్రెస్ పార్టీ చేతి వృత్తిదారుల గొంతు కోసిందని మండిపడ్డారు.

# బీసీల గొంతుకోసిన కాంగ్రెస్

- **42% కోటా ఇచ్చాకే స్థానిక ఎన్నికలు పెట్టాలి**
- **బీసీలను మభ్యపెట్టేందుకే కులగణన: కేటీఆర్**
- **పొంగులేటికి బాంబుల శాఖ ఇస్తే మంచిది**
- **ప్రభుత్వ వైఫల్యాలపై 29 నుంచి వారోత్సవాలు**
- **బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజం**

వరంగల్, నవంబర్ 10అక్షరంన్యూస్)

కాంగ్రెస్ ప్రభుత్వం బలహీనవర్గాలకు బలమైన వెన్నుపోటు పొడిచిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు విమర్శించారు. చేతి గుర్తు పార్టీకి ఓటు వేసిన పాపానికి కాంగ్రెస్ పార్టీ చేతి వృత్తిదారుల గొంతు కోసిందని మండిపడ్డారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలను మోసం చేసేందుకు సరిగ్గా ఏడాది క్రితం కామారెడ్డి వేదికగా బీసీ డిక్లరేషన్ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పటి వరకు దానిలో ఒక్క హామీని కూడా అమలు చేయలేదని పేర్కొన్నారు. బీసీ వర్గాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా ఒక్క కొత్త పథకాన్ని మొదలుపెట్టకపోగా కేసీఆర్ పెట్టిన వాటినీ తొలగించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయభాస్కర్ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా కార్యాలయంలో ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. బీసీల సంక్షేమంపై కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి లేదని, అందుకే ఆ పార్టీ ప్రభుత్వం చేస్తున్న కులగణనపైనా ప్రజలకు అనుమానాలు ఉన్నాయని తెలిపారు. కులగణన చేస్తున్న వారిని ప్రజలు నిలదీయడానికి కారణం ఇదేనని చెప్పారు.'కేసీఆర్ పాలనలో 2014 నుంచి 2023 బీసీల కోసం ఎన్నో పథకాలను అమలు చేశాం. అవి బలహీన వర్గాల పిల్లలకు ఫలాలను అందించాయి. ముదిరాజులు, గొల్లకురుమలు.. ఇలా అన్ని వర్గాల బీసీల కోసం కేసీఆర్ ప్రభుత్వం సంక్షేమ హారాన్ని అమలు చేసింది. దళితబంధు తర్వాత బీసీల కోసం బీసీబంధు ప్రవేశపెట్టింది. రేవంత్‌రెడ్డి రాగానే ఈ పథకానికి పాతరేశారు. బీసీ కుటుంబాలకు వ్యాపారం కోసం వడ్డీలేని రుణమిస్తామని, ఏడాదికి రూ.20 వేల కోట్ల చొప్పున ఐదేండ్లలో రూ.లక్ష కోట్లు ఖర్చుపెడతామని కాంగ్రెస్ పార్టీ బీసీ డిక్లరేషన్‌లో చెప్పింది.

# సదర్ సమ్మేళనంలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు



సంగారెడ్డి / జహీరాబాద్ / నవంబర్ 10 /అక్షరం న్యూస్

గొల్ల కురుమ యాదవ సంఘం సోదరులు ప్రతి ఏటా ఘనంగా జరిపే సదర్ సమ్మేళనంలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు.శనివారము స్థానిక పట్టణములోతాలూకా గొల్ల కురుమ యాదవ సంఘం వారి ఆహ్వానం మేరకు సదర్ సమ్మేళనానికి డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ ,మాజి మార్కెట్ చైర్మన్ గుండప్ప ,మాజి ఆత్మ చైర్మన్ విజయ్ కుమార్ ,జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ ,ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం పిఏసిఎస్ చైర్మన్ మచ్చేందర్ ,సీనియర్ నాయకులు నామ రవికిరణ్ ,మాజి కేతకీ సంగమేశ్వర స్వామి ఆలయ చైర్మన్ నర్సింహ గౌడ్ , రాజ రమేష్ యాదవ్ ,బిఆర్ఎస్ నాయకులు పాల్గోన్నారు. సంఘం సభ్యులు వారికి ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు,. దున్నపోతుల విన్యాసాలను విక్షించిన అనంతరం వారు మాట్లాడుతూ పశుసంపాదతో పాటు వాటి సంరక్షణకై గొల్ల కురుమ యాదవ సోదరులు ఎంతో కష్టపడుతారని, ఈ సదర్ సంబరాలతో ప్రపంచవ్యాప్తంగా మన తెలంగాణ పాడిపశువులకు మంచి గుర్తింపు లభిస్తుందని తెలియజేస్తూ సదర్ నిర్వాహకులు పాండు ,మల్లు ,పవన్,తదితరులను అభినందించారు.

# పత్తి రైతులకు మద్దతు ధర ఇవ్వాలి

**జిల్లా కార్యదర్శివర్గసభ్యులు ఆర్ శ్రీనివాస్.**




నాగర్ కర్నూల్ /తెలకపల్లి నవంబర్ 10(అక్షరం న్యూస్ )

పత్తి రైతులకు సీసీఐ ప్రకటించిన కనీస మద్దతు ధర ఇవ్వాలని నాగర్ కర్నూల్ జిల్లా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో సిపిఎం మండల మహాసభ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ జిల్లాలో రైతులు పెద్ద ఎత్తున పత్తి పంట సాగు సాగు చేశారని అకాలవర్షాలకు పంటలు దెబ్బతిన్నాయని దాన్ని సాకుగా చూపుతూ సి సి ఐ అధికారులు తేమ పేరుతో మద్దతు ధర ఇవ్వకుండా రైతులను మోసం చేస్తున్నారని అన్నారు.దీని ఫలితంగాపత్తి రైతులు మధ్య దళారీలను ఆశ్రయిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా సీసీఐ అధికారులుఎలాంటి షరతులు లేకుండా పత్తిని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పత్తి రైతులను కూడగట్టి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గోపాస్ లక్ష్మణ్, మండల కమిటీ సభ్యులునందిపేట భాస్కర్ ,జగదీష్, విజయ గౌడ్ ,మల్లయ్య, గోరేటి కాశన్న,మైసమ్మ, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్1 సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాస్

# బీజేఎంసీలో సమగ్ర ఇంటింటి సర్వేకు ప్రజలు సహకరించాలి

**- కార్పోరేషన్ కమిషనర్ శరత్ చంద్ర**



రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ నవంబర్ 10/ అక్షరం న్యూస్ : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న సమగ్ర ఇంటింటి సర్వేను విజయవంతం చేసేందుకు అధికారులతో సమన్వయం చేసుకొని పని చేస్తామని కార్పోరేషన్ కమిషనర్ శరత్ చంద్ర అన్నారు. సమగ్ర ఇంటింటి సర్వేలో భాగంగా ఆదివారం కార్పోరేషన్ పరిధిలోని 14 వ డివిజన్ గిరిధారి పార్కులో ఎన్యుమరేషన్ ప్రక్రియలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిబ్బంది చేపడుతున్న పనులను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎన్యూమరేటర్లు సామాజిక ఆర్థిక సర్వే ఫారమ్‌లతో ప్రతి ఇంటిని సందర్శించడం జరుగుతుందన్నారు. ఎన్యుమరేటర్ కుటుంబ పెద్దతో మాట్లాడి వివరాలను సేకరించడం జరుగుతుందన్నారు. రెండు భాగాలుగా ఉండే ఫారమ్‌లలో సమాచారాన్ని నమోదు చేస్తారని తెలిపారు. మొదటి భాగంలో ఇంటి వ్యక్తిగత వివరాలను తీసుకుంటారని, రెండవ భాగంలో కుటుంబం యొక్క సాధారణ వివరాలను తెలుసుకోవడం జరుగుతుందని వివరించారు. ఈ మేరకు ప్రజలు సహకరించాలని కోరారు.

## ఘనంగా నామ సాయిరాం జన్మదిన వేడుకలు...



ఖమ్మం/ తల్లాడ నవంబర్ 10 (అక్షరంన్యూస్)

బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వర రావు సోదరుడు నామ రామారావు కుమారుడు నామ సాయిరాం పుట్టినరోజు సందర్భంగా ఖమ్మం లోని నామ స్వగృహం వరలక్ష్మి నిలయం లో నామ సేవా సమితి సభ్యులు సాయిరాం జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ నామ సమక్షంలో సాయిరాం కేక్ కట్ చేసి, నామ ఆశీర్వాదం తీసుకున్నాడు. నామ నాగేశ్వరరావు సాయిరాం కు కేక్ తినిపించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ వైరా మండల పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ నాయకులు మోరంపూడి ప్రసాద్, కోటేశ్వరరావు, నామ యూత్ సభ్యులు పాల్వంచ రాజేష్, రేగళ్ల కృష్ణ ప్రసాద్, హరీష్, రమణ, నరేష్, భారత్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 12, 13 తేదీలలో గాయత్రి దేవీ మండల పూజ



రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ నవంబర్ 10/ అక్షరం న్యూస్ : గాయత్రీ దేవి ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని శ్రీ వెంకటేశ్వర కాలనీ ఆలయ కమిటీ చైర్మన్ ఉపేంద్ర నాథ్ రెడ్డి ఆకాంక్షించారు. అమ్మవారిని ప్రతిష్టించిన 41 రోజులకు మండలం పూజ నిర్వహించడం జరుగనుందని తెలిపారు. ఈ నెల 12, 13 తేదీలలో అమ్మవారి మండల పూజ చేయడానికి నిర్ణయించడం జరిగిందన్నారు. 12 వ తేదీన గాయత్రీ అమ్మవారి అభిషేక కార్యక్రమంలో అందరూ గర్భగుడిలోకి ప్రవేశించి అభిషేకం చేయడం జరుగుతుందని, 13 వ తేదీన పూర్తిగా హెూమాలు జరుగుతాయన్నారు. కావున భక్తులు అధిక సంక్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.

# సర్వేకు ప్రజలు సహకరించాలి : మైలారం నాగపూర్ణ శ్రీనివాస్

సర్వే పట్ల ప్రజలు ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దు

– ఎన్యుమరేటర్లకు ప్రజలు సహకరించాలి



రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ నవంబర్ 10/ అక్షరం న్యూస్ : నార్సింగి మున్సిపాలిటీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనున్న సర్వేకు ప్రజలు సహకరించాలని మున్సిపల్ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ కోరారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలో సర్వేకు సంబంధించిన అంశాలను అధికారులకు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ మాట్లాడుతూ.. మున్సిపాలిటీ పరిధిలో ఎన్యుమరేటర్లు ఇంటి తలుపులపై స్టిక్కర్‌ను అతికించడం జరుగుతుందన్నారు. స్టిక్కర్‌ను అతికించడం ద్వారా ఎన్యుమరేటర్ ఇంటికి వెళ్లినట్లు గుర్తిస్తారన్నారు. అంతేకాకుండా ఆయా కుటుంబాలకు సమాచారం అందించడం జరుగుతుందన్నారు. ప్రతి 150 ఇళ్లకు ఒక ఎన్యుమరేటర్‌ను కేటాయించడం జరిగిందని తెలిపారు. సర్వే విషయంలో ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికావద్దన్నారు. వివరాలను గోప్యంగా ఉంచే సమాచారాన్ని పంచుకోవాలని మున్సిపల్ చైర్మెన్ తెలిపారు. ఏవైనా సమస్యలుంటే సత్వరమే ఉన్నతాధికారులకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ గోపాల విజయ్, కమిషనర్ టి. కృష్ణమోహన్ రెడ్డి, కౌన్సిలర్ లక్ష్మి ప్రవలిక, మేనేజర్ యోగేష్, మల్లారెడ్డి, టీపీఎస్ మణిహారిక, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మణికొండ మున్సిపల్ కౌన్సిలర్లతో కలిసి తిరుమల వెంకటేశుడిని దర్శించుకున్న ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్



రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ నవంబర్ 10/ అక్షరం న్యూస్ : మణికొండ మున్సిపాలిటీ అభివృద్ధికి తన వంతుగా కృషి చేశానని రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు ప్రకాష్‌గౌడ్ వెల్లడించారు. మణికొండ మున్సిపాలిటీ కౌన్సిలర్లుగా బాధ్యతలు చేపట్టి దిగ్విజయంగా 5 సంవత్సరాలు పూర్తి కావస్తున్న సందర్భంగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో కలిసి తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. అందులో భాగంగా ఆదివారం ఉదయం స్వామిని ప్రత్యేకంగా దర్శించుకున్నారు. అనంతరం కౌన్సిలర్లు ఎమ్మెల్యేకు ప్రత్యేక బహుమతిని కానుకగా అందజేసి అభినందనలు తెలియజేశారు. వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న వారిలో కౌన్సిలర్లు రామకృష్ణారెడ్డి , శైలజ, కావ్య, శ్వేత, వందన, హైమాంజలి, లావణ్య, తదితరులు ఉన్నారు.

# కులగణనకు బిజెపి వ్యతిరేకం కాదు



రాష్ట్ర ప్రభుత్వ చిత్తశుద్ధి పై ప్రజలకు నమ్మకం లేదు

బోనస్ తప్పించుకునేందుకే పంట కొనుగోలు కేంద్రాల ఆలస్యం

కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్

హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 10(అక్షరం న్యూస్):

కులగణనకు భారతీయ జనతా పార్టీ వ్యతిరేకం కాదని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. ఆదివారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం రంగయ్యపల్లి గ్రామంలో ఇటీవల పిడుగుపడి ఇల్లు దగ్ధమైన బాధితులను పరామర్శించారు. అనంతరం మీడియాతో కేంద్ర మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ చిత్తశుద్ధిపై ప్రజలకు నమ్మకం లేకుండాపోయిందన్నారు. కులగణనకు సర్వేలో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలను ప్రజలు ప్రశ్నిస్తున్నారన్నారు. వృద్ధులు పెన్షన్ 4 వేలు, మహిళలకు 2 వేల 5 వందలు, బంగారం పసుపు కుంకుమ, నిరుద్యోగులకు ఉద్యోగాలు, రైతులు రెండు లక్షల రుణమాఫీ, రైతుభరోసా వంటి హామీలపై నిలదీస్తున్నారని అన్నారు. గతంలో కెసిఆర్ సమగ్ర కుటుంబ సర్వే చేపట్టారని ఆ సర్వే ఎటుపోయిందని ప్రశ్నించారు. ఒకవేళ సర్వే రిపోర్టు ప్రభుత్వానికి అందించకపోతే సర్వే ఖర్చు అప్పటి సిఎం కెసిఆర్ ముక్కు పిండి వసూలు చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో కులగణన చేస్తే అందరు సహకరిస్తారని, రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసం లేదన్నారు. పంట కొనుగోలు 190 లక్షల మెట్రిక్ టన్నుల లక్ష్యంగా పెట్టుకుంటే, నవంబర్ 10 వరకు 20 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు జరగాలన్నారు. ఇప్పటివరకు 95వేల మెట్రిక్ టన్నులు మాత్రమే కొనుగోలు జరిగిందని ప్రభుత్వ లెక్కలు ఉన్నాయన్నారు. కొనుగోలు చేసిన పంటకు రూ.6కోట్లు మాత్రమే రైతుల ఖాతాల్లో జమ చేసారన్నారు. ఈ ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ప్రారంభానికి ముందే కొనుగోలు చేస్తారో లేదోననే భయంతో చాలా మంది రైతులు బయట దళారులకు విక్రయాలు చేసి నష్టపోయారన్నారు. కొనుగోలు కేంద్రాల ప్రారంభం అలస్యం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందన్నారు. రైతులు ఎదురుచూసి బయట వ్యాపారులకు తక్కువ ధరలకు 30 లక్షల మెట్రిక్ టన్నులు అమ్ముకున్నారని అన్నారు. తద్వారా బోనస్ పేరుతో ప్రభుత్వానికి వెయ్యి కోట్లు మిగిలాయన్నారు. బోనస్ తప్పించుకునేందుకే కోనుగోలు కేంద్రాలను ఆలస్యం చేస్తుందని విమర్శించారు. ఎక్కడ విక్రయించిన రైతులు వరికీ బోనస్ అందించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు రావు పద్మ,సిద్ధిపేట జిల్లా అధ్యక్షులు గంగారెడ్డి మోహన్ రెడ్డి, మండల అధ్యక్షులు పైడిపల్లి పృథ్వీరాజ్, నాయకులు అక్కిరెడ్డి తిరుమల, దొంగల కొమురయ్య, మాచర్ల కుమార్, అంబీర్ కవిత, సదానందం, మేకల రాజు తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు అమరవాది జన్మదిన వేడుకలు



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) నవంబర్ 10 : మండల కేంద్రంలోని ఆర్యవైశ్య భవన్ లో ఆదివారం తెలంగాణరాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ జన్మదిన వేడుకలను రాష్ట్రకౌన్సిల్ సభ్యులు పోకల శివకుమార్, జోనల్ చైర్మన్ తుమ్మలపల్లి సోమేశ్వర్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి, జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు, ఈ వేడుకల్లో పాల్గొని విజయవంతం చేసిన ఆర్యవైశ్యు లందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో కూరెళ్ల పెద్ద ఉపేందర్, శ్యా%శీ%శెట్టి శంకరయ్య, గందె వీరయ్య, ఓరుగంటి శంకర్ లింగం, గందె రవీందర్, కూరెల్లి చిన్న ఉపేందర్, బచ్చు శ్రీనివాస్,పడకంటి రవీందర్, గౌరీ శంకర్, దుద్దిల్ల రాజేందర్, పల్లా వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు

# దేవాలయాలపై దాడులను ఖండించిన కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్‌రెడ్డి



రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ నవంబర్ 10/ అక్షరం న్యూస్ : రాజేంద్రనగర్ నియోజకవర్గంలో గత కొద్ది రోజులుగా దేవాలయాలపై జరుగుతున్న దాడులను బీజేపీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి ఖండించారు. ఈ మేరకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డిని కలిసి నియోజకవర్గంలో జరుగుతున్న వరుస సంఘటనలు, దాడుల గురించి ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలను భయాందోళనలకు గురి చేస్తున్న వారి మనోభావాలను దెబ్బతీస్తున్నారన్నారు. ఇలాంటి విషయాలను తీవ్రంగా ఖండిస్తూ జరిగిన దాడులపై దానికి సంబంధించిన వివరాలు ఆయా పరిధిలోని పోలీస్ సిబ్బందితో మాట్లాడడం జరిగిందన్నారు. తప్పు చేసిన వారిని వదిలి పెట్టవద్దని, నిందితులను కఠినంగా శిక్షించాలని అన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆయన పోలీసు అధికారులను కోరారు.

## రిటైర్ నాగయ్యను సన్మానించిన కార్పొరేటర్ ప్రతినిధి గోకరి సురేష్ గౌడ్



రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ నవంబర్ 10/ అక్షరం న్యూస్ : అడిషనల్ డైరెక్టర్ ఇన్ఫర్మేషన్, పబ్లిక్ రిలేషన్ డిపార్ట్మెంట్ సెక్రటేరియట్ లో పని చేసి రిటైర్ అయిన కే.నాగయ్యను ఎస్ ఎం ఎన్క్లేవ్ నాగయ్య నివాసంలో బండ్లగూడ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, 18 వ వార్డు కార్పొరేటర్ ప్రతినిధి గోకరి సురేష్ గౌడ్ కలిసి శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ సందర్భంగా నాగయ్యను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎం ఎంక్లేవ్ ఫేస్ -1 అసోసియేషన్ సభ్యులు భీమ్ రెడ్డి, వాసవి, సంగమేశ్వర్, శ్రీకాంత్, నళిని, సమత, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## హామీలను వెంటనే అమలు చేయాలి ..

**సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**




ఉత్సాహపూరితంగా సిపిఎం వన్ టౌన్ మహాసభలు ..

ఖమ్మం/తల్లాడ నవంబర్ 10 అక్షరంన్యూస్

ఖమ్మం: ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి అని సిపిఎం జిల్లా కార్యదర్శి ఉన్న నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం నాడు జరిగిన సిపిఎం పార్టీ వన్ టౌన్ మహాసభల ప్రారంభ సూచికంగా అరుణ పతాకాన్ని పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ వ%శీ%జాకు లక్ష్మీనారాయణ ఆవిష్కరించారు. జాతీయ కార్యదర్శి చిత్రపటానికి నున్న నాగేశ్వరరావు పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం షేక్ బేగం, చిన్న శ్రీనివాస్, కురపాటి శ్రీను అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం పది నెలలు గడుస్తున్న రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాల్సిన ఆరు గ్యారెంటీలు అమల్లో పేదలకు గృహ నిర్మాణ పథకం వితంతువులు, వృద్ధులు వికలాంగులు పెన్షన్లు పెంపుదల ఊసే లేదన్నారు డబల్ బెడ్ రూమ్ దళిత బంధు ఇతర సంక్షేమ పథకాలు అమలు వైఫల్యం వల్లే కేసీఆర్ ప్రభుత్వం ను. ఎన్నికల్లో ఓడించారని కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పేదలకు ప్రాధాన్య తేవడం లేదని అన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలను గుర్తించి ప్రజలను కదిలించి పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు. అనంతరం సిపిఎం వన్ టౌన్ కార్యదర్శి ఏం ఏ జబ్బర్ నివేదికను ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, మున్సిపల్ మాజీ చైర్పర్సన్ అఫ్రోజ్ సమిన, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కళ్యాణ%శీ% వెంకటేశ్వర రావు, వై విక్రం, జిల్లా కమిటీ సభ్యులు ఏం ఏ జబ్బార్, ఎస్ నవీన్ రెడ్డి, తిరుపతి రావు, యర్రా శ్రీనివాస్, మీరా సాహెబ్, విష్ణు వర్ధన్, బషిరుద్దీన్, ఉపేందర్, నాయకులు మోటమర్రి జగన్మోహన్రావు, ఏఎస్ కుమార్, యాదగిరి, గట్టగిరి, నాగరాజు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం వన్ టౌన్ కార్యదర్శిగా షేక్, నాగుల మీరా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 22 మందితో నూతన మండల కమిటీని ఏర్పాటు చేశారు.

## నేలకొండపల్లి మండల ఆర్యవైశ్య సంఘ ఆధ్వర్యంలో వన సమారాధన ...



ఖమ్మం/ తల్లాడ నవంబర్ 10 (అక్షరంన్యూస్)

నేలకొండపల్లి అక్కినేని గోపాలకృష్ణయ్య

తోటలో మండల ఆర్య వైశ్యులు కుటుంబాలు 1400 మంది వన సమారాధనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య విచ్చేశారు గౌరవ అతిథులుగా ఆర్యవైశ్య మహాసభ ఖమ్మం జిల్లా అధ్యక్షులు పసుమర్తి శ్రీ సీత చంద్రరావు , ఉమ్మడి ఖమ్మం జిల్లా గవర్నర్ గుమ్మడవెల్లి శ్రీనివాస్ , వర్కింగ్ ప్రెసిడెంట్ నాగు బండి శ్రీనివాసరావు , కుంచకర్ల రాధాకృష్ణ కనుమర్ల పూడి ఉపేందర్ మండల అధ్యక్షులు దోసపాటి చంద్రశేఖర్ , పట్టణ అధ్యక్షులు రేగురి హనుమంతరావు , సెక్రటరీలు

ఎర్ర నాగేశ్వరరావు, కొత్త వేణుబాబు, కోశాధికారులు మాటూరి సుబ్రహ్మణ్యం తెల్లాకుల అశోక్, మాజీ ఎంపీటీసీలు రేగురి వాసవి గొల్ల రాధాకృష్ణమూర్తి మాశెట్టి వరప్రసాద్ దోసపాటి చంద్రశేఖర్ వంగవీటి నాగేశ్వరరావు కొత్త రమేష్ పట్టణ మండల మహిళలు పురుషులు ఆర్యవైశ్య కుటుంబాలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. తోటలో 50 జంట లు సత్యనారాయణ స్వామి వ్రతాలు చేశారు. ఆర్యవైశ్యులు చేస్తున్న సేవలకు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య మహిళలకు చీరలు వాసవి క్లబ్ అధ్యక్షులకు సిల్వర్ మెడల్స్ అండ్ గోల్డెన్ మెడల్స్ అందజేశారు.

వారి చేతుల మీదగా ఈ కార్యక్రమాన్ని ఇంతటి విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి మరియు తోట యజమాని అక్కినేని నాగేశ్వరావు దంపతులకు పట్టణ అధ్యక్షులు రేగురి హనుమంతరావు మండల అధ్యక్షులు చంద్రశేఖర్ అభినందనలు తెలియజేశారు.

## పాత మిట్టపల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ؑ.త్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్



ఖమ్మం/తల్లాడ నవంబర్ 10 (అక్షరంన్యూస్)

తల్లాడ మండల పరిధిలోని కొత్త మిట్టపల్లి గ్రామంలో వ్యవసాయ పరపతి సంఘం గంగిదేవిపాడు వారి ఆధ్వర్యంలో సన్న రకం వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్... అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతన్నలకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ అందులో భాగంగా రైతు రుణమాఫీ, రైతు భరోసా, వరి కి మద్దతు ధరను ప్రకటిస్తూ సన్న రకం వడ్ల కి క్వింటాలకు 500 రూపాయలు బోనస్ ప్రకటించిన ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర లోని కాంగ్రెస్ ప్రభుత్వంమని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలోమండల కాంగ్రెస్ అధ్యక్షులు కాపా సుధాకర్ ,

మాజీ ఎంపీటీసీ దగ్గుల రఘుపతి రెడ్డి ,సొసైటీ చైర్మన్ తూము వీరభద్రరావు, దొండేటి వీరారెడ్డి రాయల రాము , జక్కంపూడి కిషోర్, సామినేని రామప్పారావు, ఎస్ఐ కొండలరావు ,ఆర్ఐ భాస్కర్ నాయక్, సొసైటీ అధికారులు ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) నవంబర్ 10 అక్షరం న్యూస్:

మండల కేంద్రంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో ఆదివారం 25 సంవత్సరాల సందర్భంగా సిల్వర్ జూబ్లీని పూర్వ విద్యార్థులు నిర్వహించుకున్నారు. 98 99 సంవత్సరం సంబంధిత పదో తరగతి విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించుకున్నారు. పాఠశాల లో జరిగిన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఉపాధ్యాయులను స్మరించుకున్నారు. నాటి విద్యాబోధన తోనే నీటి ఉన్నత స్థాయికి ఎదగడం జరిగిందని గురువర్యులను కొనియాడారు. పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. 25 సంవత్సరాల అనంతరం విద్యార్థులందరూ కలవడం తమకెంతో సంతోషంగా ఉందని విద్యార్థులను తాము మర్చిపోయిన తమను మాత్రం మర్చిపోకుండా ఆహ్వానాన్ని పలకడం తమకు ఎంతో గర్వమని ఉపాధ్యాయులు అన్నారు. నేటితో అంతం కాకుండా ప్రతినిత్యం ఈ స్నేహం పూర్వ సమ్మేళనం పతినిత్యం ఉండాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అబ్బు కేశవరెడ్డి, మిరియాల రాజిరెడ్డి, మిరియాల రాజకుమారి, దేవేందర్ రెడ్డి, శ్రీధర్ రాజు, వేణుమాధవ్, ఆంజనేయులు, శ్రీనివాస స్వామి, పూర్వపు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కాటంనేని రమేష్ కుమార్తె నిశ్చితార్థ వేడుక లో పాల్గొన్న మాజీ ఎంపీ నామ .

ఖమ్మం/ తల్లాడ నవంబర్ 10 (అక్షరంన్యూస్)

ఖమ్మం కార్పొరేషన్, మామిళ్లగూడెం నందు

అడ్వకేట్ కాటంనేని రమేష్ కుమార్తె మరియు

గొంది శివ శంకర్ రావు కుమారుడు ఫణి రామ్ వివాహ నిశ్చితార్థ వేడుక ఆదివారం ఉదయం జరగగా ఈ వేడుకలో బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పాల్గొని కాబోయే వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట మోరంపూడి ప్రసాద్ రావు, వట్టికొండ పాపారావు, జాగర్లమూడి రమేష్, మల్లెంపాటి రంజిత్, తన్నీరు రాము, పాల్వంచ రాజేష్, రేగళ్ల కృష్ణప్రసాద్, తాళ్లూరి హరీష్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

## లక్ష్మి ప్రసన్న ఓణీ ల వేడుకకు హాజరై చిన్నారులను ఆశీర్వదించిన... జిల్లా కాంగ్రెస్ నాయకులు పరీకపల్లి శ్రీను



ఖమ్మం/ వైరా నవంబర్ 10 (అక్షరంన్యూస్)

కొదుమూరు పరీకపల్లి రామారావు రేణుక ల కుమార్తె లక్ష్మి ప్రసన్న ఓణీ ల వేడుకకు జిల్లా కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ పరీకపల్లి శ్రీను హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పిట్టల వెంకటేశ్వర్లు పరీకపల్లి అంజయ్య కొండా నరేష్ పరీకపల్లి కృష్ణ చిన్న రామలక్ష్మణులు పెద్ద రామ లక్ష్మణులు వుయ్యాల రామారావు తదితరులు పాల్గొన్నారు.

## తిరపయ్యకు బీపీ నాయక్ ఘన నివాళి..



తిరుపయ్య మరణం పార్టీకి తీరనిలోటు,

ఆయన ఆశయాలను కొనసాగిస్తాం.. బీపీ నాయక్

ఖమ్మం/ వైరా నవంబర్ 10 (అక్షరంన్యూస్)

బోనకల్: చిరునోముల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కాంగ్రెస్ కురువృద్ధుడు తెల్లబోయిన తిరపయ్య కు ఘన నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బీపీ నాయక్. ఆదివారం తెల్లవారుజామున తెల్లబోయిన తిరపయ్య

(100) మరణించారన్న వార్త తెలుసుకొని వారి స్వగృహానికి వెళ్లి అతని మృతదేహాన్ని బీపీ నాయక్ సందర్శించి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తిరుపయ్య కుటుంబ పెద్ద మాత్రమే కాదు, కాంగ్రెస్ పార్టీకి కురువృద్ధుడు, పార్టీ బలోపేతానికి ఆయన చేసిన కృషి మరువలేనిదని తెలియజేశారు. అలాంటివారు ఈ లోకాన్ని విడిచి వెళ్లడం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని లిప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవ్వాలి, ప్రజలందరికీ ఇందిరమ్మ రాజ్యం ద్వారా మంచి జరగాలి, గాంధీ కుటుంబం నుండి రాహుల్ గాంధీ ప్రధాని అవ్వాలన్న ఆయన ఆశయాన్ని ముందుకు తీసుకెళ్తామని హామీ ఇచ్చారు.బీపీ నాయక్ వెంట మాజీ సర్పంచ్ మూలకారపు రవి, మాజీ ఉపసర్పంచ్ ఆముదాల పుల్లారావు, గ్రామ శాఖ అధ్యక్షులు గూడా నర్సి శాస్త్రి, పార్టీ సీనియర్ నాయకులు పోగు కుటుంబరావు, మహిళా కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి చిర్ర ఆదిలక్ష్మి, యువజన కాంగ్రెస్ నాయకులు చావల రాజేష్, ఆముదాల వెంకటేష్, కార్తీక్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వృద్ధురాలి నేత్రాలు దానం..



ఖమ్మం/ వైరా నవంబర్ 10 (అక్షరంన్యూస్)

వైరా మండలం గన్నవరం గ్రామానికి చెందిన కొణతాలపల్లి రంగమ్మ.(80) శనివారం మృతి చెందారు. ఆమె నేత్రాలను ఖమ్మం నేత్ర నిధికి కుటుంబ దానం చేసేందుకు కుటుంబ సభ్యులు ముందుకు వచ్చారు.వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు ప్రోత్సాహంతో వారు అంగీకరించారు దీంతో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నేత్రనిధి వైద్యులు రంగమ్మ నేత్రాలను సేకరించారు నేత్రదానం అంగీకరించిన కుటుంబ సభ్యులను పలువురు అభినందించారు.

## విద్యారంగంపై సర్కార్ చిన్న చూపు..




విద్యార్థుల పట్ల ప్రభుత్వం వివక్షతను విడనాడాలి..

పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్, ఫీజు రియంబర్స్మెంట్ ను తక్షణమే విడుదల చేయాలి..

నూతన జాతీయ విద్యా విధానం రద్దు చేయాలి..

ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికాల రామకృష్ణ..

ఖమ్మం/ తల్లాడ నవంబర్ 10 (అక్షరంన్యూస్)

ఖమ్మం : విద్యార్థుల పట్ల వివక్షత చూపుతూ

విద్యారంగ సమస్యలు పరిష్కరించకుండా, పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్, ఫీజు రియంబర్స్మెంట్ ను విడుదల చేయకుండా విద్యారంగంపై రాష్ట్ర సర్కార్ చిన్న చూపు చూస్తుందని, కేంద్ర ప్రభుత్వం జాతీయ నూతన విద్యా విధానం రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికాల రామకృష్ణ అన్నారు.ఆదివారం స్థానిక గిరి ప్రసాద్ భవన్ లో జరిగిన ఏఐఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని ఇటికాల రామకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు రూ. 7650 వేల కోట్ల రూపాయలు విడుదల చేయకపోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు అనేక ఆర్థికపరమైన అవస్థలు ఎదుర్కొంటూ తీవ్ర మానసిక ఆవేదన చెందుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఫీజు బకాయిల విడుదల చేయడంలో నిర్లక్ష్యం చేస్తుందని ఎన్నికల ముందు పదే పదే మాట్లాడి కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఫీజు బకాయిలు మొత్తం ఒకే సారి విడుదల చేస్తామని చెప్పి నేడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి 11 నెలలు కావస్తున్నా ఇప్పటి వరకు ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్ షిప్స్ బకాయిల విడుదల చేయడంలో నిర్లక్ష్యం చేయడం సరికాదని, సర్కారు ఫీజులు చెల్లింపులు చేయకపోతే విద్యార్థుల చదువులు కొనసాగేదెలా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అదేవిధంగా విద్యారంగంలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం పేద విద్యార్థుల పట్ల సవతి తల్లి ప్రేమను కనబరుస్తుందని, విద్యార్థుల పట్ల వివక్ష చూపిన ప్రభుత్వాలు మనుగడ సాధించలేవని అన్నారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం దేశంలో నూతన విద్యావిధానం పేరుతో యూనివర్శిటీల స్వయం ప్రతిపత్తి దెబ్బ తీసే ప్రయత్నం చేస్తున్నారని ఆయన విమర్శించారు. యూనివర్శిటిలను మూడు, నాలుగు. రకాలుగా విభజన చేసి విద్యను కార్పోరేటీకరణ, ప్రైవేటీకరణ, కమర్షలైజేషన్, కాషాయికరణ చేస్తుందని ఆయన అన్నారు. ఈ విధానాలు ప్రభుత్వం విద్య వ్యవస్థను ధ్వంసం చేయడానికి తీసుకుంటున్న చర్యలని అయన ఆరోపించారు. కేంద్రీయ విశ్వవిద్యాలయాలలో ఆరెస్సెస్ ఎజెండా అమలుకు బిజెపి ప్రయత్నం చేస్తుందని, ఆరెస్సెస్ నేపథ్యం ఉన్నవారినే యూనివర్శిటీలలో నియమాకాలు చేస్తుందని అన్నారు. నూతన విద్యావిధానం, విశ్వవిద్యాలయాల ఫండ్ కట్స్, ఫెలోషిప్స్ ఇవ్వకపోవడం, ఖాళీలు భర్తీ చేయకుండా ఉండడం, యూనివర్శిటీలలో ప్రజాస్వామ్య వాతావరణం లేకుండా చేయడంపై ఉద్యమించాలని ఆయన కోరారు. నూతన జాతీయ విద్యా విధానంలో ఎక్కడ కూడా ఉచిత విద్య అనే పదాన్ని కూడా పొందుపరచకుండా నూతన జాతీయ విద్యా విధానంలో పేదవారికి ఉచిత విద్యా లేనట్టేనని అయన పేర్కొన్నారు. విభిన్న జాతులు కలిగిన వారు భారతదేశంలో ఉన్నారని, భిన్నత్వంలో ఏకత్వంగా ఉన్న దేశంలో ఒక కులాన్ని ఒక మతాన్ని ప్రోత్సహించే బిజెపి భారతదేశ చరిత్రను వక్రీకరిస్తున్నది అయన అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలను మొత్తం విడుదల చేయడంతో పాటు విద్యారంగంలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించాలని, జాతీయ నూతన విద్యా విధానాన్ని ఉపసంహరించుకోవాలని లేనియెడల ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున దశల వారీగా ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి శివ నాయక్ రాకేష్ జిల్లా నాయకులు ప్రతాప్ సునీల్ గణేష్ ఉమామహేష్ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల కళ్ళల్లో ఆనందం



### ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్న ఎమ్మెల్యే

**ఓదెల/ పెద్దపల్లి నవంబర్ 10(అక్షరం న్యూస్)**

రైతులకు అండగా ఉంటా రైతుల కళ్ళల్లో ఆనందం నింపడమే తమ ధ్యేయమని రైతులకు ఎప్పుడు కష్టం వచ్చినా అండగా ఉంటూ రైతులను కంటికి రెప్పలా చూసుకునే బాధ్యత నాదని ఎన్నికల ముందు కాకుండా ఎప్పుడైనా రైతులు అండగా ఉంటానని మాట ఇచ్చిన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఇచ్చిన మాట తూచా తప్పకుండా నిలబెట్టుకుంటూ ఎక్కడ ఎలాంటి పొరపాట్లు జరగకుండా అధికారులతో ఎప్పటికప్పుడు దాన్యం కొనుగోలు విషయంలో చర్యలు తీసుకుంటున్న విజయరమణారావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్న రైతులురైతులు ఆరుగాలం కష్టపడి.. తన రెక్కల కష్టంతో ఎందరో ఆకలి తీర్చే అన్నదాతకు అన్యా యం జరగొద్దని.. ఎలాంటి కటింగ్ లేకుండా రైతుల నుంచి ధాన్యం కొనుగోలుకు తనదే హామీ అంటూ.. ఇచ్చిన మాటను ఎమ్మెల్యే నిలబెట్టుకోవడంతో అన్నదాత కళ్ళల్లో ఆనంద భాష్పాలు పెల్లి విరుస్తున్నాయి మండలం లో ధాన్యం కొనుగోలు వేగవంతంగా సాగుతుండగా ఒక్క గ్రామ్ కూడా ఎక్కడ తరుగు తీయక పోవడంతో తమ రెక్కల కష్టం దూరం కాలేదంటూ.. రైతులు సంతోషంతో కని పిస్తున్నారు. మండలంలో ఐకెపి, సింగ ల్ విండో సొసైటీ ద్వారా ధాన్యం కొను గోలు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయిం చింది. కొనుగోలు కేంద్రాలను ప్రారం భించిన నిర్వాహకులు ఎక్కడ కూడా రైతుల ధాన్యాన్ని తరుగు పేరిట కటింగ్‌చేయడం లేదు.గత ప్రభుత్వ హాయంలో 5 నుంచి 8 కిలోల తరుగు. పేరిట రైతులను రైస్ మిల్లుల వెంట తిప్పుకొని ఇబ్బందికి గురి చేశారు.గతంలో కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యాన్ని విక్రయిస్తే క్వింటాల్ ధాన్యానికి ఐదు నుంచి 8 కిలోల వరకు తరుగు తీసేవారు ధాన్యం కాంట అయిన తర్వాత ట్రక్ సీట్ ఇచ్చేవారే కాదు మిల్లుల ఎలా కటింగ్ చేస్తే అప్పుడు దానికి అనుగుణంగా ట్రాక్ సీట్ ఇచ్చేవారు తర్వాత. దీంతో రైతులకు పెద్ద మొత్తం లో నష్టం జరిగేది. అక్రమ తరుగు తీతపై రైతులు ఎన్నోసార్లు ఆందోళన చేసిన గత ప్రభుత్వం పట్టించుకోలేదు. ఈ క్రమం లో తరుగు తీతపై ఎమ్మెల్యే విజయరమ ణారావు ఎన్నోసార్లు రైతులతో కలిసి ఆం దోళన కార్యక్రమాలు చేశారు రైతుల బాధను కళ్ళారా చూసిన వ్యక్తిగా తాను. అధికారం చేపట్టిన కాంగ్రెస్ పాలనలో రైతుల కళ్లలో ఆనందం చూడాలని ఆకాంక్షతో రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ రైతుల కళ్ళల్లో ఆనందం నింపుతున్నారు

**ధాన్యంకాంట పూర్తయి మిల్లులకు తరలిస్తున్న ధాన్యం**

ధాన్యం తరుగు తీత ఎట్టి పరిస్థితుల్లో ఉండకూడదని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అధికారులకు సహకార సంఘాల ఉద్యో గులకు ఆదేశాలు జారీ చేయడంతో ఆ దిశగా అడుగు పడ్డాయి, సివిల్ సప్లయి అధికారులు నిక్కచ్చిగా వ్యవహరి స్తుండడంతో రైస్ మిల్లర్లు కూడా సహక రిస్తున్నారని అన్నారు

**ఎమ్మెల్యేఎన్నికల ముందు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు..**

–

**యాదగిరి సమ్మయ్య రైతు పిట్టల ఎల్లయ్య పల్లె**

రైతులకు ఇచ్చిన హామీలలో ధాన్యం కొనుగోళ్లలో తరుగు తీయక పోవడం. ఇచ్చిన మాట ప్రకారం ఆ హామీని ఎమ్మెల్యే విజయ రమణా రావు నిలబెట్టుకున్నాడు. గతంలో తరుగు పేరుతో ఎంతో ధాన్యాన్ని నష్టపోయాం. ప్రస్తుత సీజన్ లో ధాన్యం తరువు తీయకపోవడంతో రైతులకు ఆర్థికంగా లాభం జరుగుతుంది. మా రెక్కల కష్టం దూరం కాలేదు.

ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే
గతంలో క్వింటాలు 8కిలోల తరుగు
ఈ సీజన్లో ఎలాంటి తరుగు లేదు
హర్షం వ్యక్తం చేస్తున్న అన్నదాత

ముదుపులు అడిగేవారు లేకపోవడంతో మిల్లర్లు ధాన్యం తరుగు తీతపై ఎలాంటి పట్టింపులు లేకుండా వ్యవహరిస్తు న్నారు.

**రైతన్న కళ్లల్లో ఆనందం..**

ప్రతి సీజన్లో తరుగు తీత వల్ల రైతులు గతంలో తీవ్రంగా నష్టపోయారు. యాసంగి తరుగు తీయకుండా 41 కిలోల 650





గ్రాములు గన్ని సంచి 350 గ్రాములు చెత్త పొల్లు. తో లెక్క కట్టి ట్రాక్ షీట్ జారీ చేస్తున్నారు. తాము ఎంతో కష్టపడి పండించిన పంటను తరుగు పేరుతో గతంలో రెక్కల కష్టం కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేసేవారు. ప్రస్తుతం తరుగు లేకుండా ధాన్యం కొనుగోలు చేయడంతో రైతుల కళ్లల్లో ఆనందం కనిపిస్తోంది. ధాన్యం కటింగ్ల పేరుతో ఇది వరకు రైతులు ఫిర్యాదులు చేయడం, ఆందోళన బాట ప ట్టిన సందర్భాలున్నాయి. కానీ ప్రస్తుతం అవేమీ లేకుండా కొనుగోళ్ల ప్రక్రియ సజావుగా సాగుతోందని మండల ప్రజలు పేర్కొంటున్నారు.

గత ఎమ్మెల్యే హయంలో తరుగుతో ధాన్యం నష్టపోయాం..

**లింగాల కిషన్ రెడ్డి రైతుపెద్ద కొమిర**

గత ఎమ్మెల్యే హాయంలోనే ధాన్యం కొనుగోళ్లలో తరుగు తీశారు. అనేక మంది రైతులు కొనుగోలు కేంద్రాల లో ధాన్యం అమ్ముకొని నష్టపోయా రు. ఈసారి తరుగు తీయకపోవడం తో రైతులు సంతోషంగా ఉన్నారు. రైతుల కష్టాన్ని గుర్తించి తరుగు లేకుండా కొనుగోలు చేసేందుకు సహకరించిన ఎమ్మెల్యే విజయరమణారావుకు రైతులంతా ఎప్పటికీ మర్చిపోరని వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్న రైతులు.

## ప్రశాంతంగా ముగిసిన ల్యాబ్ టెక్నీషియన్ పరీక్ష



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) నవంబర్ 10 అక్షరం న్యూస్:**

తెలంగాణ రాష్ట్ర మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్మెంట్ ఓ ఆధ్వర్యంలో ల్యాబ్ టెక్నీషియన్ గ్రేడ్ 2 పరీక్ష ఆదివారం మంథని జెఎన్టియుహెచ్ యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రశాంతం ముగిసింది. మధ్యాహ్నం జరిగిన పరీక్షకు 150 మంది అభ్యర్థులకు గా 147 మంది హాజరు కాగా ముగ్గురు గైర్హాజరైనట్టు ప్రిన్సిపల్ చెరకు శ్రీధర్‌రెడ్డి తెలిపారు. అభ్యర్థులను క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించిన అనంత పరీక్ష కేంద్రంలోకి పంపించారు. రామగిరి పోలీసులు ఎలాంటి అవాంఛనీ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించారు. ఎ

## నవ దంపతులను ఆశీర్వదించిన శాసనసభ్యులు వైద్యులు భూక్యా మురళి నాయక్ దంపతులు



**మహబూబాబాద్, బ్యూరో అక్షరం న్యూస్ నవంబర్ 10.**

నవ దంపతులను శాసనసభ్యులు భూక్య మురళి నాయక్ దంపతులు ఆశీర్వదించారు. ఆదివారం నియోజకవర్గ కేంద్రంలోని (మిని నందన గార్డెన్) లో హన్మంతరావునగర్ కాలనీ కీ చెందిన పల్లపు ఉప్పలయ్య - రమణ ల కుమారుని సాయికుమార్ - నవ్యశ్రీ లా వివాహ్ వేడుకలకు శాసనసభ్యులు వైద్యులు భూక్యా మురళీ నాయక్, వారి సతీమణి మాజీ మున్సిపల్ చైర్మన్ ఉమా మురళీ నాయక్, డిసిసి అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి లు హాజరై నవ దంపతులు నిండు నూరేళ్లు కలకాలం హాయిగా ఉండాలని ఆశీర్వదించారు. శాసనసభ్యులు వెంటా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఘనపురం అంజయ్య, వార్డ్ కౌన్సిలర్ పోతురాజు రాజు,డీసీసీ ప్రధాన కార్యదర్శి, సూదర్శన్ చారి, మైనార్టీ జిల్లా ప్రెసిడెంట్ ఖాలీల్, నాయకులు ఎడ్ల రమేష్,పింద్రాల రాందాసు, తోట యాకన్న, ఆకుల సంతోష్, వెంకటేష్, తదితరులు ఉన్నారు.

## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ ను తిరిగి బాధితునికి అందజేత




**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) నవంబర్ 10 అక్షరం న్యూస్:**

రామగిరి పోలీస్ స్టేషన్లో జూలపెల్లి గ్రామానికి చెందిన మాదసి సాగర్ సంవత్సరం క్రితం మొబైల్ ఫోన్ పోయిందని సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయగా తన మొబైల్ ఫోన్ ను ,(వన్ ప్లస్ నోడు 2) సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి తిరిగి వెంటనే వాటిని స్వాధీనం చేసుకొవడం జరిగినది. దానిని ఆదివారం బాధితుడిని పిలిచి పోలీస్ స్టేషన్లో రామగిరి ఎస్సై పెట్టం చంద్రకుమార్ అందజేయడం జరిగింది. ఎవరైనా సెల్ ఫోన్ ను పోగొట్టుకున్న ఎడల వెంటనే అట్టి వివరాలను సి ఈ ఐ ఆర్ పోర్టర్ లో నమోదు చేస్తే అట్టి ఫోన్లను గుర్తించడానికి అవకాశం ఉంటుంది. అంతేకాకుండా ఎవరికైనా మొబైల్ ఫోన్లు దొరికితే వాటిని వెంటనే పోలీస్ స్టేషన్లో అందజేయగలరు అని ఎస్ఐ తెలిపారు.

## ఓసిపి-2 ఉపరితల గనిని సందర్శించిన డైరెక్టర్



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) నవంబర్ 10 అక్షరం న్యూస్:**

రామగుండం-3 ఏరియా లోని ఓసిపి-2 ఉపరితల గనిని ఆదివారం డైరెక్టర్ ఇ%డ%ఎం, ఆపరేషన్స్ డి.సత్యనారాయణ రావు సందర్శించి వ్యూ పాయింట్ నుండి క్వారీలో నడుస్తున్న పనులను పరిశీలించారు.యంత్రాల వినియోగించి నిర్దేశించిన లక్ష్యాలను సాధించుటకు తీసుకుంటున్న భద్రత చర్యలు, ప్రణాళికల వివరాలను రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు డైరెక్టర్ కి వివరించారు.ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ ఓ.బి(మట్టి వెలికితీత) రోజువారి నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని, యంత్రాలను పూర్తి స్థాయి లో వినియోగించి, బొగ్గు ఉత్పత్తికి ఎటువంటి ఆటంకం కలగకుండా చూసుకోవాలని, భద్రతతో కూడిన ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణా సాధించడానికి ఉద్యోగులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజినీర్ వై.విజయశేఖర బాబు, ప్రాజెక్ట్ ఇంజినీర్ చంద్ర శేఖర్, మేనేజర్ కె.వి.రామారావు, అడిషనల్ మేనేజర్ కోల శ్రీనివాస్, సర్వే అధికారులు తోపాటు ఇతర అధికారులు ఉన్నారు.

## స్పీడ్ అందుకున్న ధాన్యం కొనుగోళ్లు...

### 18వేల700 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ -మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్ వెల్లడి వెల్లడి రైతులకు 48 గంటల్లోపు బిల్లుల చెల్లింపులు





**మెదక్ బ్యూరో, నర్సాపూర్, నవంబర్ 10(అక్షరం న్యూస్):**

మెదక్ జిల్లాలో కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణ ప్రక్రియ శరవేగంగా జరుగుతోందని కలెక్టర్ రాహుల్. రాజ్ తెలిపారు. ఆదివారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా నర్సాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఫ్యాక్స్ కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ కు సంబంధించి జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే 18వేల 700 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతుల నుండి కొనుగోలు చేశామని వెల్లడించారు. ఇప్పటివరకు ఎంత పరిమాణంలో ధాన్యం సేకరణ జరిగింది, ఎన్ని టాబ్ ఎంట్రీలు పూర్తయ్యాయి, గన్నీ బస్తాలు, లారీల కొరత ఏమైనా ఉందా అని కేంద్రాల నిర్వాహకులను ప్రశ్నించగా, ఎలాంటి సమస్యలు లేవని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణ జరిగేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని, ప్రతి రోజు ఒక్కో కేంద్రం నుండి కనీసం నాలుగు నుండి ఐదు లారీల లోడ్ ల చొప్పున ధాన్యం నిల్వలు రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ సూచించారు. రైతులు ధాన్యం తీసుకువచ్చిన వెంటనే తూకం జరిపించాలని, సేకరించిన ధాన్యాన్ని వెంటదివెంట లారీలలో లోడ్ చేయించి రైస్ మిల్లులకు పంపించాలన్నారు. అకాల వర్షాలు వంటివి లేకుండా వాతావరణం పూర్తిస్థాయిలో అనుకూలంగా ఉన్నందున ధాన్యం సేకరణ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో ధాన్యం సేకరణకు సంబంధించి గన్నీ బ్యాగులు, లారీల కొరత వంటి ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తేవాలని అధికారులకు సూచించారు. , జిల్లా వ్యాప్తంగా ప్రస్తుత సీజన్ లో సన్నరకం, దొడ్డురకం వరి ధాన్యం సేకరణకై వేర్వేరుగా మొత్తం 490 వరకు కొనుగోలు కేంద్రాలను రైతులకు అందుబాటులో ఉంచామని కలెక్టర్ వివరించారు. ఎక్కడ కూడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను కలిపిస్తూ, పకడ్బందీ పర్యవేక్షణ జరుపుతున్నామని అన్నారు. నిబంధనలకు అనుగుణంగా 48 గంటల్లోపు రైతులకు బిల్లుల చెల్లింపులు జరిగేలా వెంటదివెంట ఓపీఎంఎస్ లో డాటా ఎంట్రీ చేయిస్తున్నామని తెలిపారు. రైతులకు సన్న ధాన్యానికి సంబంధించి కనీస మద్దతు ధర క్వింటాలుకు రూ. 2320 ముందుగా చెల్లించడం జరుగుతుందని, అనంతరం రూ. 500 బోనస్ ను కూడా ప్రభుత్వం అందిస్తుందని కలెక్టర్ స్పష్టం చేశారు. కలెక్టర్ వెంట తాసిల్దార్ శ్రీనివాస్ మున్సిపల్ కమిషనర్ సంబంధిత ఫ్యాక్స్ కొనుగోలు కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## పుడ ఏర్పాటు కోసం నేడు పెద్దపల్లి పట్టణ బంద్

**పెద్దపల్లి టౌన్ నవంబర్ 10 అక్షరం న్యూస్**

రామగుండం అర్బన్ డెవలప్ మెంట్ స్థానంలో పెద్దపల్లి అర్బన్ డెవలప్ మెంట్ పుడ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ పుడ సాధన సమితి ఆద్వర్యంలో సోమవారం పెద్దపల్లి బంద్ కు పిలుపునిచ్చారు పట్టణంలోని వ్యాపార వాణిజ్య సంస్థలు దుకాణదారులు స్వచ్ఛందంగా పాల్గొని బంద్ విజయవంతం చేయాలని పుడ నాయకులు భూషణవేణి రమేష్ గౌడ్ బొంకూరి సురేందర్ సన్నీ కావేటి రాజగోపాల్ పల్లె సదానందం తూముల శ్రీనివాస్ మంద భాస్కర్ బొడ్డుపల్లి రామ్మూర్తి కల్లెపల్లి రవి పర్శ సమ్మయ్య లు కోరారు బంద్ సంపూర్ణంగా విజయవంతం చేసి పెద్దపల్లి ప్రజల అస్తిత్వం ఆకాంక్ష తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు.

## యశోద హాస్పిటల్ మెఘా హెల్త్ క్యాంపు ను విజయవంతం చేసిన ఆర్యవైశ్యులు...!



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, నవంబర్ – 11 (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లావేములవాడ పట్టణ ఆర్య వైశ్య సంఘము అధ్యక్షులు సిద్ధంశెట్టి వేణు, మరియు ఆర్య వైశ్య వాస వి నిత్యాన్న సత్రం వేములవాడ ఆధ్వర్యంలో ఆదివారం రోజున వాసవి కళ్యాణ మండపం, లో అత్యాధునిక పరికరాల తో ఉదయం 10.గ. నుండి సాయంత్రం 3.00 గ. వరకు వచ్చినవారికి పరీక్షలు, చేయడం జరిగింది,,అవసరం ఉన్న వారికి మందులు ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమం వేములవాడ పట్టణ మాతృ శ్రీ హాస్పిటల్,డాక్టర్. చీకోటి సంతోష్ కుమార్, మరియు వెంకటేశ్వర హాస్పిటల్, డాక్టర్. కె.మనోహర్, వేములవాడ పర్యవేక్షణ లో నిర్వహించడం జరుగుతుంది. డాక్టర్, కె. మనోహర్, డాక్టర్. చికోటి సంతోష్ కుమార్ చేతుల మీదుగా హెల్త్ క్యాంపు ప్రారంభం చేయడం జరిగింది..యశోద హాస్పిటల్, హైదరాబాద్ వారు అత్యాధునిక పరికరాల తో నిష్ణాతులైన డాక్టర్ చే పరీక్షలు చేసారు. ఇట్టి హెల్త్ చెకప్ క్యాంపు లో దాదాపు 300 మంది కి పరీక్షలు నిర్వహించి మందులు ఇవ్వడం జరిగింది, అవసరం ఉన్నవారికి, ఈసీజీ, ఈ సి ఓ టెస్ట్ లు చేయడం జరిగింది.ముఖ్య అతిధులుగా .. వేములవాడ పట్టణ అధ్యక్షులు సిద్ధంశెట్టి వేణు, పట్టణ ఆర్య వైశ్య సంఘం, కొత్తపల్లి శ్రీనివాస్, సత్రం ప్రధాన కార్య దర్శి , కటకం కిషన్ సత్రం కోశాధికారి,, కటకం. జనార్దన్, సత్రం సేవ కార్యక్రమల కమిటీ చైర్మన్, బుస్స దశరథం, అధ్యక్షులు, జిల్లా ఆర్య వైశ్య మహాసభ, రాజన్న సిరిసిల్ల. పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.

## రామగుండం ఎన్టిపిసికి పబ్లిక్ రిలేషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కొలేటరల్ అవార్డ్స్ 2024లో మూడు ప్రతిష్టాత్మక అవార్డులు






**జ్యోతి నగర్ నవంబర్ 10 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్** ఎన్టిపిసి రామగుండం చేపడుతున్న చర్యలకు గాను (పబ్లిక్ రిలేషన్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా) కొలేటరల్ అవార్డ్స్ 2024లో మూడు విశిష్ట అవార్డులతో సత్కరించింది. అవార్డుల వేడుక శనివారం కర్ణాటకలోని మంగళూరులోని మోతీ మహల్‌లో జరిగింది. అంతర్గత కమ్యూనికేషన్ ప్రచారానికి గోల్డ్ అవార్డు, కార్పొరేట్ కమ్యూనికేషన్ ఎక్సలెన్స్‌లో కాంస్య అవార్డు మరియు మ్యూజిక్ వీడియో విభాగంలో కన్సోలేషన్ అవార్డులను రామగుండం సాధించింది.ఈ అవార్డులను ప్రముఖ నటుడు, దర్శకుడు, నిర్మాత రవికిరణ్‌తో పాటు కర్ణాటక హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ పి.కృష్ణ భట్ అందజేశారు. ఎన్‌టీపీసీ రామగుండం తరఫున కార్పొరేట్ కమ్యూనికేషన్ ఎగ్జిక్యూటివ్ శ్రీమతి రూపాలీ రంజన్ సంస్థ తరఫున అవార్డులు అందుకున్నారు.రామగుండం తెలంగాణ ప్రాజెక్టు ల రీజినల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేదార్ రంజాన్ పండు తమకు అవార్డులు రావడం పట్ల సంబంధిత శాఖ అధికారులను అభినందించారు.

## రాష్ట్ర కన్వీనర్ గా గుండేటి ఐలయ్య యాదవ్ నియామకం



**ఓదెల/ పెద్దపల్లి నవంబర్ 10(అక్షరం న్యూస్)**

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ గా తెలంగాణ ఉద్యమ నేత గుండేటి ఐలయ్య యాదవ్ ఓదెల మండలం హరిపురం గ్రామానికి చెందిన గుండేటి ఐలయ్య యాదవ్ ను తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ గా రెండోసారి ఏకగ్రీవంగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఉత్తరాలు జారీ చేశారు ఈ సందర్భంగా రాష్ట్ర కన్వీనర్ గుండేటి ఐలయ్య యాదవ్ మీడియాతో మాట్లాడుతూ తన నియమాకానికి సహకరించిన తెలంగాణ ఉద్యమకారులకి పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు రానున్న రోజుల్లో ఒక బలమైన ప్రజాసంఘంగా తీర్చిదిద్దుతామని ప్రతి ఉద్యమకారునికి న్యాయం జరిగే వరకు ఈ ఉద్యమాన్ని ఆపమని తెలిపారు తనని ఎప్పుడు ప్రోత్సహిస్తున్న ప్రజాప్రతినిధులకు , ప్రెస్ మిత్రులకి , రాజకీయ పార్టీల నాయకులకు , ప్రజా సంఘాల నాయకులకు , మేధావులకి కృతజ్ఞతలు తెలియజేసిన ఐలయ్య యాదవ్

## 17వ వార్డు ఇన్చార్జి గా ఆంగోత్ భీమా నాయక్ ఎన్నిక.

**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ నవంబర్ 10.**

పురపాలక సంఘ పరిధిలోని 17వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం మహబూ బాబాద్ టౌన్ కాంగ్రెస్ పార్టీ 17వ వార్డు పరిధిలోగల హౌసింగ్ బోర్డ్ కాలనీ, రామన్నపేట కాలనీ, రాజీవ్ నగర్ కాలనీ, జగ్జీవన్ రావు కాలనీ, వైయస్సార్ నగర్ కాలనీల కార్యకర్తలు నాయకులు సమావేశం నిర్వహించి. ఆంగోత్ భీమ నాయక్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మిలీనియం హాల్లో జ్యోతి కిరణాలు2 పుస్తకావిష్కరణ



**జ్యోతి నగర్ నవంబర్ 10 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్టీపీసీ మిలీనియం హాల్ ట్రైనింగ్ సెంటర్ లోఎన్టీపిసి విశ్రాంత ఉద్యోగులు 14 మంది కవులు వ్రాసిన జ్యోతి కిరణాలు –2 పుస్తకంఎన్టీపిసి విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రాంకిషన్ అధ్యక్షత వహించగా, ఎన్టీపిసి మజ్దూర్ యూనియన్ సెక్రటరీ జనరల్ బాబర్ సలీం పాషా ముఖ్య అతిథిగా హాజరై పుస్తకాన్ని ఆవిష్కరించారు.విశిష్ట అతిథులుగా ఉదయసాహితి తెలంగాణ అధ్యక్షులు శ్రీ దాస్యం లక్ష్మయ్య , శ్రీమతి కొలిపాక సుజాత ఎన్టీపిసి కార్పొరేటర్ రామగుండము మున్సిపాలిటీ, ప్రముఖ కవి రచయిత శ్రీ మేడిశెట్టి గోపాల్ మరియు ప్రముఖ కవి రచయిత డా వైరాగ్యం ప్రభాకర్ విశిష్ట అతిథులుగా హాజరయ్యారు. సీనియర్ కవి రచయిత ఏలేశ్వరం వెంకటేశ్వర్లు పుస్తకాన్ని సమీక్షించారు. ఈ కార్యక్రమంలో జ్యోతి కిరణాలు – 2 పుస్తకం అంగరంగ వైభవంగా ఆవిష్కారం జరిగినది. 14 మంది కవులలో సత్తు ముత్యాలు , టి సురేందర్ చెప్యాల శ్రీపతి రావు ఎన్టిపిసి కృష్ణానగర్ వారు కాగా , నగునూరి రాజన్న , మంచికట్ల లక్ష్మణ్ కరీంనగర్ నుండి ఏడెల్లి రాములు , వరంగల్ నుండి ,శ్రీమతి డా వనం సావిత్రిగారు , ఎం ఎన్ చారీ శ్రీ కనపర్తి లక్ష్మయ్య హైదరాబాద్ నుండి దండు ఆంజనేయరాజు విశాఖపట్నం నుండి హాజరైనారు . పుస్తకాన్ని ఆవిష్కరించిన అనంతరం ఐఎన్టియుసి జాతీయ నాయకులు బాబర్ సలీం పాషా మాట్లాడుతూ తాను ఉద్యోగ సంఘం ప్రతినిధినైనా తాను కూడా విశ్రాంత ఉద్యోగినే కావునా అన్నివిధాలా విశ్రాంత ఉద్యోగులకు అండ దండగా ఉంటానని సభా ముఖంగా తెలిపారు. ఆకుల రాంకిషన్ మాట్లాడుతూ జ్యోతికిరణాలు – 1 లో నలుగురితో మొదలైన కవుల ప్రయాణం ఇపుడు జ్యోతికిరణాలు–2 వరకు 14 మంది కవులయ్యారు . ఇలాగే ఇంకొంత మంది కొత్తవారిని కలుపుకుని ఈ సాహితీ ప్రయాణం ఇంకా కొనసాగాలని కోరారు. అనేక మంది కవులు వక్తలు సాహిత్యం యొక్క గొప్పదనం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు వర్కింగ్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల కృష్ణయ్య ప్రధాన కార్యదర్శి ఆరెపల్లి రాజేశ్వర్ రమేష్ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షులు మంగళంపల్లి రామనారాయణ ఆకిరెడ్డి వెంకటేశ్వరరావు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కవులను శాలువాలతో సత్కరించారు.



## గత పాలకుల అలసత్వం వల్లే అభివృద్ధికి నోచుకొని పనులు

### ప్రభుత్వం అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టాలి... పురపాలక సంఘ సిపిఐ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి.



**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ నవంబర్ 10.**

గత పాలకుల అలసత్వం వల్లనే అభివృద్ధి జరగలేదని పురపాలక సంఘ సిపిఐ పార్టీ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి ఆరోపించారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ఆదివారం పురపాలక సంఘ పరిధిలోని 21వ, 9వ వార్డు విలీన గ్రామం శనగపురంలో సిపిఐ నాడు కెసిఆర్ వార్డుకు ఇస్తానన్న 50 లక్షల టెండర్ లైన రోడ్లపై నిరసన ఆందోళన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ ఆయన మాట్లాడుతూ మానుకోట అభివృద్ధి కొంటూ పడడానికి ప్రధాన కారణం నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం నాటి మాజీముఖ్యమంత్రి కేసీఆర్ నాటి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ లే కారణమని అన్నారు. నాడు 50 కోట్లు విడుదల చేస్తామని బోగస్ జీవోలు ఇచ్చి మానుకోట అభివృద్ధి కుంటుపడేలా చేసిన వారు కేసీఆర్ కేటీఆర్ లే అన్నారు. నాడు పదేండ్ల టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మానుకోట అభివృద్ధికి ఒక్క పైసా కూడా రాలేదని అన్నారు. 36 వార్డులు, విలీన గ్రామాలు అంతర్గత రోడ్లు అంతర్గత సీసీ డ్రైనేజీలు లేక ఎక్కడి గొంగడి అక్కడే వేసి ఉన్నదని అన్నారు. సీసీ రోడ్లు సిసి డ్రైనేజీలు ఇతర అభివృద్ధి లేక ప్రజలు టిఆర్ఎస్ పాలనను అంతమొందించారన్నారు. నూతనంగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా మానుకోట జిల్లాకు నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో పెరుగు కుమార్ దేశపల్లి నవీన్ చింతకుంట్ల వెంకన్న వెలుగు శ్రావణ్ మేక వీరన్న కేదాసు రమేష్ మాలోతు రవీందర్ చిధిరాల జ్ఞానేశ్వర్ మంద శంకర్ తండా శ్రీనాథ్ ఆలేటి మహేష్ వీరేందర్ నక్క నాగార్జున బీదర్ రవీంద్రయ్య, రామ్ చంద్రుతదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరం పై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి

### బొజ్జమర్ల గుట్ట లో రహస్యంగా పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను పట్టుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు

### పరారీలో మరొక ఇద్దరు వ్యక్తులు –రూ 11,560/–(అక్షరాల పదకొండు వేల 500 60 రూపాయలు) నగదు, 4 సెల్ ఫోన్లు స్వాధీనం

**పెద్దపల్లి రూరల్ నవంబర్ 10 అక్షరం న్యూస్**



పెద్దపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోనీ తుర్కల మద్దికుంట గ్రామ శివారులోని బొజ్జమర్లగుట్ట స్థలంలో రహస్యంగా డబ్బులు పందెం పెట్టి పేకాట ఆడుతున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు పెద్దపల్లి టాస్క్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రమేష్ బాబు, పెద్ద పల్లి పోలీస్ స్టేషన్ ఎఎస్ఐ రామస్వామి మరియు టాస్క్ ఫోర్స్ సిబ్బందితో కలిసి పేకాట స్థావరం పైన రైడ్ చేసి నలుగురు వ్యక్తులను పట్టుకోగా. వారి వద్ద నుండి 11,560/– రూపాయలు నగదు, నాలుగు మొబైల్ ఫోన్లు, పేక ముక్కలు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

నిందితుల వివరాలులి

1) కల్లెం జితేందర్ రెడ్డి s/o మల్లారెడ్డి r/o కాచాపూర్
2) వట్టు లక్ష్మ నారాయణ s/o రాజయ్య r/o కాచాపూర్
3) ఇప్పలపల్లి రవీందర్ s/o శంకరయ్య r/o చందపల్లి
4) దుగ్గంపూడి రవీందర్ రెడ్డి s/o బాల్ రెడ్డి r/o నిమ్మనపల్లి

లిపరారీలో ఉన్న నిందితుల వివరాలులి

1). సది, వడ్డెర r/o దేవునిపల్లి
2). నాగరాజు, ముదిరాజ్ r/o తుర్కల మద్దికుంట

పట్టుబడిన వ్యక్తులను, స్వాధీనం చేసుకున్న నగదు, సెల్ ఫోన్లు మరియు పెకముక్కలను తదుపరి విచారణ నిమిత్తం పెద్దపల్లి పోలీస్ స్టేషన్ వారికి అప్పగించడం జరిగింది.

## ఆర్య వైశ్య సంఘం (మహాసభ ) జిల్లా కార్యాలయం ప్రారంభోత్సవం...!



### –మహాసభ కార్యాలయం నుప్రారంభించిన జిల్లా అధ్యక్షులు బుసదశరథం మాజీ సెస్ చైర్మన్ అల్లాడి రమేష్.

**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, నవంబర్ – 11 (అక్షరం న్యూస్):**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఆర్య వైశ్య సంఘం జిల్లా కార్యాలయం ను ఆదివారం రోజున జిల్లా అధ్యక్షులు బుస్సా దశరథం తో కలిసి సిరిసిల్ల సెస్ మాజీ చైర్మన్ అల్లాడి రమేష్ ప్రారంభించారు. వేములవాడ లోని మెయిన్ రోడ్ లో కేదారేశ్వర టెంపుల్ దగ్గర ఉన్న జిల్లా మహాసభ కార్యాలయం ను ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, రిబ్బన్ కట్ చేసి ఆఫీస్ ను ప్రారంభించారు. కార్యక్రమం లో భాగంగా జిల్లా అధ్యక్షులు బుస్సా దశరథం మాట్లాడుతూ ఈ నెల 24 వ తేది ఆదివారం రోజు న ప్రమాణ స్వీకారం కార్యక్రమం ఉంటుందని ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పిలుపు నిచ్చారు, అలాగే జిల్లా ఆర్య వైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి గా కొత్తపెల్లి శ్రీనివాస్ ను, జిల్లా కోశాధికారి గా చీకోటి నాగరాజు ను నియమించి వారికి నియామక పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమం లో ప్రముఖ వైద్యులు డాక్టర్ కోటగిరి మనోహర్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ అధ్యక్షులు చీకోటి శ్రీహరి, మాజీ మండల అధ్యక్షులు చీకోటి నరహరి, పట్టణ ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు సిద్ధం శెట్టి వేణు, ఎస్ ఆర్ ఆర్ కె నిత్యన్న సత్రం రినోవేషన్ కమిటీ చైర్మన్ నగుబోతు రవీందర్, కోశాధికారి కటుకం కిషన్, జిల్లా రైస్ మిల్లర్ ల సంఘం అధ్యక్షులు పబ్బ నాగరాజు, సిరిసిల్ల పట్టణ ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు కటుకం సత్తయ్య తో పాటు వేములవాడ, సిరిసిల్ల, బోయినపల్లి, రుద్రంగి, ఎల్లారెడ్డిపేట, ఇల్లంతకుంట మండలాల నుండి పుర ప్రముఖులు, వైశ్య సంఘం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రామగుండం నగరపాలక పరిధిలో కొనసాగుతున్న కుల సర్వే



జ్యోతి నగర్ నవంబర్ 10 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్ లలో ఆదివారం సామాజిక , ఆర్థిక , విద్య , ఉపాధి , రాజకీయ , కుల సర్వే ( సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ) కొనసాగుతోంది. పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) అరుణ సర్వే జరుగుతున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ సర్వే ను విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఎన్యూమరేటర్లు కోరిన వివరాలను తెల్పడంతో పాటు కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులు , రేషన్ కార్డు , ధరణి పాస్ పుస్తకం , మొబైల్ నెంబర్లు అందుబాటులో ఉంచుకొని సహకరించాలని కోరారు. రామగుండం నగర పాలక సంస్థ లోని సుమారు 65వేల ఇళ్లను 446 ఎన్యూమరేషన్ బ్లాకులుగా విభజించి సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సర్వే జరుగుతున్న తీరును పర్యవేక్షించడానికి 51 మంది సూపర్ వైజర్లను నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రామగుండం మండల తహశీల్దార్ కుమార స్వామి , రామగుండం నగర పాలక సంస్థ అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ రాజలింగు , టౌన్ ప్లానింగ్ సూపర్ వైజర్ నవీన్ , రెవెన్యూ ఇన్స్పెక్టర్ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో టిడిపికి పూర్వవైభవం చురుకుగా టీడీపీ సభ్యత్వ నమోదు



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షర న్యూస్ )నవంబరు 10:

తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవం తీసుకురావాలనే లక్ష్యంతో మండలంలోని నిడిగొండ గ్రామంలో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నాయకులు ఆదివారం ప్రారంభించారు. 2024 ను%శీ%డి 2026 వరకు రెండు సంవత్సరాల పాటు ఉండే సభ్యత్వం కోసం నిర్వహించే సభ్యత్వ నమోదు కార్యక్రమంలో కార్యకర్తలు, ప్రజలు చురుకుగా పాల్గొన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు బొక్క రామచంద్రయ్య, ఎడ్ల మల్లేషం, ఉమ్మగోని నర్సయ్య, ఎండి.జహంగీర్, కొంగరి నర్సింగ రావు, మారపాక యాదగిరి, భాస్కర్, లక్ష్మీనారయణ, తానాజీ, శ్రీశైలం, బాలరాజు, ఆఫ్జల్, సుధాకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

## కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాష



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)నవంబరు 10:

వరి ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేసి రైతులకు ఎలాంటి సమస్యలు తలెత్తకు%శీ%డ చూడాలని ధాన్యం కొనుగోలు నిర్వహకులకు కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాష సూచించారు. మండలంలోని కోమల్ల గ్రామంలో ఐకేపి చేపట్టిన ధాన్యం కొనుగోలు కేంద్రంను ఆయన ఆదివారం సందర్శించి కొనుగోలు తీరును పరిశీలించారు. ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లాడుతూ తేమ శాతం వచ్చిన ధాన్యంను కొనుగోలు చేసి అదే రోజు మిల్లులకు చేర్చేటట్లు సత్వర చర్యలు తీసుకోవాలని, రైతుల ఆధార్, బ్యాంకు ఖాతా, టోకెన్ నెంబర్లను తీసుకోవాలని నిర్వహకులకు సూచించారు. అనంతరం గ్రామంలో జరుగుతున్న సమగ్ర కుటుంబ సర్వే తీరును పరిశీలించారు. కలెక్టర్ వెంట స్పెషల్ ఆఫీసర్ వెంకటరమణ, తహసీల్దార్ మోహిన్ ముల్తబ, ఎంపీడీవో గార్లపాటి శ్రీనివాసులు, ఎంపివో వెంకటేశ్వర్లు, ఏపీఎం సారయ్య ఉన్నారు.

# ఎన్టిపిసి స్థాపించి 50 సంవత్సరాల సందర్భంగా మార్నింగ్ వాక్



జ్యోతి నగర్ నవంబర్ 10 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఎన్టీపీసీ మహారత్న కంపెనీ 50 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం ఎన్టిపిసి టౌన్షిప్ లో ఏర్పాటుచేసిన మార్నింగ్ వాక్ కార్యక్రమంలో అలోకనాథ్ త్రిపాటి, జిఎం ఆపరేషన్ సింగరాయ తో పాటు అన్ని యూనియన్ నాయకులు, అధికారులు అధికారులు, రిటైర్డ్ ఉద్యోగులు మహిళలు, పిల్లలు ఉత్సాహంగా పాల్గొని ఎన్ టి పి సి ప్రతిష్ట మరింత పెరిగేలా నినాదాలతో హోరెత్తించారు. టౌన్షిప్లోని మహాత్మా గాంధీ స్టేడియం నుంచి వివిధ క్వాలనీ లో తిరుగుతూ షాపింగ్ సెంటర్ వద్ద ఈ ప్రభాత నడక ముగిసింది ఈ కార్యక్రమంలో హెచ్ఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ ఉపేందర్ అశోక్ రెడ్డి సాంబమూర్తి వివిధ పార్టీల యూనియన్ల నాయకులు పాల్గొన్నారు.

# ఆజాద్ అధికార్ సేన పార్టీలో చేరిన మాజీ సింగరేణి ఉద్యోగి టిఆర్ఎస్ అనుబంధ సంఘం టీబీజీకేఎస్ పిట్ సెక్రటరీ



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ 10 నవంబర్/ అక్షరం న్యూస్:

తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం పిట్ సెక్రటరీగా పనిచేసిన మధుర దాస్ రెడ్డి నేడు ఆజాద్ అధికార్ సేన తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవి బాధ్యతలు చేపట్టారు. జాతీయ నాయకుల ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు అభయ్ దీప్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పార్టీ కార్యచరణ, ప్రజల్లోకి పార్టీని విస్తరింప చేయడం, తెలంగాణలో రాష్ట్ర పార్టీ కార్యాలయం ఏర్పాటుకు సంబంధించి పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధుర దాస్ రెడ్డి మాట్లాడుతూ.తనపై నమ్మకంతో పార్టీ బాధ్యతలను అప్పజెప్పినటువంటి జాతీయ అధ్యక్షులు మాజీ ఐపీఎస్ అమితాబ్ ఠాకూర్ గారికి మరియు జాతీయ ప్రధాన కార్యదర్శి మధురేంద్ర సింగ్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఆజాద్ అధికార్ సేన పార్టీ విస్తరణలో భాగంగా కృషి చేస్తానని, పార్టీ నియమ నిబంధనలకు కట్టుబడి పార్టీ ఆదేశానుసారం పనిచేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇన్చార్జి బోడికల ప్రేమ్ దయాల్ మరియు ఎండి సద్దాం హుస్సేన్, సతీష్ కుమార్ పాల్గొన్నారు.

# ఎన్టిపిసిలో 2400 మెగావాట్ల మూడు యూనిట్ల నిర్మాణంపై కుల ఆలోచించాలి

### ఇప్పటికే కాలుష్యంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు... ప్రజాభిప్రాయ సేకరణను అడ్డుకోండి.... సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ



జ్యోతి నగర్ నవంబర్ 10 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

దేశానికి వెలుగులు అందిస్తున్న ఎన్ టి పి సి రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో రోగాలను అందిస్తుందని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి కె రాజన్న విమర్శించారు. ఇప్పటికే 42 థర్మల్ విద్యుత్తు ఉత్పత్తి చేస్తున్న రామగుండంలో ప్రజలు కార్బన్ మోనాక్సైడ్ లాంటివి విశతుల్య వాయువులు పిలిచి రోగాల బారిన పడుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇక్కడ పర్యావరణం పూర్తిగా కలుషితం అయిపోయిందని, ఇక్కడ గాలి నీరు కాలుష్యం వల్ల వేలాది మంది ప్రజలు నిరంతరం అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని అన్నారు. ఇలాంటి తరుణంలో మరో మూడు యూనిట్లకు ప్రజాభిప్రాయ సేకరణ చేయడం అన్యాయమని దీని ప్రజలు అడ్డుకోవాలని అన్నారు. ఇక్కడ ప్రాజెక్టులు వచ్చినప్పటికీ నిరుద్యోగం మాత్రం అలాగే ఉందని స్థానికులకు ఉద్యోగ అవకాశాలు దక్కకుండా పోయాయని అన్నారు. ఈనెల 29న కాలుష్య నియంత్రణ మండలి నిర్వహించే ప్రజాభిప్రాయ సేకరణలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని తమ నిరసన తెలియజేయాలని అన్నారు. మరో 2400 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి ఇక్కడ జరిగితే ఇక ఈ ప్రాంతం కలుస్తామవుతుందో అందరూ గుర్తించాలని కోరారు., దేశంలో లోని రాష్ట్రాలన్నీ థర్మ ల్ ప్రాజెక్టుల్ని ఏ ఒక్క రాష్ట్రం కూడా ఒప్పుకోవడం లేదు. రాష్ట్ర ప్రభుత్వాలు మరియు ప్రజలు అన్ని రాష్ట్రాలలో వ్యతిరేకిస్తున్నారు.మెగావాట్ల విద్యుత్తు ప్రాజెక్టు ఉండడం చేత వాతావరణ కాలుష్యం పర్యావరణం దెబ్బతింటున్నాయి పారిశ్రామిక ప్రాంత ప్రజలందరూ అనారోగ్యాలతో జీవిస్తున్నారు ఇంత కాలుష్యం వెలుబడుతున్నప్పటికీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు (కాలుష్య నివారణ మండలి) కానీ, ఎన్టీపీసీ యాజమాన్యం కానీ దీనిని నివారించే చర్యలు ఎక్కడా చేపట్టడం లేదు ఇప్పటికే ఈ ప్రాంత ప్రజలు అనేక రకాల వ్యాధులతో టీ బి హస్తమా బిపి షుగర్ క్యాన్సర్ శ్వాసకోశ ఇతరత్ర వ్యాధులతో బాధపడుతున్నారు ఇటువంటి పరిస్థితిలో కేంద్ర ప్రభుత్వం, ఎన్టీపీసీ యాజమాన్యం కొత్త థర్మల్ ప్రాజెక్టు విషయం లో పునరాలోచన చేయాలని కోరుతున్నాం. ఇప్పటికీ తెలంగాణ స్టేజి వన్ 1600 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అందుబాటులోకి వచ్చిన్నప్పటికీ భూ నిర్వాసితులకు గాని కాంట్రాక్టు కార్మికుల పిల్లలకు గానీ స్థానిక నిరుద్యోగులకు గానీ యాజమాన్యం ఉపాధి అవకాశాలు కల్పించలేకపోతుంది, ప్రస్తుతం 400 మంది భూనిర్వాసిత బాధితులు ఉన్నారు వారికి వయోపరిమితి దాటిపోయినప్పటికీ వారి కుటుంబానికి ఎలాంటి ఉపాధి అవకాశాలు లేవు, రామగుండం ఎన్టీపీసీ ప్రాజెక్టులో కొంతమంది కాంట్రాక్టర్లు తక్కువ కొటేషన్ తో టెండర్లు దక్కించుకొని ఒక్కో కాంట్రాక్టు ఉద్యోగానికి లక్షల రూపాయలు డబ్బులు తీసుకుని పనిలో పెట్టుకుంటున్నారు. ఈ విషయంలో ఎన్టీపీసీ యాజమాన్యానికి తెలిసినా కూడా నివారించడంలో పూర్తి విఫలమైంది కాంట్రాక్టర్లు మారిన ప్రతిసారి కార్మికులను తొలగించి కొత్త వ్యక్తుల దగ్గర డబ్బులు తీసుకొని పనిలో పెట్టుకునే పరిస్థితి నెలకొంది ఎన్టీపీసీ లో జరుగుతున్న కుంభకోణం రామగుండం ఎరువుల కర్మగారం కన్నా మించి జరుగుతున్నది ఈ విషయాలన్నిటి పైన యాజమాన్యం స్పందించి వెంటనే నివారించాలని, ఇకపై %చీూజ% ప్రాజెక్టు లో కాంట్రాక్టు ఉద్యోగాలు స్తానిక నిరుద్యోగులకు, భూనిర్వాసితుల పిల్లలకు, కాంట్రాక్టు కార్మికుల పిల్లలకు పారద ర్శకంగా ఇంటర్వ్యూ నిర్వహించి ఎలాంటి అవకతవకలకు తావులేకుండా కాంట్రాక్టు ఉద్యోగాలు కల్పించాలని న్యూడెమోక్రసీ, మరియూ ఐఎఫ్టియు డిమాండ్ చేస్తుంది.అలాగే కొత్తగా వస్తున్నటువంటి థర్మల్ ప్రాజెక్టు 2400, మెగావాట్ల వందల థర్మల్ ప్రాజెక్టు విషయం లో ఎన్టిపిసి కాంట్రాక్టు కార్మికుల విషయంలో జరుగుతున్న అవినీతికి వ్యతిరేకంగా ప్రజలు స్తానిక నిరుద్యోగులు, ట్రేడ్ యూనియన్లు, రాజకీయ ప్రజాస్వామిక వాదులు, అందరూ కలిసి పోరాటాలకు సిద్ధం కావాలని కోరుతున్నాం అని అన్నారు. ఈ సమావేశంలో న్యూ డెమోక్రసీ నాయకులు చిలక శంకర్ బి బుచ్చన్న రాయమల్లు వసంత్ బి కొమురయ్య మండే రమేష్ పాల్గొన్నారు

# బీఎస్పీ పాల్వంచ పట్టణ అధ్యక్షుడు కోళ్ళపూడి ప్రవీణ్ కుమార్ సస్పెన్షన్

### పాల్వంచ బీఎస్పీ పార్టీ నూతన అధ్యక్షుడుగా జెట్టి ఆనందరావు నియామకం.బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున్ రావు.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ పాల్వంచ/ 10 నవంబర్/ అక్షరం న్యూస్ :

బహుజన్ సమాజ్ పార్టీ పాల్వంచ పట్టణ అధ్యక్షుడుగా భాద్యతలు నిర్వహిస్తున్న కోళ్ళపూడి ప్రవీణ్ కుమార్ ను పార్టీ భాద్యతలు,పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు,నూతనంగా పట్టణంలోని గోవర్ధనగిరి కాలనీకి చెందిన జెట్టి ఆనందరావును పట్టణ అధ్యక్షుడుగా నియమిస్తున్నట్లు ఆపార్టీ జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున రావు తెలిపారు.ఆదివారం పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహనీయుల త్యాగాల పునాదుల మీద ఏర్పడ్డ పార్టీ,ఎంతోమంది మహనీయులు వారి వైవాహిక జీవితాన్ని,కుటుంబాలను త్యాగం చేసుకుంటే ఈరోజున మనం ఇలా జీవిస్తున్నమని,భారత రాజ్యాంగమే ఎన్నికల మ్యానిఫెస్టో గా ఉన్న బహుజన్ సమాజ్ పార్టీలో క్రమశిక్షణ అనేది చాలా ముఖ్యమని అటువంటి క్రమశిక్షణను ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతందన్నారు.పట్టణ అధ్యక్షుడుగా భాద్యతలు నిర్వహించిన ప్రవీణ్ కుమార్ పార్టీ కార్యక్రమాలకు సమయం ఇవ్వడం లేదని,ఇప్పటివరకు కమిటీల నిర్మాణం చేయలేదని,పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించలేదని సభ్యత్వ నమోదు తేది నిన్నటితో ముగిసినందున అతను పార్టీ సభ్యత్వం కూడా తీసుకొనందున పార్టీ నుండి,పార్టీ బాధ్యతల నుండి బహిష్కరించడం జరిగిందని,ప్రభుత్వ వ్యాయామ ఉపాధ్యాయుడిగా భాద్యతలు నిర్వహించి రిటైర్ అయిన జెట్టి ఆనందరావును నియమించడం జరిగిందని తెలిపారు.ఈకార్యక్రమంలో ఈసం మురళి,తేజ,కమల్,అంకుష్ తదితరులు పాల్గొన్నారు.

# జహీరాబాద్ ప్రాంత వాసికి ప్రతిభ పురస్కారం



సంగారెడ్డి / జహీరాబాద్ / నవంబర్ 10 / అక్షరం న్యూస్

ఆది కవి నన్నయ్య విశ్వవిద్యాలయం తెలుగు శాఖ మరియు శ్రీశ్రీ కళా వేదిక సంయుక్త నిర్వహణ లో రాజమహేంద్రవరం విశ్వవిద్యాలయ సెమినార్ హాలు లో జాతీయ శత కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ కవి సమ్మేళనానికి మన జహీరాబాద్ నియోజకవర్గ ము,ఝరాసంగం,సంగం కె గ్రామానికి చెందిన ప్రముఖ కవి,రచయిత డా.పెద్దగొల్ల నారాయణ పాల్గొని తన కవిత " విలువలను కోల్పోతున్నాము" నే శీర్షిక న తన కవిత గానం చేశారు. ఇది వరకే 192 అవార్డు లు తెలుగు సాహిత్యం లో అందుకున్నారు. ఈ విశ్వవిద్యాలయం ప్రతిభ పురస్కారం తో 193 అవార్డు కు చేరుకుంది. తెలుగు సాహిత్యం పై మక్కువతో తాను 7 వ తరగతి నుండే శ్రీశ్రీ సాహిత్యం, డా.రావూరి భరద్వాజ సాహిత్యం, డా.సి.నారాయణరెడ్డి సాహిత్యం తో సాహిత్య రచనలోకి అడుగు పెట్టి ఎన్నో వందల కథలు,రెండు వేల కవితలు,మంచి మాటలు, పరిశోధన వ్యాసాలు,40 పుస్తకాలు ,4 గు నవలలు,చిన్న చిన్న పిల్లల కథలు,పాటలు,గేయాలు రాసారు.సాహిత్యం పై మక్కువతో నిత్యం మంచి పుస్తకాలు చదవడం అలవాటు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ఉప కులపతి ఆచార్య వై.శ్రీనివాసరావు కవులనుద్దేశించి కవుల రచనలతో సమాజం లోని రుగ్మతలను, అసమానతలను తొలగించాలని ,నిత్యం మంచి రచనలను చేసి మంచిని పోషించాలని, యువతను మంచి మార్గం లో నడపడం కోసం మంచి కథలు ,రచనలు చేపట్టాలని కొనియాడారు. పాల్గొన్న అందరూ కవులకు ,రచయిత లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా,ముంబై నుండి సుమారు 150 మంది కవులు,రచయిత లు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జ్యోతిర్మయి, తెలుగు సంచాలకులు డా.తర్లపాటి సత్యనారాయణ, విశ్వవిద్యాలయం రిజిస్టర్ డా.సుధాకర్ , శ్రీ శ్రీ కళా వేదిక అధ్యక్షుడు డా.కత్తిమండ ప్రతాప్ , సంచాలకులు రామవతి, సంపత్, నిర్వహణ సభ్యులు, కవులు,రచయిత లు,విశ్వవిద్యాలయ తెలుగు విద్యార్థులు పాల్గొన్నారు.

# కంటైనర్‌లో కార్లు దగ్ధం ...

## ముంబై నుంచి హైదరాబాద్ కు వస్తుండగా వాహనంలో మంటలు

### రూ 2కోట్ల విలువైన కార్లు దగ్ధం-సాంకేతిక సమస్య వల్ల ప్రమాదం.....



**సంగారెడ్డి / జహీరాబాద్ / నవంబర్ 10 / అక్షరం న్యూస్ : -**
జహీరాబాద్ జాతీయ రహదారి 65 పై జహీరాబాద్ బైపాస్ రోడ్డులో భారీ అగ్నిప్రమాదం జరిగింది. రూ. 2 కోట్ల విలువైన కార్లు మంటల్లో కాలి బూడిదయ్యాయి. సాంకేతిక సమస్య వల్ల ప్రమాదం జరిగినట్లు అనుమానిస్తున్నారు. ముంబాయి నుంచి హైదరాబాద్ వైపు కంటైనర్ లో 8 కార్లు లోడుతో వెళ్తుండగా వాహనం అగ్ని ప్రమాదానికి గురైంది. ఇందులోని టాటా కంపెనీకి చెందిన 8 నెక్సన్ అగ్నికాహుతయ్యాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మంటలు ఆర్పివేశారు.

# శ్రీ కేతకి సంగమేశ్వర దేవస్థానంలో కీర్తక మాస ఉత్సవాలు

**సంగారెడ్డి / జహీరాబాద్ / ఝరాసంగం / నవంబర్ 10 /అక్షరం న్యూస్**



శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి దేవస్థానము శ్రీ కేతకిశ్రీ కార్తీక మాస కళ్యాణం ఉత్సవం దీపారాధన గంగా హారతి స్వస్తి శ్రీ క్రోధి నామ సంవత్సర దృక్యం కార్తిక మాస శుక్లవక్ష పౌర్ణమి శుక్రవారం తేది 15 / 11 / 2024 రోజు శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి దేవస్థానంలో ఉదయం 11:45 నిమిషాలు స్వామివార్ల కళ్యాణ మహొత్సవము మరియు సాయంత్రం 6:05 నిమిషాలకు గుండంలో దీపారాధన గంగా హారతి మహొత్సవ కార్యక్రమంలో అత్యంత వైభవంగా నిర్వహించబడును ఇట్టి కార్యక్రమంలో సమస్త భక్తులంతా పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించి శ్రీ స్వామివారి కృపకు పాత్రులు కాగలరు ఆలయ ప్రాంగణంలో దీప ఆరాధన మంగళహారతి నిర్వహించబడుతుందని కార్య నిర్వహణ అధికారి యు శశిధర్ అర్చక బృందం ఆలయ సిబ్బంది ఒక ప్రకటనలో తెలిపారు.

# విపశ్యన అంతర్జాతీయ ధ్యాన కేంద్రంలో ధ్యాన శిక్షణ శిబిరాలులి



**సంగారెడ్డి / జహీరాబాద్ / నవంబర్ 10 / అక్షరం న్యూస్**
సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం లోని విపశ్యన అంతర్జాతీయ ధ్యాన కేంద్రంలో ధ్యాన శిక్షణ శిబిరాలు నిర్వహించడం జరుగుతుంది. విద్యార్థుల కొరకు ఆనపాన ధ్యానం శిబిరము నిర్వహించడం జరుగుతుందని రిటైర్డ్ ఏఈ అంజయ్య తెలిపారు. ఆదివారం జహీరాబాద్ పట్టణ కేంద్రంలోని ఆర్ఎల్ఆర్ పాఠశాల ఆవరణలో పిల్లల పండుగ కార్యక్రమంలో పాల్గొని ఆయన విద్యార్థులకు ధ్యాన శిక్షణ ద్వారా విద్యార్థులకు లభించే లాభాలపై అవగాహన కల్పించారు. ధ్యానం ద్వారా నైతిక విలువలు పెరుగుతాయని ఏకగ్రత జ్ఞాపకశక్తి పెరుగుతుంది అన్నారు. పరీక్షలు అంటే భయం తొలగిపోతుందని తమ పట్ల తల్లిదండ్రుల పట్ల సమాజం పట్ల సానుకూల ధోరణి పెరుగుతుందన్నారు. ఈ సాధన విధానం శాస్త్రీయమైనదని అందరికీ ఆమోదయోగంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో విజయలక్ష్మి, రామ్ చందర్ బండారి, తదితరులు పాల్గొన్నారు.

# యాచకులకు భోజన ప్యాకెట్లు అందించిన పెరుగు ప్రసాద్..





**ఖమ్మం/తల్లాడ నవంబర్ 10 (అక్షరంన్యూస్)**
జిల్లాలో రోడ్ల వెంట తిరుగుతున్న యాచకులకు తల్లాడ మండలంలోని మంగాపురం ప్రధాన రహదారి పక్కన ఉన్న ఆంటోనీ స్టూడియో అధినేత పెరుగు ప్రసాద్ యాదవ్ భోజన ప్యాకెట్లను పంపిణీ చేశారు. తన కారులో భోజన ప్యాకెట్లను ఉంచి రోడ్ల వెంట ప్రయాణించే యాచకులకు భోజనం ప్యాకెట్లు అందించారు. తల్లాడ నుండి ఖమ్మం వరకు వెళ్లి ప్రధాన రహదారి వెంట ఉన్న బిచ్చగాళ్లకు వాటిని అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ తన సొంత ఖర్చులతో ప్రతి శనివారం యాచకులకు ఇలా భోజనం అందిస్తానని పేర్కొన్నారు. తాను ఆ ఒక్క రోజు ఉపవాసం ఉండి యాచకులందరికీ భోజనం అందించిన అనంతరం ఉపవాసం విడుస్తానని పేర్కొన్నారు. యాచకులు దేవుళ్ళతో సమానమని, మానవసేవే మాధవసేవగా భావించి ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వెల్లడించారు.

# వీరయ్య కుటుంబానికి అండగా..

## మల్లారం పోలీసులు ...రూ25వేల ఆర్థిక సాయం..



**ఖమ్మం/తల్లాడ నవంబర్ 10 (అక్షరంన్యూస్)**
తల్లాడ మండల పరిధిలోని మల్లారం గ్రామానికి చెందిన అద్దంకి వీరయ్య కుటుంబానికి మల్లారం పోలీసులు అండగా నిలిచారు. ఆదివారం ఆ కుటుంబానికి రూ. 25వేలు ఆర్థిక సాయం చేసి దాతృత్వాన్ని చాటుకున్నారు. వీరయ్య బిల్డింగ్ నిర్మాణ కార్మికుడిగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఇటీవల ఓ గోడను కూల్చే క్రమంలో ఇటుకలు తన రెండు కాళ్లపై పడటంతో కాళ్లు విరిగాయి. దీంతో కుటుంబ పోషణతోపాటు వైద్య ఖర్చులకు ఇబ్బంది పడుతుండగా విషయం తెలుసుకున్న మల్లారం పోలీసులు వైద్య ఖర్చుల నిమిత్తం రూ25వేలు వీరయ్య భార్యకు అందించి, అండగా ఉంటామని భరోసా నిచ్చారు. విధినిర్వణలో ప్రజలకు రక్షణ కల్పించడంతో పాటు పుట్టిన ఊరిలో ఆర్థికంగా చితికిపోయిన కుటుంబాలకు అండగా నిలుస్తున్నందుకు గ్రామ పెద్దలు, గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో మల్లారం కానిస్టేబుల్స్ ప్రసాద్, విష్ణు, రాంప్రసాద్, గోపాలరావు, సైదులు, ముత్యాలరావు, శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

# క్రోని క్యాపిటలిస్టుల నుంచి జార్కండ్‌ను రక్షించండి..

## ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించండి, ప్రజాస్వామ్యాన్ని కాపాడండి...

## జార్కండ్ ఎలక్షన్ ఇంచార్జ్ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు పిలుపునిచ్చారు.



**ఖమ్మం/తల్లాడ నవంబర్ 10 (అక్షరంన్యూస్)**
జార?ండ్ రాష్ట్రాన్ని అదాని,అంబానీ వంటి కొద్దిమంది క్రోని క్యాపిటలిస్టుల నుంచి విముక్తి చేయాలని, తద్వారా ప్రజాస్వామ్యాన్ని రక్షించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జార్కండ్ ఎలక్షన్ ఇంచార్జ్ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు పిలుపునిచ్చారు. రాంఘర్ నియోజకవర్గంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ బూత్ లెవల్ మీటింగ్‌లో ఆయన పాల్గొని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన బీపీ నాయక్ దంపతులు..

**ఖమ్మం/ వైరా నవంబర్ 10 (అక్షరంన్యూస్)**
బోనకల్: స్థానిక మండల కేంద్రంలో ఆదివారం జరిగిన పలు వివాహ కార్యక్రమాల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బీపీ నాయక్. ఉదయంశ్రీ సాయిబాబా కళ్యాణ మండపం నందు జక్కుల కృష్ణ సాయి, బిందు శ్రీ నూతన వధూవరులను బీపీ నాయక్ కుటుంబ సమేతంగా ఆశీర్వదించారు. మధ్యాహ్నం బీపీ నాయక్ ఆత్మీయ సోదరుడు, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ మరీదు గురుదత్తు, లీనా రాయ్ ల వివాహ కార్యక్రమానికి బీపీ నాయక్ దంపతులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి, కొత్త జీవితాన్ని ప్రారంభించి, జీవితాంతం ప్రేమతో ఆనందమయంగా ఉండాలని శుభాభినందనలు అందజేశారు.



# ఖమ్మం జిల్లా రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు గా దొడ్డా వరప్రసాద రావు..

**ఖమ్మం/ తల్లాడ నవంబర్ 10 (అక్షరంన్యూస్)**




తెలంగాణ ఖమ్మం జిల్లా శాఖ కౌన్సిల్ సమావేశంలో 2024 .25 సంవత్సరానికి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఖమ్మంలో జరిగిన సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సదానంద గౌడ్ కార్య వర్గాన్ని ప్రకటించారు .అధ్యక్షులుగా దొడ్డ వరప్రసాదరావు అసోసియేట్ అధ్యక్షుడిగా గోపాలరావు బానోత్ రాము ఉపాధ్యక్షులుగా చిరంజీవి జానకిరాణి %జు%. శ్రీకాంత్ మాలిని సముద్రాల జగదీష్ ప్రసాద్ జలగం బోనాల వెంకటేశ్వరరావు ప్రధాన కార్యదర్శి షేక్ కరామత్ అతి అదనపు ప్రధాన కార్యదర్శులుగా ఎన్ అరుణాకర్ రావు సైదా కార్యదర్శులుగా సిహెచ్ ఐజాక్ నరేందర్ శైలజ జల్లా కోటయ్య మక్బుల్ ఖాన్ ఆర్థిక కార్యదర్శిగా కే శ్రీధర్ బాబు కమిటీ సభ్యులు సైదులు అబ్దుల్ జానీ మహిళా కార్యదర్శి వనజ కుమారి సహాయ కార్యదర్శి సావిత్రిని సదానంద గౌడ్ ఖమ్మంలో ప్రకటించారు ఈ సందర్భంగా సదానంద గౌడ్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి లోకి ప్రవేశించి అధ్యక్షునిగా ఎన్నికైన దొడ్డ వరప్రసాదరావు జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేశారని 1996లో ఉపాధ్యాయ వృత్తి లోకి ప్రవేశించి ప్రస్తుతం వైరా మండల ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్నారని వరప్రసాదరావు ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో ముందు ఉండటమే కాక సర్వీస్ రూల్స్ విషయంలో ఉపాధ్యాయులకు అత్యంత సహకారాలు అందించారని తెలిపారు రాష్ట్ర సివిల్ సర్వీస్ జాయింట్ కౌన్సిల్లో శాశ్వత సభ్యత్వం కలిగిన సంఘానికి వైరా ప్రాంతం నుండి అధ్యక్ష బాధ్యతలు స్వీకరించటం 77 సంవత్సరాల్లో ఇదే మొదటి సారి అని సదానంద గౌడ్ తెలిపారు అనంతరం వరప్రసాదరావును అధ్యక్ష బాధ్యతలు పొందిన సోదర సంఘ నేతలను ఆయన అభినందనలు తెలియజేశారు.

# శివాలయాల్లో..అన్నప్రసాద కార్యక్రమం..దానాలు ఉపవాసాలు...



ఖమ్మం/ వైరా నవంబర్ 10 (అక్షరంన్యూస్)
కార్తీక్ మాసంలో శ్రవణా నక్షత్రం శనివారం రోజున కోటి సోమవారం గా భక్తులు శివాలయాల్లో ఘనంగా పూజలు నిర్వహించారు. తెల్లవారుజామునే లేచి 365 ఒత్తులతో దీపాలు వెలిగించారు. ఈరోజు దీపాలు వెలిగిస్తే కోటి సోమవారాలు వెలిగించినట్లు ఉంటుందని భక్తులు అత్యంత శ్రద్ధతో పూజలు నిర్వహించారు . మహిళలు దానాలు ఉపవాసాలుచేసి శివాలయాల్లో దర్శించుకున్నారు. కార్తీక మాసంలో వచ్చే శ్రవణా నక్షత్రంలో అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహిస్తే ఈరోజు కోటి రేట్లు ఎక్కువ పుణ్యఫలితాన్ని ఇస్తాయని భక్తులకు జన్మజన్మల పుణ్యంలభిస్తుందని అర్చకులు వివరించారు. మహిళలు శ్రీ కోదండ రామాలయంలో దీపోత్సవం తిలకించి దీపాలు వెలిగించారు. అనంతరం వైరా లోని పాత బస్టాండ్ సెంటర్లోవందమందికి అన్న ప్రసాద కార్యక్రమాన్ని యన్నం నాగేంద్రరావు మాణిక్యమ్మ దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించారు. అన్న ప్రసాద కార్యక్రమంలో ఐదవ వార్డ్ కౌన్సిలర్ మాదినేని సునీత, మాదినేని నాగరాణి, లక్ష్మణరావు దంపతులు మాదినేని నాగమణి యన్నం సావిత్రమ్మ మిట్టపల్లి మహాలక్ష్మి వజీనేపల్లి సునీత పుప్పాల అనంతరామయ్య మాదినేని కిషోర్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



## ఘనంగా డివైఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం




నవంబర్ 10(అక్షరంన్యూస్)

చిట్యాల మండలం వెలిమినేడు. పిట్టంపల్లి గ్రామాలలో శనివారం రాత్రి డివైఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆ సంఘం నాయకులు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ఏర్పాటు చేసిన డీవైఎఫ్ ఐ జెండాలను ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్ల%శీ% మహేష్ ఎగురవేసి భగత్ సింగ్ చిత్రపటాలకు నివాళు లర్పించారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను ప్రభుత్వాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో బ్యాక్ లాక్ ఉద్యోగాలను భర్తీ చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల కార్యదర్శి వడ్డెగాని మహేష్. నాయకులు మెట్టు నర్సింహ్మా, మెట్టు పరమేష్, దేశగాని నర్సింహ్మా. ఆదేపు రమేష్, గడ్డం నర్సిరెడ్డి, ఆర్రూరీ నర్సింహ్మా, ఎరుకొండ బసవయ్య, బాతరాజు గోపాల్, కూరాకుల బాలు, గోలి సాయికిరణ్ పాల్గొన్నారు.

## బియ్యం అందజేత.



నవంబర్ 10(అక్షరంన్యూస్)

చిట్యాల మున్సిపాలిటిలోని రెండో వార్డుకు చెందిన దండిగ నర్సింహ్మాకు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక చేతిని తొలగించారు. దీంతో ఆతన్ని ఆదివారం ఆ వార్డు బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ కోనేటి ఎల్లయ్య పరామర్శించారు. ఆతనికి యాభై కేజీల బియ్యంను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు ఆగు అశోక్, ఇరగదిండ్ల గణేష్, మేకల బిక్షం. ఉండ్రాతి రాజు, బెక్కంటి నరేష్, ప్రసాద్ పాల్గొన్నారు.

## నేతన్న కుటుంబానికి కేటీఆర్ భరోసా..

### పిల్లల చదువుకయ్యే ఖర్చు మొత్తం భరిస్తానని హామీ



నవంబర్ 10(అక్షరంన్యూస్)

సిరిసిల్లలో అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న నేతన్న బైరి అమర్ దంపతుల కుటుంబసభ్యులను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించారు. ఆదివారం సాయంత్రం సిరిసిల్లకు చేరుకున్న కేటీఆర్.. వెంకంపేటలోని భైరి అమర్– స్రవంతి కుటుంబసభ్యులను ఓదార్చారు. వారి పిల్లల చదువుకు అయ్యే ఖర్చు మొత్తం తానే భరిస్తానని హామీ ఇచ్చారు. అలాగే ముగ్గురు పిల్లలకు ఒక్కొక్కరికి రూ.2లక్షల చొప్పున డిపాజిట్ చేయిస్తానని తెలిపారు. ధైర్యంగా ఉండాలని.. బాగా చదువుకోవాలని ఈ సందర్భంగా భైరి అమర్ పిల్లలకు కేటీఆర్ సూచించారు.

అమర్ పిల్లలకు ప్రభుత్వం తరఫున అన్ని రకాల సహాయ సహకారాలు అందించాలని చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో ఫోన్‌లో తెలిపారు. బాధిత కుటుంబానికి 10 లక్షల రూపాయల వరకు పరిహారాన్ని అందించవలసిందిగా కోరారు. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. సిరిసిల్లలో ఇప్పటివరకు 20 మంది నేతన్నలు ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పొడిచిన వెన్నుపోటు వల్ల మాత్రమే నేతన్నల ఆత్మహత్యల పరంపర కొనసాగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఇచ్చిన హామీలన్నిటిని నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

సిరిసిల్ల నుంచి తాను ఎమ్మెల్యేగా ఉండటం కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇబ్బంది కలిగితే తక్షణమే రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉన్నానని కేటీఆర్ తెలిపారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమను సంక్షోభంలోకి నెట్టే విధంగా కక్ష పెట్టడం ప్రభుత్వానికి మంచిది కాదని హితవు పలికారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకుని మానవత్వంతో స్పందించాలని కోరారు. సిరిసిల్లకు న్యాయం చేసేదాకా ఈ ప్రభుత్వాన్ని వదిలిపెట్టమని స్పష్టం చేశారు. ఎమ్మెల్యేగా సిరిసిల్లలో ఒక కుటుంబాన్ని లేదా కొన్ని కుటుంబాలను మాత్రమే నేను ఆదుకోగలుగుతానని అన్ని కుటుంబాలను ప్రభుత్వమే ఆదుకోవాలని అన్నారు.

# కార్తీకమాసం లో ఈ నియమాలు పాటించండి

**శివ కేశవుల అనుగ్రహం పొందండి.........!!**

**ప్రముఖ జ్యోతిష్యులు కలకోట వేణు**



నవంబర్ 10(అక్షరంన్యూస్)

సంవత్సరంలో ఎనిమిదవ నెల అయినటువంటిది కార్తీకంలో శివ కేశవులకు విశేష పూజలు జరుపుతారు. ఆ వాసనకి స్తోత్రపారాయణకే దేవత అనుగ్రహానికి ఈ నెలకు మించిన వంటి అనుకూల సమయం లేదని ప్రాచీనకాలం నుంచి ఉన్న విశ్వాసం.

ఈ నెలలో ప్రత్యేకమైన విషయాలు

స్నానము

దీపము

సూర్యనమ సూర్య నమస్కా

గోవులను పూజించడం

తులసి ఆరాధన

ఉసిరిక దానం

సత్యనారాయణ వ్రతములు

వనభోజనాలు

స్నానం ఎందుకు ?

ప్రతిరోజూ ప్రతి నెలా చేస్తున్న స్నానం కంటే కార్తీకమాసంలో చేసే స్నానాన్ని ఒక విశేషం ఉంది.

ఈ మాసంలో సూర్యోదయానికి ముందు లేచి స్నానం చేయడం చెబుతారు. ఒకవేళ సోనియా దయ్యం తర్వాత స్నానం చేస్తే అది రోగాలకు కారణమవుతుంది ప్రతీతి.

ఈ మాసానికి కౌముది మాసం అని కూడా మరొక పేరు ఉన్నది, వర్షాలు కురిసిన ప్రభావం ఉండడంచేత వాతావరణం లో జన్మించిన బ్యాక్టీరియా వంటివి తొలగడానికి సమయం పడుతుంది. పూర్వకాల సంప్రదాయం ప్రకారం సమీపంలో ఉన్న నదికి వెళ్లి పారుతున్న నీళ్లలో స్నానం చేయడం వలన శరీరానికి ఉండే అనేకమైన చర్మరోగాలు తొలగించబడతాయి. అంతేకాకుండా శరీరంలో ఎముకలు మొదలైనవి గట్టిపడతాయి. సంప్రదాయంగా కొనసాగుతూ వచ్చింది. దానినే కార్తీక స్నానం అని చెప్పారు.

### కార్తీక దీపం .........

ఈ మాసంలో ఉండేటువంటి దీపాలు రెండు రకాలు ఒకటి కార్తీక దీపం, 2 ఆకాశదీపం. కార్తీక దీపం సాయంకాల సమయంలో భారత వదిలిపెట్టడం లేదా సాయంకాల సమయంలో ఇంటి వాకిట్లో దీపాలతో అలంకారం చేయడం వంటిది.

### కార్తీక దీప లక్షణాలు.........

కార్తీక దీపంలో గానీ మరే దీపంలోనైనా ఒక వత్తి వేయడం సాంప్రదాయం కాదు. అది మరణానంతరం పార్థివదేహానికి తల భాగంలో పెట్టడం వంటి దీపంలో మాత్రమే వేస్తారు. కార్తీక దీపంలో రెండు వత్తులు కలిపి రెండు రెండుగా వేయడం లేదా మూడు వంతులు కలిపి ఒకటిగా వేయడం విశేషం. దీనికోసం పత్తి, తామర నార, అరటినార వంటి వాటిని వినియోగించడం జరుగుతుంది. కార్తీకంలో దీపదానానికి విశేషం. కార్తీకంలో ఒక సారి దీప దానం చేసిన వారికి సంవత్సరం కలుగుతుంది . అందుకని కార్తీకమాసం నెలంతా కూడా దానాలు చేస్తు ఉంటారు.

### సూర్య నమస్కారము .......

ఆరోగ్యం భాస్కరాధిచ్ఛేత్ ఆదిత్య హృదయం వంటి స్తోత్రాలు పారాయణ చేయడం సూర్యనమస్కారాలు చేయడం వంటిది ఆరోగ్యంగా ఉండటానికి అనారోగ్యాన్ని పోగొట్టడానికి సూర్యోపాసన విశేషంగా చెబుతారు. సమంత సూర్య సంబంధించి నమస్కారాలు వేద మంత్రాలలోని అరుణ పారాయణం వంటివి చేయడం జరుగుతుంది.

గోవులను పూజించడం

అన్ని దేవతలకి ప్రతీకయైన టువంటి గోవుని వత్స సహితముగా దూడతో కలిసి పూజిస్తారు. శక్తిలేనివారు లో శక్తి కొలది గోవుకు గ్రాసాన్ని ఇస్తారు. ఆవులను సేవించడం వలన వంశవృద్ధి కూడా జరుగుతుంది.

### తులసి ఆరాధన ..........

ఈ మాసంలో విశేషం చదువులకే ఆరాధనకి శాస్త్రీయపరంగా కూడా ఒక ప్రయోజనం ఉందని చెప్పవచ్చు. ఎన్నో ఔషధ మూలికల ప్రయోజనాలున్న భారతీయులు ప్రతి ఇంటిముందు పెట్టుకుని పూజిస్తారు ఉదయ కాలం పూజానంతరం పూజలో మిగిలిన జలాన్ని తులసి చెట్టుకు పోయటం కూడా జరుగుతుంది. దీనివలన జీవంతో ఉంటుంది. తులసి చెట్టుకు ప్రదక్షిణ చేస్తే వచ్చే ఇటువంటి అనేక రోగ నిరోధక శక్తి ప్రయోజనాలు కూడా చేరుతాయి. కాబట్టి ఈ నెలలో తెలిసి ఆరాధనా తులసీకళ్యాణం కూడా విశేషం.

### ఉసిరికాయ దానం........

సి-విటమిన్ ఎక్కువగా ఉండే ఉసిరికాయలో ఎన్నో ఔషధ గుణాలు మరియు రోగనిరోధక శక్తిని పెంచే వంటిది కూడా ఉంది. ఈ నెలలో ఉసిరికాయలను కూడా దీప సహితంగా దానం చేయడం, మరికొందరు ఉసిరికాయ మీద వట్టి వెలిగించి పెట్టి కలిపి దానమివ్వడం జరుగుతుంది.

### సత్యనారాయణవ్రతం .........

మాఘేవా, మాధవేమాసిం కార్తికేవా శుభేదినే....అని సత్యనారాయణ వ్రత కథ లో మొదటి అధ్యాయం చెప్పడం జరిగింది. అంటే మాఘ మాసంలో గానీ, చైత్ర మాసంలో గానీ, కార్తీక మాసంలో గానీ ఒక శుభదినమున సత్యనారాయణ వ్రతాన్ని ఆచరించవలెనని చెప్పడం జరిగింది. ఈ మాసంలో సత్యనారాయణ స్వామి ప్రధాని ఆచరించడానికి కారణం కార్తీక దామోదర స్వరూపమైన మాసం. నారాయణుడు సహస్ర నామములు వ్రతములు మొదలైనవి. అందులో ప్రసిద్ధి చెందినది సత్యనారాయణ వ్రతము. ప్రత్యేకించి ఈ మాసంలో పూర్ణిమ నాడు సత్యనారాయణ వ్రతం ఆచరించడం విశేషం.

### వనభోజనాలు .......

కార్తీక వనభోజనాలు అందరికీ తెలిసినవే కానీ కార్తీక మాసంలోనే చేయడానికి ఒక ప్రత్యేకమైన కారణం. కుటుంబ సమేతంగా బంధుమిత్రులతో కలిసి, స్నేహితులతో కలిసి ప్రశాంతంగా ఉండేటువంటి వనానికి వెళ్లి, అక్కడే వంటలు వండుకొని అందరూ కలిసి భోజనం చేసి సరదాగా గడపడంవల్ల మానసిక ఉల్లాసంతో పాటు ప్రకృతి పరమైన సంరక్షణ జ్ఞానం వంటివి కలుగుతాయి. అన్ని మాసాల్లోనూ విశేషమైన కార్తీక మాసాన్ని దైవస్వరూపంగా భావించి అందరూ ప్రత్యేక పూజలు దానధర్మాలు చేస్తారు. భారతదేశంలో సంస్కృతికి ప్రతీక దేవతారాధన కూడా ఇందులో చేయడం విశేషం.

# ఈ చట్నీతో కీళ్ల నొప్పులకు చెక్ పెట్టొచ్చు..



( నవంబర్ 10(అక్షరంన్యూస్)):

ఎలాగో తెలుసా..? చలికాలం వచ్చేసరికి ఒంటి నొప్పులు పెరుగుతాయి. చలి కారణంగా ఎముకలు గట్టిపడటంతో ఇలా జరుగుతుంది. వృద్ధుల్లో సమస్య ఇంకా ఎక్కువగా ఉంటుంది. కీళ్లనొప్పులు, యూరిక్ యాసిడ్ నొప్పులు వేధిస్తాయి. ముఖ్యంగా యూరిక్ యాసిడ్ పేషెంట్‌లకు చలికాలం రాగానే సమస్యలు ఎక్కువవుతాయి.

చలికాలం వచ్చేసరికి ఒంటి నొప్పులు పెరుగుతాయి. చలి కారణంగా ఎముకలు గట్టిపడటంతో ఇలా జరుగుతుంది. వృద్ధుల్లో సమస్య ఇంకా ఎక్కువగా ఉంటుంది. కీళ్లనొప్పులు, యూరిక్ యాసిడ్ నొప్పులు వేధిస్తాయి. ముఖ్యంగా యూరిక్ యాసిడ్ పేషెంట్‌లకు చలికాలం రాగానే సమస్యలు ఎక్కువవుతాయి. మూత్రపిండాలు సరిగ్గా పని చేయనప్పుడు యూరిక్ యాసిడ్ పెరుగుతుంది. పోషకాహార లోపం, వ్యాయామం లేకపోవడంవల్ల కూడా కీళ్లలో యూరిక్ యాసిడ్ పేరుకుపోతుంది. అయితే ఉసిరి చట్నీతో యూరిక్ యాసిడ్ సమస్యకు చెక్ పెట్టవచ్చని నిపుణులు చెబుతున్నారు.

శీతాకాలంలో ఉసిరికాయ సీజన్ ఉంటుంది. ఈ సీజన్‌లో యూరిక్ యాసిడ్ రోగులు ఉసిరి చట్నీ ఎక్కువగా తినాలి. విటమిన్ సి పుష్కలంగా ఉండే ఉసిరికాయ ఎలివేటెడ్ యూరిక్ యాసిడ్‌ను తగ్గిస్తుంది. ఉసిరిలో యాంటీ ఆక్సిడెంట్లు కూడా పుష్కలంగా ఉన్నాయి. ఇది కూడా అధిక యూరిక్ యాసిడ్‌ను తద్వారా కీళ్ల నొప్పులను తగ్గిస్తుంది. కీళ్ల నొప్పులు, గౌట్‌తో బాధపడుతున్న రోగులకు ఉసిరి చాలా మంచిది.

### ఉసిరి చట్నీ తయారీ ఎలా..?

ఉసిరి చట్నీ చేయడానికి రెండు లేదా మూడు తాజా ఉసిరికాయలను తీసుకుని కోయాలి. ఇప్పుడు ఉసిరికాయ ముక్కలను మిక్సీలో వేయాలి. అందులో కొత్తిమీర తరుగు, పచ్చిమిర్చి, జీలకర్ర, ఉప్పు వేసి కలుపాలి. కావాలంటే ఒక స్పూన్ తెల్ల నువ్వులను కూడా జోడించవచ్చు. ఇప్పుడు చట్నీని మిక్సీలో వేసి మెత్తగా రుబ్బుకోవాలి. ఈ చట్నీని రోజూ ఆహారంతోపాటు తీసుకుంటే యూరిక్ యాసిడ్ సమస్య నుంచి ఉపశమనం కలుగుతుంది.

### ఉసిరిని ఎలా తీసుకోవాలి..?

ఉసిరి కాయను చట్నీ రూపంలోనే కాకుండా రకరకాలుగా తీసుకోవచ్చు. అల్లం మురబ్బా మాదిరిగానే ఉసిరికాయ మురబ్బాను కూడా చేసుకుని తినవచ్చు. రాత్రిపూట ఒక టేబుల్ స్పూన్ ఉసిరి రసాన్ని గోరువెచ్చని నీటితో తీసుకోవడంవల్ల కూడా ప్రయోజనం ఉంటుంది. ఉసిరికాయను తేనెతో కలిపి తింటే ఆరోగ్యానికి మేలు జరుగుతుంది. అంతేగాక ఉసిరిని కూరల్లో కూరగాయగా కూడా చేర్చుకోవచ్చు.

ఉసిరికాయ తినడం ద్వారా రోగనిరోధక శక్తి బలపడుతుంది. దాంతో అనేక వ్యాధుల నుంచి మన శరీరం రక్షణ పొందుతుంది. ఉసిరిని సీజన్‌లో తరచూ తీసుకోవడం ద్వారా కీళ్ల నొప్పులు, వాపులు తగ్గుతాయి. యూరిక్ యాసిడ్ నియంత్రణలో ఉంటుంది.

# 12 రోజుల పాటు అసెంబ్లీ భేటీ..

నవంబర్ 10(అక్షరంన్యూస్)

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు 11వ తేదీన ప్రారంభం కానున్నాయి. ఉదయం 10గంటలకు రాష్ట్ర ప్రభుత్వం వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుంది. నాలుగు నెలల క్రితం ఏర్పడిన కూటమి ప్రభుత్వం మొదటిసారిగా పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుంది.ప్రస్తుత ఓట్-ఆన్-అకౌంట్ బడ్జెట్ నవంబర్ చివరితో ముగియనుండడంతో సమావేశాల తొలిరోజే సమగ్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఈ సమావేశాలను ఈనెల 22వ తేదీ వరకు కొనసాగనున్నాయి.తొలిరోజు ఉదయమే రాష్ట్ర కేబినెట్ సమావేశమై బడ్జెట్‌కు ఆమోదం తెలిపిన తర్వాత శాసన సభలో రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ బడ్జెట్‌ను, మంత్రి అచ్చెన్నాయుడు వ్యవసాయ బడ్జెట్‌ను




ప్రవేశపెట్టనున్నారు.శాసన మండలిలో ఆర్థికశాఖ బడ్జెట్‌పై మంత్రి కొల్లు రవీంద్ర, వ్యవసాయంపై మంత్రి నారాయణ వ్యవసాయ బడ్జెట్ ప్రవేశపెట్టను న్నారు. అనంతరం సభ వాయిదా పడిన తర్వాత బీఏసీ సమావేశం ఉంటుందని అధికారులు వెల్లడించారు.

# శ్రీశైలంలో కార్తీక సందడి..



నవంబర్ 10 (అక్షరంన్యూస్)

**శివ నామస్మరణతో మార్మోగిన శైవక్షేత్రం %హాతీఅయిఱశ్రీఋఎ% ఎ శ్రీశైల భ్రమరాంబికా మల్లికార్జున స్వామి అమ్మవార్లను దర్శించుకునేందుకు వచ్చిన భక్తులతో పుర వీధులన్నీ కిటకిటలాడాయి.**

శ్రీశైల భ్రమరాంబికా మల్లికార్జున స్వామి అమ్మవార్లను దర్శించుకునేందుకు వచ్చిన భక్తులతో పుర వీధులన్నీ కిటకిటలాడాయి. కార్తీక మాస శోభను సంతరించుకున్న శ్రీశైల మహాక్షేత్రం శివనామస్మరణతో మార్మోగింది. వరుసగా వారాంతపు సెలవులు కలిసి రావడంతో కుటుంబసమేతంగా క్షేత్రానికి చేరుకుంటున్నారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన యాత్రికులు తెల్లవారుజామునే తలనీలాలు సమర్పించుకుని. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గంగాధర మండపం, ఉత్తర మాడవీధి వద్ద దీపాలు వెలిగించుకొని పూజలు చేసుకొన్నారు. అనంతరం భక్తులు స్వామి అమ్మవార్ల దర్శనాలకు బారులుదీరుతూ ఉచిత దర్శనానికి రెండు గంటలు, శీఘ్ర, అతిశీఘ్ర దర్శనానికి గంట సమయం పడుతున్నట్లు పీఆర్వో శ్రీనివాసరావు తెలిపారు. ఆలయ మాడవీధిలో సాయంత్రం కళాకారులు చేసిన సంప్రదాయ నృత్యాలు అందరినీ అలరించాయి.


వసతి గృహలకు తప్పని తిప్పలుశని, ఆదివారాల్లో క్షేత్రానికి తరలివచ్చిన భక్తులు కుటుంబ సభ్యులతో బస చేసేందుకు సదుపాయాలు లభించక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దేవస్థాన వసతి గృహాలతో పాటు నిత్యాన్నదాన సత్రాల్లోఅద్దె గదులు, డార్మెటరీలు లభించక పోవడంతో ఉద్యానవనాలు, ఫుట్‌పాత్‌లపై నిద్రించడం కష్టంగా ఉందని భక్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యేక పర్వ దినాల్లో సామాన్య భక్తులు కూడ బస చేసేందుకువీలుగా ప్రత్యేక వసతి సదుపాయాలను కల్పించాలని యాత్రికులు కోరుతున్నారు.

## తాటిచెట్టు పై నుంచి పడి గీత కార్మికుడు మృతి

చిగురుమామిడి/కరీంనగర్/నవంబర్ 10 (అక్షరం న్యూస్)

ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుండి జారిపడి మృతి చెందిన సంఘటన చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన కక్కెర్ల కిష్టస్వామి (60) ప్రతి దినం లాగే ఆదివారం సాయంత్రం కళ్ళు గీయడానికి వెళ్ళాడు. చీకటి పడుతున్న కిష్టస్వామి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు,బంధువులు వెళ్లి వెతకగా... తాటి చెట్టు కింద విగత జీవిలా





పడి ఉండడం చూసి పోలీసులకు సమాచారం అందించారు. మృతునికి భార్య, ముగ్గురు కొడుకులు ఉన్నారు.

# అపూర్వ కలయిక....అద్వితీయ వేడుక



పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం.....

### 24 ఏళ్ల అనంతరం ఒకే వేదికపై పూర్వ విద్యార్థులు

కరీంనగర్/చిగురు మామిడి/నవంబర్ 10 (అక్షరం న్యూస్)

చిగురు మామిడి మండలం ఇందుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2000-01 సంవత్సరం 10 వ తరగతి పూర్తి చేసిన విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా చిన్ననాడు వారికి విద్యాబుద్ధులు చెప్పిన గురువులను పూలమాలలు వేసి శాలువా, మెమోంటోలతో ఘనంగా సన్మానించారు. అంతకుముందు జ్యోతి ప్రజ్వలన చేసిన, అనంతరం మృతిచెందిన విద్యార్థిని విద్యార్థులకు రెండు నిమిషాలు మౌనం పాటించారు. పూర్వ విద్యార్థులంతా వారి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో చదివిన నాటి మధుర స్మృతులను నెమరు వేసుకున్నారు. అనంతరం గ్రూప్ ఫోటోలు దిగి, సామూహిక భోజనాలు చేశారు. అనంతరం కుటుంబ స్థితిగతులను ఒకరినొకరు ఆప్యాయంగా, అనురాగంతో అడిగి తెలుసుకున్నారు.పూర్వ ఉపాధ్యాయులు మాట్లాడుతూ గత 24సంవత్సరాల క్రితం పదవ తరగతి విద్యను బోధించిన తమను గుర్తుపెట్టుకుని ఆప్యాయంగా ఆహ్వానించడం గొప్ప విషయమని అన్నారు.విద్యార్థులు ప్రస్తుతం ప్రైవేటు ఇతర బిజినెస్ రంగాలలో స్థిరపడి మరి కొంతమందికి సహాయం చేసే స్థాయిలో నిలబడినందుకు వారిని అభినందిస్తూ ఆశీర్వదించారు.పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ గురువులు చూపించిన సన్మార్గంలో నడిచి ప్రస్తుతం ప్రతి విద్యార్థి వివిధ వృత్తుల్లో, ప్రభుత్వ ఉద్యోగాల్లో కొనసాగుతూ ఆనంద జీవితాన్ని గడుపుతున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.





# మాయచేసి మభ్య పెడతాడు..

## ప్రజలను మోసగిస్తాడు..

**ఏపీ సీఎం చంద్రబాబుపై వైఎస్ జగన్ ఫైర్ %హ జీఋస్త్రుఱఅ% ఎ కేవలం సీప్లేన్ వల్లే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్న ప్రచారంలో ఏపీ సీఎం చంద్రబాబు రాష్ట్ర ప్రజలను మోసగిస్తున్నారని వైఎస్సార్సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ ఆరోపించారు.**

### ఏపీ సీఎం చంద్రబాబుపై వైఎస్ జగన్ ఫైర్

ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ప్రచారార్భాటంపై ఎక్స్ (మాజీ ట్విట్టర్) వేదిక ద్వారా వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మండి పడ్డారు. %-%చంద్రబాబు మాయ చేస్తాడు.. మభ్యపెడతాడు.. చివరకు ప్రజలను మోసంచేస్తాడు. దీనికి ఎన్ని వేషాలు వేయాలో అన్ని వేషాలూ వేస్తాడు. తాజాగా విజయవాడ నుంచి శ్రీశైలం వరకూ సీ-ప్లేన్ ద్వారా చేసిన పర్యటన ఇలాంటిదే. సెల్‌ఫోన్, కంప్యూటర్లు కూడా తానే కనిపెట్టానని రెండు దశాబ్దాలుగా కబుర్లు చెప్తున్న చంద్రబాబు, ఇప్పుడు సీ-ప్లేన్ మీద కూడా కహానీలు మొదలెట్టేశారు. దేశంలోనే తొలిసారి అన్నట్టు, మరెక్కడా లేనట్టు, సీ-ప్లేన్ నడిపితే చాలు రాష్ట్రాభివృద్ధి జరిగిపోయినట్టు బిల్డప్ ఇస్తున్నారు. చంద్రబాబు బిల్డప్, ఎల్లోమీడియా డప్పాలు చూస్తుంటే పిట్టలదొర డైలాగులు గుర్తుకు వస్తున్నాయి. ఓవైపు వైఎస్ఆర్సీపీ ప్రభుత్వంలో ప్రజల సంపదగా నిర్మిస్తూ సృష్టించిన మెడికల్ కాలేజీలు, పోర్టులను ప్రైవేటీకరిస్తూ, స్కాంలు చేస్తూ తన మనుషులకు తెగనమ్ముతూ, మరోవైపు దీనిమీద ప్రజల్లో చర్చ జరగకూడదనే సీ-ప్లేన్‌తో అభివృద్ధి ఏదో జరిగి పోయినట్లు పబ్లిసిటీ స్టంట్లు చేస్తున్నారు%-% అని జగన్ వ్యాఖ్యానించారు. సీ-ప్లేన్ ఇప్పటిది కాదు. దాదాపు 114 ఏళ్ల క్రితమే 1910లో నడిచింది. మన దేశంలో కేరళలో 2013లో మొదలయ్యి తర్వాత నిలిపేశారు. గుజరాత్‌లో 2020లో సర్వీసులు నడవటం మొదలుపెట్టినా అవి కూడా పలుమార్లు నిలిచిపోయాయి. ప్రతిరాష్ట్రంలోనూ అనేక రిజర్వాయర్లు, డ్యాంలు ఉన్నాయి. మరి ఎందుకు ఆయా రాష్ట్రాల్లో ఇలాంటి ప్రయోగాలు కొనసాగడం లేదు?%-% అని వైఎస్ జగన్ ప్రశ్నించారు.

%-%సీప్లేన్ ఆపరేషన్స్‌లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సాంకేతిక సమస్యలు, ప్రయాణికుల భద్రతాపరమైన అంశాలతోపాటు నిర్వహణా భారం దీనికి ప్రధాన కారణాలని అనేక మీడియా సంస్థలు కథనాలను ప్రచురించాయి. ఇలాంటి 14 మంది ప్రయాణికుల సీ-ప్లేన్ సర్వీసులను అభివృద్ధికి ఒక ప్రమాణంగా చంద్రబాబు గొప్పగా చెప్పుకోవడం, దాన్ని ఎల్లోమీడియా కీర్తించడం, పరస్పరం డప్పాలు కొట్టుకోవడం కాదా?%-% అని జగన్ నిలదీశారు.

సంపద సృష్టించడమంటే ప్రభుత్వ రంగంలో పోర్టులు నిర్మించి తద్వారా అభివృద్ధిచేసి ప్రభుత్వానికి ఆదాయం కల్పించడం, ప్రభుత్వరంగంలో మెడికల్ కాలేజీలు కట్టి ప్రజలకు అందుబాటులోకి ఉచితంగా నాణ్యమైన, అత్యాధునిక వైద్యాన్ని అందించడం లాంటి కార్యక్రమాలు చంద్రబాబూ? సీ-ప్లేన్‌మీద పబ్లిసిటీ స్టంట్లు కావు%-% అని జగన్ ఎద్దేవా చేశారు.

చంద్రబాబుగారూ%ో% రూ.8,480 కోట్లతో ప్రభుత్వ రంగంలో, మారుమూల ప్రాంతాల్లో అత్యాధునిక వైద్యాన్ని అందుబాటులోకి తెస్తూ, తద్వారా మల్టీ స్పెషాల్టీ ఆస్పత్రిని తీసుకొస్తూ, కొత్తగా 17 మెడికల్ కాలేజీలు కట్టడం సంపద సృష్టి అవుతుందా? లేక వాటిని ప్రైవేటీకరిస్తూ మీ మనుషులకు స్కామ్‌లు చేస్తూ అమ్మాలనుకోవడం సంపద సృష్టి అవుతుందా? %-% అని జగన్ ప్రశ్నించారు.

సుదీర్ఘ తీర ప్రాంతాన్ని వినియోగించుకుని మెరుగైన వాణిజ్యాన్ని, రాష్ట్రానికి అదనపు ఆదాయాన్ని, ప్రజలకు ఉపాధిని, పారిశ్రామిక ప్రగతిని సాధించడానికి ప్రభుత్వ రంగంలో రూ.4,361.91కోట్లతో మూలపేట, రూ.5,156 కోట్లతో మచిలీపట్నం, రూ.3,736.14 కోట్లతో రామాయపట్నంల వద్ద 3 పోర్టులను రూ.13,254.05 కోట్లతో నిర్మిస్తే దాన్ని అభివృద్ధి, సంపద సృష్టి అంటారా? లేక సీ-ప్లేన్‌లో తిరిగి ఈ పోర్టు ఆస్తులను, మీ వారికి స్కామ్‌ల ద్వారా తెగనమ్మితే దాన్ని అభివృద్ధి, సంపద సృష్టి అంటారా? ప్రభుత్వ రంగ పోర్టులవల్ల రాష్ట్రానికి ఆదాయాలు పెరుగుతాయా? లేక ఈ సంపద సృష్టించే వనరులను తెగనమ్మి, సీ-ప్లేన్స్ వల్ల రాష్ట్రానికి సంపద పెరుగుతుందా?%-% అని జగన్ నిలదీశారు.

ప్రభుత్వ మెడికల్ కాలేజీలు, పోర్టుల రూపేణా మొత్తంగా రూ.21,734 కోట్ల ప్రభుత్వ పెట్టుబడులు ప్రజల ఆస్తి కాదా? ప్రజల కోసం సృష్టించిన సంపద కాదా చంద్రబాబూ? రాష్ట్రచరిత్రలో ప్రభుత్వరంగంలో ఇన్ని పెట్టుబడులు ఎప్పుడైనా పెట్టారా? మా హయాంలో నిర్మాణాలు జరుపుకున్న కాలేజీలు, పోర్టులన్నీకూడా ప్రత్యక్ష సాక్ష్యాలుగా ఇవాళ రాష్ట్ర ప్రజల కళ్లముందు లేవా? ఇవన్నీ వైయస్సార్‌సీపీ ప్రభుత్వం సృష్టించిన సంపద కాదా? ఈ ఆస్తులు విలువ భవిష్యత్తులో రూ. లక్షల కోట్లు కాదా? ఇదంతా అభివృద్ధి కాదా? %-% అని వైఎస్ జగన్ అన్నారు.-%కాని చంద్రబాబుగారూ.. మీరు, మీ పార్టీ నాయకుల అభివృద్ధే రాష్ట్రాభివృద్ధిగా, మీరు, మీ మనుషులు ఆస్తులు కూడబెడితే అది ప్రజలకోసం సృష్టించిన సంపదగా చెప్పుకుంటారు. మీ దృష్టిలో అభివృద్ధి, సంపద సృష్టి అంటే ఇదే. మీ పబ్లిసిటీ విన్యాసాలను ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. ప్రభుత్వం రంగంలో మంచి స్కూళ్లు లేకుండా చేసి, మంచి వైద్యాన్ని అందించే మెడికల్ కాలేజీలు లేకుండా చేసి, మంచి పోర్టులు లేకుండా చేసి, చివరకు ప్రజల ఆస్తులను వారికి కాకుండా చేసే దుర్మార్గపు చర్యలను ప్రజలు తప్పక నిలదీస్తారు, ఈ ప్రభుత్వాన్ని ఎండగడతారు%-% అని వైఎస్ జగన్ స్పష్టం చేశారు

# చిత్రోదయం



## ఒకటి కాదు రెండు.. మెగా ప్లాన్

**తాజాగా రిలీజైన 'గేమ్ ఛేంజర్' సినిమా టీజర్‌కి మంచి రెస్పాన్స్ వస్తున్న నేపథ్యంలో మేకర్స్ ఆడియెన్స్ కోసం మరో సర్ప్రైజ్ ప్లాన్ చేస్తున్నారు. ఇంతకీ ఆ సర్ప్రైజ్ ఏంటంటే..**

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, స్టార్ డైరెక్టర్ శంకర్ కాంబినేషన్‌లో రూపొందుతోన్న భారీ బడ్జెట్ పాన్ ఇండియా చిత్రం 'గేమ్ ఛేంజర్'. ఈ సినిమాను శ్రీమతి అనిత సమర్పణలో శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్, జీ స్టూడియోస్, దిల్ రాజు ప్రొడక్షన్ బ్యానర్స్‌పై దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా తెలుగు, తమిళ, హిందీ భాషల్లో 10 జనవరి, 2025న సంక్రాంతి స్పెషల్‌గా గ్రాండ్‌గా విడుదల చేయబోతున్నారు. చిత్ర ప్రమోషన్స్‌లో భాగంగా నవంబర్ 9న లక్నోలో ఈ మూవీ టీజర్‌ను మేకర్స్ గ్రాండ్‌గా జరిగిన ఈవెంట్‌లో విడుదల చేశారు. ఈ టీజర్‌కి మంచి రెస్పాన్స్ వస్తుంది. దీంతో మేకర్స్ మరో సర్ప్రైజ్ ప్లాన్ చేస్తున్నారు. ఇంతకీ ఆ సర్ప్రైజ్ ఏంటంటే.. ఇటీవల రిలీజైన దేవర, కల్కి సినిమాలు ఫాలో అయినా ఫార్ములానే 'గేమ్ ఛేంజర్' మేకర్స్ ఫాలో కానున్నట్లు తెలుస్తోంది. అయితే రెండు సినిమాల మేకర్స్ రిలీజ్‌కి ముందు రెండు ట్రైలర్‌లను విడుదల చేశారు. ఇదే ఫార్ములాను 'గేమ్ ఛేంజర్' మేకర్స్ ఫాలో కానున్నారు. ఇక 'కల్కి' సినిమా మొదటి ట్రైలర్ కంటే రెండో ట్రైలర్ బాగుండటంతో ప్రేక్షకుల మంచి హైప్ తీసుకొచ్చింది. ఇక 'దేవర' విషయానికొస్తే రెండో ట్రైలర్ కంటే మొదటి ట్రైలర్ ఆడియెన్స్‌ని ఆకర్షించింది. ఏది ఏమైనా పెద్ద సినిమాలని ఒకే ట్రైలర్‌తో ప్రేక్షకుల ముందు ప్రజెంట్ చేయలేకపోతున్నారు మేకర్స్. ఏది ఏమైనప్పటికి రెండు ట్రైలర్‌లు సినిమాపై మంచి హైప్ క్రియేట్ చేయడానికే పనికొస్తున్నాయి. ఈ సినిమాలో రామ్ చరణ్ ఎన్నికలను సజావుగా నిర్వహించే ఐఏఎస్ ఆఫీసర్ పాత్రలో కనిపించనున్నారు. అవినీతి రాజకీయ నాయకుల నుంచి ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి ఎలక్షన్స్‌ను నిబద్ధతతో నిర్వహించే ఆఫీసర్‌గా గ్లోబల్ స్టార్ మెప్పించనున్నారు. కార్తీక్ సుబ్బరాజ్ కథను అందించారు. ఎస్.యు. వెంకటేశన్, వివేక్ రైటర్స్‌గా వర్క్ చేశారు. హర్షిత్ సహ నిర్మాత. ఎస్.తిరుణ్ణావుక్కరసు సినిమాటోగ్రఫీ, ఎస్.ఎస్.తమన్ సంగీతం అందిస్తుండగా సాయి మాధవ్ బుర్రా డైలాగ్స్ రాశారు. నరసింహారావు.ఎన్, ఎస్.కె.జబీర్ లైన్ ప్రొడ్యూసర్‌గా బాధ్యతలను నిర్వహిస్తున్నారు. ఆర్ట్ డైరెక్టర్‌గా అవినాష్ కొల్ల, యాక్షన్ కొరియోగ్రాఫర్స్‌గా అన్బరివు, డాన్స్ డైరెక్టర్‌గా ప్రభుదేవా, గణేష్ ఆచార్య, ప్రేమ్ రక్షిత్, బాస్కో మార్టిస్, జానీ, శాండీ వర్క్ చేస్తున్నారు. రామ్ జోగయ్య శాస్త్రి, అనంత్ శ్రీరామ్, కాసర్ల శ్యామ్ పాటలు రాశారు.

## 'క' టీమ్‌కు మెగాస్టార్ అభినందనలు




**చిన్న సినిమాకు, మంచి సినిమాకు ఎప్పుడూ తన ఆశీస్సులు ఉంటాయని నిరూపిస్తూ వస్తున్నారు మెగాస్టార్ చిరంజీవి. తాజాగా ఆయన 'క' సినిమాను చూసి, ఆ టీమ్‌కు అభినందనలు తెలిపారు. ఆ వివరాల్లోకి వెళితే..**

యంగ్ హీరో కిరణ్ అబ్బవరం నటించిన లేటెస్ట్ చిత్రం 'క'. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్ క్రియేట్ చేస్తోన్న విషయం తెలిసిందే. దీపావళి విన్నర్‌గా నిలిచిన ఈ సినిమాకు ఇప్పుడు మెగాస్టార్ చిరంజీవి అభినందనలు అందాయి. 'క' సినిమాను చూసిన మెగాస్టార్ చిరంజీవి.. మూవీ టీమ్‌కు తన బ్లెస్సింగ్స్ ఇచ్చారు. ఈ సందర్భంగా మెగాస్టార్‌కు కృతజ్ఞతలు తెలిపారు 'క' సినిమా టీమ్. 'క' సినిమా చూసిన అనంతరం చిత్ర టీమ్‌ని మెగాస్టార్ చిరంజీవి ఇంటికి పిలిపించుకుని మరీ అభినందించారు. దీనికి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇప్పుడనే కాదు.. ఇంతకు ముందు కూడా చాలా సినిమాలకు, ముఖ్యంగా చిన్న సినిమాలకు మెగాస్టార్ చిరంజీవి అభినందనలు అందించారు. కొన్ని సినిమాల ఓపెనింగ్స్‌కి, టీజర్- ట్రైలర్స్ రిలీజ్ చేస్తూ, ప్రీ రిలీజ్ వేడుకలకు హాజరవుతూ.. ఇలా ఏదో ఒక విధంగా చిరంజీవి తన సపోర్ట్‌ను అందిస్తూనే ఉన్నారు. ఇప్పుడు థియేటర్లలో ప్రేక్షకులను మెప్పిస్తూ.. కలెక్షన్ల సునామీ సృష్టిస్తోన్న 'క' సినిమా, మెగాస్టార్‌కు బాగా నచ్చడంతో వెంటనే టీమ్‌కు ఇలా అభినందనలు తెలిపారు. ఇక మెగాస్టార్‌ని కలిసిన ఆనందాన్ని హీరో కిరణ్ అబ్బవరం సోషల్ మీడియా వేదికగా తెలుపుతూ ఎగ్జయిట్ అయ్యారు. దాదాపు గంట సేపు బాస్‌తో ముచ్చట్లు.. ఎప్పటికీ మరిచిపోలేని అనుభవం అంటూ కిరణ్ అబ్బవరం తన ఆనందాన్ని పంచుకున్నారు.

'క' సినిమాలో తన్వీరామ్, నయన్ సారిక హీరోయిన్లుగా నటించారు. దర్శకద్వయం సుజీత్, సందీప్ ఈ సినిమాను రూపొందించారు. 'క' సినిమాను శ్రీమతి చింతా వరలక్ష్మి సమర్పణలో శ్రీచక్రాస్ ఎంటర్ టైన్‌మెంట్స్ బ్యానర్ పై చింతా గోపాలకృష్ణ రెడ్డి భారీ ప్రొడక్షన్ వ్యాల్యూస్‌తో నిర్మించారు. తెలుగులో ప్రొడ్యూసర్ వంశీ నందిపాటి రిలీజ్ చేశారు. ఆడియెన్స్ నుంచి సూపర్బ్ రెస్పాన్స్‌తో 'క' సినిమా దిగ్విజయంగా థియేటర్లలో రన్ అవుతోంది.



## అల్లు అర్జున్‌ని మార్చేసిన వెపన్ ఏంటో తెలుసా..



ఉత్తమ నటుడిగా జాతీయ పురస్కారం రావడంపై అల్లు అర్జున్ మరోసారి స్పందించారు. ఆహా ఓటీటీ వేదికగా నందమూరి బాలకృష్ణ హోస్ట్‌గా వ్యవహరిస్తున్న 'అన్‌స్టాపబుల్ సీజన్ 4' ఎపిసోడ్‌లో ఆయన ఈ విషయం గురించి మాట్లాడారు. దీనికి సంబంధించిన ప్రోమో తాజాగా విడుదలైంది. ఇందులో అల్లు అర్జున్ మాట్లాడుతూ "ఓసారి వెనక్కి వెళ్లి ఉత్తమ నటుడిగా నేషనల్ అవార్డ్ ఎవరికి వచ్చిందని చెక్ చేస్తే.. ఒక్క తెలుగు పేరు కూడా లేదు. అది నా మనసులో బాగా ఉండిపోయింది. దాన్ని రౌండప్ చేసి ఎలాగైనా కొట్టాలి.. దీన్ని కొట్టాలి' అని ఫిక్సయ్యాను ఇప్పుడు దక్కింది" అల్లు అర్జున్ చెప్పుకొచ్చాడు. సినిమాల విషయంలో 'మీరు పుష్ప 3 చేయండి', నేను అఖండ 3 చేస్తాను' అని బన్నీ, బాలయ్యతో అన్నాడు. ఆ తర్వాత ఇద్దరూ 'పుష్ప' మేనరిజమ్‌తో నడుస్తూ 'తగ్గేదే లే' అని చేసి చూపించారు. ప్రస్తుతం అభిమానులు ఈ ఎపిసోడ్ కోసం ఎదురు చూస్తున్నారు.అలాగే చిరంజీవి, మహేశ్‌బాబుల గురించి మాట్లాడారు. యాక్షన్ ఇష్టమా? రొమాన్స్ ఇష్టమా? అని బాలయ్య అడగ్గా.. తొక్కలో యాక్షన్ సర్ అని నవ్వుతూ మనసులో మాట బయటపెట్టాడు. ఈ షోలో సర్‌ప్రైజ్‌గా బన్నీ తల్లి అల్లు నిర్మల కూడా వచ్చారు. చిన్నప్పుడు ఎప్పుడైనా కొట్టారా? అని బాలకృష్ణ అడిగితే "ఒక్కటా, దేనితో కొట్టలేదో అడగండి.. అన్ని వెపన్స్ ఉపయోగించారు. అందుకే ఇలా సినిమాలు చేస్తున్నాం" అని తాను చిన్నప్పుడు చేసిన అల్లరి గురించి ఫన్నీగా చెప్పారు. ఏ వెపన్ వల్ల నువ్వు మారావ్ అనుకోవచ్చు అని బాలకృష్ణ అడగ్గా.. స్నేహారెడ్డి అనే వెపన్ వల్ల మారానని సెటైరికల్‌గా చెప్పుకొచ్చారు. ఏ విషయంలో కోపం వస్తుంటుంది అని అడగ్గా.. బయటకు చెప్పకపోవచ్చు, కానీ అమ్మాయిలకు ఏదైనా అన్యాయం జరిగితే మాత్రం కోపం వచ్చేస్తూ ఉంటుందని అల్లు అర్జున్ అన్నారు.


# క్రీడోదయం

## రాహుల్ ద్రావిడ్ చిన్న కొడుకు వచ్చేస్తున్నాడు.. బీసీసీఐ టోర్నమెంట్‌కు ఎంపిక



టీమిండియా మాజీ దిగ్గజం, మాజీ కోచ్ రాహుల్ ద్రావిడ్ కొడుకులు ఇద్దరూ క్రికెట్‌లో దూసుకొస్తున్నారు. క్రమ క్రమంగా ఎదుగుతున్నారు. ఈ క్రమంలో నిన్న (శనివారం) రాహుల్ ద్రావిడ్ కుటుంబానికి గుడ్‌న్యూస్ వచ్చింది. అండర్-16 విజయ్ మర్చంట్ ట్రోఫీకి కర్ణాటక జట్టు ప్రకటించిన ఆటగాళ్ల ప్రాబబుల్స్ జాబితాలో ద్రావిడ్ చిన్న కొడుకు అన్వయ్ ద్రావిడ్‌కు చోటుదక్కింది. వికెట్ కీపర్ బ్యాటర్‌గా రాణిస్తున్న క్రమంలో ఈ అవకాశం దక్కింది. బీసీసీఐ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ టోర్నమెంట్‌కు మొత్తం 35 మంది ఆటగాళ్ల జాబితాను కర్ణాటక టీమ్ మేనేజ్‌మెంట్ ప్రకటించింది. ఇందులో ముగ్గురు వికెట్ కీపర్లు ఉండగా అందులో అన్వయ్ ద్రావిడ్ కూడా ఉన్నాడు. మిగతా ఇద్దరి పేర్లు ఆదిత్య ఝా, జాయ్ జేమ్స్. కాగా ఈ టోర్నమెంట్ డిసెంబర్ 6 నుంచి మొదలుకానుంది. కాగా అన్వయ్ ద్రావిడ్ గతేడాది ఇంటర్-జోన్ స్థాయిలో రాష్ట్ర అండర్-14 జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించాడు. ఇటీవల కేఎస్‌సీఏ అండర్-16 ఇంటర్ జోనల్ టోర్నమెంట్‌లో తుమకూరు జోన్‌తో జరిగిన మ్యాచ్‌లో బెంగళూరు జోన్ తరపున 200 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. దీనిని బట్టి అన్వయ్ ఏవిధంగా రాణిస్తున్నాడో అర్థం చేసుకోవచ్చు. ఇక రాహుల్ ద్రావిడ్ పెద్ద కొడుదు, అన్వయ్ అన్నయ్య సమిత్ కూడా క్రికెట్‌లో దూసుకొస్తున్నాడు. ప్రస్తుతం వడోదర వేదికగా జరుగుతున్న కూచ్ బెహార్ ట్రోఫీలో కర్ణాటక తరపున ఆడుతున్నాడు.

## ఫ్యాన్స్‌పై కోహ్లీ సీరియస్..



**టీమిండియా టాప్ బ్యాటర్ విరాట్ కోహ్లీ సాటి ప్లేయర్లతో పాటు అభిమానులతోనూ మంచి రిలేషన్స్ మెయింటెయిన్ చేస్తాడు. తన సక్సెస్‌తో పాటు ఫెయిల్యూర్స్‌లోనూ అండగా నిలబడే ఫ్యాన్స్ అంటే కింగ్‌కు ఎంతో ఇష్టం.**

ఫ్యాన్స్‌పై కోహ్లీ సీరియస్.. ఇకనైనా ఆపండి అంటూ..


టీమిండియా టాప్ బ్యాటర్ విరాట్ కోహ్లీ సాటి ప్లేయర్లతో పాటు అభిమానులతోనూ మంచి రిలేషన్స్ మెయింటెయిన్ చేస్తాడు. తన సక్సెస్‌తో పాటు ఫెయిల్యూర్స్‌లోనూ అండగా నిలబడే ఫ్యాన్స్ అంటే కింగ్‌కు వల్లమాలిన అభిమానం. భారత మ్యాచులు జరిగే సమయంలో అభిమానులను మరింత ఉత్సాహపరిచేందుకు స్టేడియంలో డ్యాన్సులు చేస్తుంటాడు కోహ్లీ. కొన్నిసార్లు పాటలు కూడా పాడుతూ వారిలో జోష్ నింపుతాడు. అవకాశం దొరికితే అభిమానులకు ఆటోగ్రాఫ్‌లు ఇవ్వడం, సెల్ఫీలు దిగడం లాంటివి చేస్తుంటాడు. అలాంటోడు ఎన్నడూ లేనిది ఫ్యాన్స్ మీద సీరియస్ అయ్యాడు. ఇకనైనా ఆపండ్రా అంటూ అసహనం వ్యక్తం చేశాడు. అసలేం జరిగిందో ఇప్పుడు చూద్దాం..

**ఎగబడిన ఫ్యాన్స్...**

న్యూజిలాండ్ సిరీస్ ముగించుకున్న కోహ్లీ.. ఆస్ట్రేలియా టూర్‌కు బయల్దేరాడు. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ కోసం ఆసీస్‌కు పయనమయ్యాడు కింగ్. సతీమణి అనుష్క శర్మతో పాటు ఇద్దరు పిల్లలతో కలసి ముంబై ఎయిర్‌పోర్ట్‌లో దర్శనమిచ్చాడు విరాట్. అక్కడి నుంచి ఆస్ట్రేలియాకు బయల్దేరి వెళ్లాడు. అయితే ఎయిర్‌పోర్ట్‌లో ఎప్పటిలాగే అతడి ఆటోగ్రాఫ్, సెల్ఫీల కోసం ఫ్యాన్స్ ఎగబడ్డారు. వాళ్లను నిరుత్సాహపర్చొద్దనే ఉద్దేశంతో ఫ్యామిలీ నుంచి కాస్త దూరంగా వచ్చి మరీ ఓపికగా ఫొటోలు దిగాడు కోహ్లీ. కానీ ఒకరి తర్వాత ఒకరుగా చాలా మంది అభిమానులు సెల్ఫీల కోసం ఎగబడటంతో అతడు అసహనానికి లోనయ్యాడు.

**ఇకనైనా వదిలేయండ్రా..**

ఎయిర్‌పోర్ట్‌లోకి వెళ్లాలని కోహ్లీ అంటున్నా కొందరు ఫ్యాన్స్ పట్టించుకోలేదు. అభిమానులతో పాటు కెమెరా మెన్స్ కూడా అతడితో సెల్ఫీల కోసం ఎగబడ్డారు. దీంతో కోహ్లీ సీరియస్ అయ్యాడు. ఇకనైనా ఆపండ్రా బాబు అంటూ చిరాకు పడ్డాడు. ఫ్యామిలీని వదిలేసి మరీ ఫొటోల కోసం వచ్చానని.. వదిలేయండ్రా అంటూ అసహనం వ్యక్తం చేశాడు. లోపలకు వెళ్లేందుకు తనకు సహకరించాలని రిక్వెస్ట్ చేశా డు. దీనికి సంబంధిం చిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇది చూసిన నెటిజన్స్.. సెలెబ్రిటీలతో సెల్ఫీలు దిగాలనుకోవడం కరెక్టే, కానీ వాళ్లను ఇబ్బంది పెట్టడం సరికాదని అంటున్నారు.



## ఆసీస్ సిరీస్‌లో రోహిత్ ఆడతాడా లేదా.. తేల్చేసిన రితికా

టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ రాబోయే ఆస్ట్రేలియా టూర్‌లో ఆడటం అనుమానంగా మారింది. హిట్‌మ్యాన్ సతీమణి రితికా సజ్దే త్వరలో మరో బిడ్డకు జన్మను ఇవ్వబోతుందని వార్తలు వస్తున్నాయి. భార్యకు డెలివరీ నేపథ్యంలో దగ్గరగా ఉండాలని భావిస్తున్న రోహిత్.. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలోని తొలి మ్యాచ్‌కు అందుబాటులో ఉండటం కష్టమేనని అంటున్నారు. న్యూజిలాండ్‌తో టెస్ట్ సిరీస్ ముగిశాక స్వయంగా అతడే ఈ విషయాన్ని రివీల్ చేశాడు. కంగారూ సిరీస్‌లోని మొదటి మ్యాచ్‌లో తాను ఆడకపోవచ్చునని అన్నాడు. దీంతో అతడి ప్లేస్‌లో ఎవర్ని తీసుకోవాలనే దానిపై సెలెక్టర్లు తర్జనభర్జన పడుతున్నారు. ఈ విషయంపై తాజాగా రితికా సజ్దే రియాక్ట్ అయింది. పెర్త్ టెస్ట్‌లో రోహిత్ ఆడతాడా? లేదా? అనే దాని గురించి బాగా చర్చ నడుస్తోంది. ఇటు భారత మాజీ క్రికెటర్లతో పాటు అటు ఆస్ట్రేలియా వెటరన్ ప్లేయర్లు కూడా ఈ విషయంపై కామెంట్స్ చేస్తున్నారు. ఒకవేళ హిట్‌మ్యాన్ ఈ మ్యాచ్‌కు అందుబాటులో ఉండకపోతే అతడి స్థానంలో జస్‌ప్రీత్ బుమ్రాను కెప్టెన్‌గా నియమించాలని సునీల్ గవాస్కర్ అన్నాడు. సిరీస్ మొత్తం రోహిత్‌ను కేవలం ఆటగాడినే ఉంచాలని.. బుమ్రా సారథ్య పగ్గాలు తీసుకోవాలని అన్నాడు. అయితే ఈ విషయంపై ఆసీస్ మాజీ ప్లేయర్ ఆరోన్ ఫించ్ సీరియస్ అయ్యాడు. రోహిత్ గురించి అలా ఎలా కామెంట్ చేస్తారని అన్నాడు. భారత క్రికెట్ జట్టుకు అతడు సారథి అని స్పష్టం చేశాడు. రితికా బిడ్డకు జన్మను ఇవ్వనున్న నేపథ్యంలో కావాలనుకుంటే రోహిత్ పూర్తిగా ఇంటి వద్దే ఉండాలని ఫించ్ సూచించాడు. బిడ్డ ఆలనాపాలనా చూసుకుంటూ ఈ అపురూప క్షణాలను దగ్గర ఉండి ఆస్వాదించాలని పేర్కొన్నాడు. అంతేగానీ అతడ్ని టీమ్‌లో ప్లేయర్‌గా ఆడించి, కెప్టెన్సీకి దూరంగా ఉంచడం కరెక్ట్ కాదంటూ గవాస్కర్‌కు చురకలు అంటించాడు. ఫించ్ వ్యాఖ్యలపై రితికా రియాక్ట్ అయింది. అతడ్ని ట్యాగ్ చేసిన రోహిత్ సతీమణి సెల్యూట్ అంటూ ఎమోజీ పెట్టింది. హిట్‌మ్యాన్‌కు అతడు మద్దతు తెలిపినందుకు కృతజ్ఞతగా ఇలా స్పందించింది. ఇది చూసిన నెటిజన్స్.. ఆమె రిప్లయ్ అదిరిపోయిందని అంటున్నారు. ఒక మ్యాచ్ లేదా పూర్తి సిరీస్‌కు దూరమవ్వాలా అనేది రోహిత్ నిర్ణయమని, అతడి డెసిషన్‌కు ఫ్యామిలీతో పాటు బీసీసీఐ, అభిమానుల నుంచి కూడా సపోర్ట్ ఉంటుందని కామెంట్స్ చేస్తున్నారు.

# చిత్రోదయం



## అభిమాని కోసం బరిలోకి చిరంజీవి

**హీరో సత్యదేవ్ మెగాస్టార్ చిరంజీవికి ఎంత పెద్ద అభిమానో ప్రత్యేకంగా చెప్పాలిసిన అవసరం లేదు. ఈ నేపథ్యంలోనే 'చిరు' సత్యదేవ్‌కి ఒక సహాయం చేయనున్నారు. ఇంతకీ ఆ హెల్ప్ ఏంటంటే..**

ట్యాలెంటెడ్ హీరో సత్యదేవ్, కన్నడ స్టార్ డాలీ ధనంజయ కాంబినేషన్‌లో రూపుదిద్దుకుంటోన్న మోస్ట్ ఎవైటెడ్ మల్టీ-స్టారర్ చిత్రం 'జీబ్రా'. ఈశ్వర్ కార్తీక్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని పద్మజ ఫిలింస్ ప్రైవేట్ లిమిటెడ్, ఓల్డ్ టౌన్ పిక్చర్స్ బ్యానర్లపై %ాచీ% రెడ్డి, %ా% పద్మజ, బాల సుందరం, దినేష్ సుందరం నిర్మిస్తున్నారు. కాగా హీరో సత్యదేవ్ మెగాస్టార్ చిరంజీవికి ఎంత పెద్ద అభిమానో ప్రత్యేకంగా చెప్పాలిసిన అవసరం లేదు. ఈ నేపథ్యంలోనే 'చిరు' సత్యదేవ్‌కి ఒక సహాయం చేయనున్నారు. ఇంతకీ ఆ హెల్ప్ ఏంటంటే.. సత్య దేవ్ సినిమాలు, సత్య దేవ్ యాక్టింగ్ అంటే చిరంజీవికి ఎంతో ఇష్టం. ఈ విషయాన్ని ఆయన ఎన్నో వేదికల మీదుగా బహిరంగంగానే చెప్పారు. ఇక సత్య దేవ్ 'చిరు' వీరాభిమాని. ఇక చిరు నటించిన గాడ్ ఫాధర్ సినిమాలో సత్య దేవ్‌కి అవకాశం కల్పించాడు మెగాస్టార్. ఇదంతా పక్కనపెడితే తాజాగా విడుదలకి సిద్ధంగా ఉన్న సత్య దేవ్ 'జీబ్రా' సినిమా ట్రైలర్‌ను చిరంజీవి విడుదల చేయనున్నారు. ఈ ట్రైలర్ రిలీజ్ మూహూర్తం నవంబర్ 12కి ఫిక్స్ చేశారు. ఇప్పటికే రిలీజైన ఈ సినిమా పోస్టర్స్, సాంగ్స్, టీజర్ జనాలని బాగా ఆకర్షించాయి. రవి బస్రూర్ అందించిన ఇంటెన్స్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ సినిమాపై మరింత థ్రిల్ ని మరింత పెంచింది. 'లక్ ఫేవర్స్ ది బ్రేవ్' అనే ట్యాగ్‌లైన్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి సత్య పొన్మార్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు.




## హద్దులు చెరిపేసిన.. తెలుగు సినిమా

**ఒకప్పుడు భారతీయ సినిమా అంటే బాలీవుడ్ చిత్రాలే. కానీ ఇవాళ తెలుగు సినిమాలన్నీ పాన్ ఇండియా చిత్రాలే. మన హీరోలంతా పాన్ ఇండియా కథానాయకులు అవుతున్నారు. 'బాహుబలి', 'ఆర్ఆర్ఆర్', 'పుష్ప' వంటి సినిమాలు జాతీయ స్థాయిలో సత్తా చాటాయి. ఈ చిత్రాలు తెలుగు సినీ పరిశ్రమకు కొండంత విశ్వాసాన్ని ఇచ్చాయి.**

ఆ స్ఫూర్తితోనే తెలుగు సినిమాలు పాన్ ఇండియా స్థాయిలో రూపుదిద్దుకుంటున్నాయి. ద్వితీయ శ్రేణి హీరోలు సైతం పాన్ ఇండియా సినిమాలకే సై అంటున్నారు. ప్రాంతీయ భాషల్లో ఆకట్టుకున్న మూవీస్ కూడా పాన్ ఇండియా సినిమాలుగా రూపాంతరం చెందుతున్నాయి. కాన్సెప్ట్ బాగుంది, ఫ్యాన్స్ ఆదరిస్తారన్న నమ్మకం కుదిరితే చాలు.. మన సినిమాలను ఇతర భాషల్లోకి డబ్ చేసి రిలీజ్ చేస్తున్నారు. సరైన కంటెంట్, చక్కటి విజువలైజేషన్, ఇంట్రెస్టింగ్ ఎలిమెంట్స్, గ్రాఫిక్ ఎఫెక్ట్స్.. ఇవి ఉంటే చాలు.. సినిమాకు భాష, ప్రాంతీయ సరిహద్దులు అడ్డురావని మన తెలుగు సినిమాలు నిరూపిస్తున్నాయి. ప్రస్తుతం టాలీవుడ్ నుంచి రాబోయే సినిమాల కోసం దేశం అంతా ఎదురుచూస్తోంది.

ఇప్పుడు దేశంలో ఏ భాష మాట్లాడే వారైనా తెలుగు సినిమాలు అంటే తెగ ఆసక్తి కనబరుస్తున్నారు. పాన్ ఇండియా మూవీస్‌తో నార్త్, సౌత్ అనే తేడా లేకుండా పోయింది. దాంతో ఏ భాషలో లేని విధంగా తెలుగు చిత్రపరిశ్రమలో పాన్ ఇండియా సినిమాల నిర్మాణం జరుగుతోంది. ఇప్పటికే తెలుగు



నుంచి ప్రభాస్, రామ్ చరణ్, ఎన్టీఆర్, అల్లు అర్జున్ పాన్ ఇండియా స్టార్లుగా గుర్తింపు సాధించారు. వీరు నటిస్తున్న ప్రతీ సినిమా పాన్ ఇండియా స్థాయిలో రూపుదిద్దుకుంటోంది. వీరితోపాటు పవన్ కళ్యాణ్ 'హరిహర వీరమల్లు', రాజమౌళి సినిమాతో మహేశ్ బాబు పాన్ ఇండియా కేటగిరీలోకి తొలిసారిగా అడుగుపెడుతున్నారు. మరోవైపు ఎన్టీఆర్ 'వార్-2' సినిమా ద్వారా బాలీవుడ్‌లో ఎంట్రీ ఇవ్వబోతున్నారు.

### సౌత్ నార్త్ అనే తేడా లేదు...

సాధారణంగా మన పెద్ద హీరోలు నటించిన చిత్రాలు కర్ణాటకలో, తమిళనాట విడుదలవుతుంటాయి. కానీ, రాజమౌళి 'బహుబలి' సిరీస్ సినిమాలతో సౌత్, నార్త్ అనే హద్దులు చెరిగిపోయాయి. ఇప్పుడు సౌత్‌తోపాటు నార్త్ ఇండియాలోనూ మన సినిమాల పట్ల తెగ ఇంట్రెస్ట్ చూపిస్తున్నారు. బిహార్‌తోపాటు బెంగాల్‌లోనూ విడుదలవుతున్నాయి. కొవిడ్ అనంతరం ఈ ట్రెండ్ తారా స్థాయికి చేరుకుంది. 2022లో తెలుగు నుంచి అరడజనుకు పైగా పాన్ ఇండియా సినిమాలు విడుదల కాగా... ఒకటి, రెండు మినహా మిగతావన్నీ ఘన విజయం సాధించాయి. వీటిలో 'ఆర్ఆర్ఆర్, మేజర్, కార్తికేయ2, సీతా రామం' చిత్రాలు బ్లాక్‌బస్టర్ అయ్యాయి. 2023లో కూడా నార్త్ ఇండియాలో బాలీవుడ్ కంటే సౌత్ ఇండియన్ సినిమాలే ఎక్కువగా విజయవంత మయ్యాయి. అందులోనూ టాలీవుడ్ చిత్రాల సంఖ్యే ఎక్కువగా ఉంది. 2024లోనూ ఇండియన్ బాక్సాఫీస్‌ని తెలుగు సినిమా శాసించిందనే చెప్పాలి.



ప్రభాస్ నటించిన 'కల్కి 2898 AD రూ.1200 కోట్ల కలెక్షన్స్ సాధించింది. బాలీవుడ్‌లో రూ.250 కోట్లకు పైగా రాబట్టి, అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా నిలిచింది. ఇక్కడ అతిపెద్ద ఓపెనింగ్స్ రాబట్టిన మూవీగా నిలిచింది. తేజ సజ్జా, ప్రశాంత్ వర్మ కాంబినేషన్‌లో 2024 సంక్రాంతికి వచ్చిన 'హనుమాన్' చిత్రం కళ్లు చెదిరే కలెక్షన్స్‌ని రాబట్టింది. ఈ సినిమా ప్రపంచవ్యాప్త గుర్తింపును సొంతం చేసుకుని, సీక్వెల్ 'జై హనుమాన్' కోసం వెయిట్ చేసేలా చేసింది. 'ఆర్ఆర్ఆర్' తర్వాత ఎన్టీఆర్ నటించిన పాన్ ఇండియా సినిమా 'దేవర'. 'జనతా గ్యారేజ్' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత కొరటాల శివ ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. ఇందులో జాన్వీకపూర్ హీరోయిన్. సైఫ్ అలీఖాన్ విలన్‌గా నటించాడు. ఈ సినిమా సెప్టెంబరులో విడుదలైంది. కర్ణాటకలో రూ.16 కోట్లు, తమిళనాడులో రూ.3 కోట్లు, కేరళలో కోటి రూపాయలు వసూలు చేస్తే.. ఒక్క హిందీ వర్షన్‌కే రూ. 24 కోట్ల రూపాయల వసూళ్లు వచ్చినట్లు బాలీవుడ్ మీడియా పేర్కొంది.

అల్లు అర్జున్ హీరోగా నటించిన 'పుష్ప-2' కోసం యావత్ ప్రపంచం ఆసక్తిగా ఎదురు చూస్తోంది. ఈ మూవీ డిసెంబరు 5న విడుదల అవుతోంది. సౌత్ ఇండియా విషయం ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. అయితే నార్త్ ఇండియాతోపాటు పశ్చిమ బెంగాల్‌లో కూడా సినిమా విడుదలకు సిద్ధమవుతోంది. ఈ రెండు ప్రాంతాల్లో ఇప్పటికే రూ. 450 కోట్లకు పైగా ప్రీ రిలీజ్ బిజినెస్ అయింది. కిరణ్ అబ్బవరం హీరోగా నటించిన పీరియాడిక్ థ్రిల్లర్ మూవీ 'క'. దీపావళి సందర్భంగా భారీ కాంపిటీషన్‌లో విడులైన ఈ మూవీకి పాజిటివ్ టాక్ వచ్చింది. దాంతో పాన్ ఇండియా రిలీజ్‌కు రెడీ అవుతున్నారు మేకర్స్. శేఖర్ కమ్ముల దర్శకత్వంలో ధనుష్, నాగార్జున కలిసి నటించిన మల్టీస్టారర్ 'కుబేర' విడుదలకు సిద్ధమవుతోంది. డిసెంబరులో ఈ చిత్రం విడుదల కానున్నట్లు సమాచారం. నాగ చైతన్య హీరోగా గీతా ఆర్ట్స్ బేనర్‌పై నిర్మించిన 'తండేల్' ఫిబ్రవరి 7న విడుదలవుతోంది.

# క్రీడోదయం

## టీమిండియా ఫ్యాన్స్‌కు బ్యాడ్ న్యూస్..

## ఒకటి అనుకుంటే ఇంకేదో..



న్యూజిలాండ్ సిరీస్‌లో ఓటమితో తీవ్ర విమర్శల పాలవుతున్న భారత జట్టుకు సౌతాఫ్రికా టూర్‌తో కాస్త ఉపశమనం లభించింది. కివీస్ సిరీస్ వైఫల్యం నుంచి బయటపడేందుకు, మళ్లీ విజయాల బాట పట్టి అభిమానులను సంతృప్తి పర్చేందుకు ప్రొటీస్ సిరీస్ బాగా ఉపయోగపడుతోంది. ఆ జట్టుతో దర్బన్ వేదికగా జరిగిన తొలి టీ20లో సూర్య సేన ఘనవిజయం సాధించింది. ఓపెనర్ సంజూ శాంసన్ విధ్వంసక సెంచరీతో మ్యాచ్‌ను వన్‌సైడ్ చేసేశాడు. ప్రత్యర్థికి ఎక్కడా అవకాశం ఇవ్వని టీమిండియా.. ఆల్‌రౌండ్ పెర్ఫార్మె న్స్‌తో గ్రాండ్ విక్టరీ కొట్టింది. నాలుగు మ్యాచ్‌ల సిరీస్‌లో 1-0తో ఆధిక్యంలో ఉన్న మెన్ ఇన్ బ్లూ ఇదే ఊపులో రెండో మ్యాచ్ లోనూ విజయకేతనం ఎగుర వేయాలని చూస్తోంది. అభిమానులు కూడా భారత ఆటగాళ్ల ప్రదర్శనను చూసి ఎంజాయ్ చేయాలనుకుంటున్నారు. కానీ వాళ్లకు బ్యాడ్ న్యూస్.

### వరుణుడు ఏం చేస్తాడో..

గెబేహా ఆతిథ్యం ఇస్తున్న రెండో టీ20కి వర్షం ముప్పు పొంచి ఉంది. ఈ మ్యాచ్ జరగడం కష్టంగానే కనిపిస్తోంది. మ్యాచ్ మొదలవడానికి ముందే వరుణుడు ఇబ్బంది పెట్టే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. వాన కారణంగా టాస్ ఆలస్యమయ్యే ప్రమాదం ఉంది. టైమ్‌కు టాస్ వేసినా.. ఫస్ట్ ఇన్నింగ్స్ మధ్యలో వరుణుడు గేమ్‌కు అంతరాయం కలిగించే అవకాశాలు ఉన్నాయి. ఒకవేళ మధ్యలో ఒకట్రెండు గంటల పాటు వర్షం కురిస్తే తిరిగి గ్రౌండ్‌ను రెడీ చేయడానికి సమయం పడుతుంది. ఈలోపు మళ్లీ వాన పడితే మ్యాచ్ సాగడం కష్టమే.

### ఓవర్లు కుదిస్తారా ?

వర్షం కారణంగా మ్యాచ్ పూర్తి స్థాయిలో సాధ్యం కాకపోతే కనీసం 5 ఓవర్ల గేమ్‌నైనా పెట్టే ఛాన్స్ ఉంది. ఒకవేళ అది కూడా కుదరకపోతే అప్పుడు రద్దు చేస్తారు. దీంతో టీమిండియా మిగిలిన రెండు టీ20ల్లో ఒక్కటి నెగ్గినా సిరీస్ సొంతమవుతుంది. అయితే సిరీస్ రిజల్ట్‌ను పక్కనబెడితే.. ఆదివారం సెలవు కావడంతో భారత స్టార్ల ఆట చూసి ఎంజాయ్ చేద్దామని అభిమానులు, ఆడియెన్స్ అనుకున్నారు. కానీ వాన గండం పొంచి ఉండటంతో మ్యాచ్ ఎంతవరకు జరుగుతుందో చెప్పలేని పరిస్థితి. దీంతో ఫ్యాన్స్ టెన్షన్ పడుతున్నారు. ఒకటి అనుకుంటే, ఇంకొకటి అయ్యేలా ఉందని వర్రీ అవుతున్నారు. మరి.. వరుణుడు అడ్డుపడతాడో, కరుణించి ఆటకు అవకాశం ఇస్తాడో చూడాలి.

## ఛాంపియన్స్ ట్రోఫీపై తేల్చేసిన ఐసీసీ

క్రికెట్‌లోని అత్యంత ప్రతిష్టాత్మక టోర్నమెంట్స్‌లో ఛాంపియన్స్ ట్రోఫీ ఒకటి. ఐసీసీ నిర్వహించే ఈ టోర్నీకి సంబంధించి రకరకాల ఊహాగానాలు వస్తున్నాయి. వచ్చే ఛాంపియన్స్ ట్రోఫీ-2025కి పాకిస్థాన్ ఆతిథ్యం ఇస్తోంది. అయితే మొదలవక ముందే ఈ టోర్నీ చుట్టూ వివాదం అలుముకుంది. భద్రతా కారణాల రీత్యా పాక్‌కు టీమిండియాను పంపించేది లేదని భారత క్రికెట్ బోర్డు స్పష్టం చేసింది. బీసీసీఐని కన్విన్స్ చేసేందుకు ఎంత ప్రయత్నించినా లాభం లేకుండా పోయింది. మరికొన్ని రోజుల్లో ఛాంపియన్స్ ట్రోఫీ షెడ్యూల్ ప్రకటించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో టోర్నీకి భారత్ వెళ్తుందా? లేదా? అనేది ఆసక్తికరంగా మారింది. ఈ తరుణంలో ఏకంగా టోర్నీని రద్దు చేశారనే వార్త సంచలనంగా మారింది.

### రద్దే మార్గం?

ఛాంపియన్స్ ట్రోఫీని ఐసీసీ రద్దు చేయాలని భావిస్తోందని సమాచారం. దీనిపై ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. కానీ టోర్నమెంట్ కోసం పాక్‌కు వెళ్లేది లేదని భారత్ స్పష్టం చేయడంతో.. టీమిండియా మ్యాచ్‌ల షెడ్యూల్ ఇబ్బందికరంగా మారింది. తమ మ్యాచుల్ని హైబ్రిబ్ పద్ధతిలో దుబాయ్ లేదా ఇతర దేశంలో నిర్వహించాలని, కానీ దాయాది దేశానికి రావడం ఎట్టి పరిస్థితుల్లోనూ సాధ్యం కాదని భారత్ చెప్పేసింది. మరోవైపు మెగా టోర్నీని పాక్‌లోనే నిర్వహించాలని ఆ దేశ క్రికెట్ బోర్డు పట్టుదలతో ఉంది. అటు బీసీసీఐ మొండికేయడం, ఇటు పీసీబీ కూడా మాట వినకపోవడంతో ఛాంపియన్స్ ట్రోఫీని రద్దు చేస్తే బెటర్ అని ఐసీసీ పెద్దలు భావిస్తున్నారని వినికిడి.

### మొండికేస్తున్న పీసీబీ, బీసీసీఐ..

ఛాంపియన్స్ ట్రోఫీ-2025కి పెద్దగా సమయం కూడా లేదు. ఇప్పటికే వంద రోజుల కౌంట్‌డౌన్ కూడా స్టార్ట్ కావాల్సి ఉంది. ఇటు చూస్తే పీసీబీ, బీసీసీఐలు మొండికేస్తున్నాయి. దీంతో టోర్నమెంట్‌ను రద్దు చేయడం లేదా వాయిదా వేయడం మీద ఐసీసీ ఫోకస్ చేస్తున్నట్లు తెలుస్తోంది. షెడ్యూల్ ఫిక్స్ కాకపోవడం కారణమని పైకి చెబుతున్నా.. హైబ్రిడ్ మోడల్‌కు పాక్ బోర్డు ఒప్పుకోక పోవడం, టీమిండియాను పాకిస్థాన్‌కు పంపేది లేదని బీసీసీఐ కరాఖండీగా తేల్చిచెప్పడంతోనే ఐసీసీ ఈ డెసిషన్ తీసుకోవాలని డిసైడ్ అయినట్లు క్రికెట్ వర్గాల్లో వినిపిస్తోంది. కాగా, వచ్చే ఏడాది ఫిబ్రవరి 19వ తేదీ నుంచి మార్చి 9వ తేదీల మధ్య ఈ బడా టోర్నీ నిర్వహణకు ముసాయిదా షెడ్యూల్‌ను ఇప్పటికే అత్యున్నత క్రికెట్ బోర్డుకు అందజేసింది పీసీబీ.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609